TELUGU

VOLUME THIRTEEN

# The Voice of Truth

# సత్యవాణి

# International

దేవుని కనుగొనాలి

పేజి -19

జలప్రళయం విశ్వవ్యాప్తం

పేజి -25

ఆత్మావేశ వాక్యలక్షణములు

పేజి -30

అష్టోదు భాష

పేజి - 32

నీవు తిరిగి జన్మించావా?

పేజి - 40

నోవహు ఓడ నీడలు

పేజి - 65

దేవుని మౌనము

పేజి - 93



వోయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్

పోస్టుబాక్సు నెం. 80, కాకినాడ - 533 001, తూ॥గో॥జిల్లా. ఆం.ప్ర

# THE VOICE OF TRUTH INTERNATIONAL

**ఒక్కమాట :**

"యేసు వారియొద్దకు వచ్చి పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్ళి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నానని వారితో చెప్పెను"


## STAFF :

***Editor-In-Chief :*** J.C. Choate
***Managing Editor :*** Byron Nichols
***Layout Editor :*** Betty Burton Choate
***Art & Computer Consultant :*** Joshua Gootam
***Promotion :*** Colin McKee, Bobby Tillman, Sudhir Mendiratta, Dale Grissom, Oran Rhodes, Mark Posey Buck Davenport, James Warren, Ken Willis, Dennis Larson, Don Hinds, Charles Salmon
***Associate Editors for Foreign Editions :***
Roger Dickson, South Africa
Sunny David, India
Joshua Gootam
Henry Kong, Singapore
Reuben Emperado, Philippines
Stephen Randall, Australia
Rod Kyle, New Zealand



The Voice of Truth International is published by Churches of Christ, under the non-profit World Evangelism Foundation, U.S.A.

**వోయిస్ ఆఫ్ ట్రూత్ ఇంటర్నేషనల్**

***Telugu Edition***
***Managing Editor : Joshua Gootam***
***P.O. Box-80, Kakinada. A.P. - 533 001, India.***


Reader's requests for articles on particular subjects will be considered. Comments and suggestions regarding the content and appearance of the magazine will be appreciated.


## STAFF WRITERS :

George Akpabli
W.T. Allison
O.P. Baird
Leon Barnes
Wayne Barrier
Roay Beasley
V.P. Black
Maxie B. Boren
T. Pierce Brown
Ron Bryant
Salvador Cariaga
Jack W. Carter
David Chadwell
Frank Chesser
Betty Burton Choate
Jeril Cline
Charles E. Cobb
Glenn Collery
Willard Collins
Owen Cosgrove
Sunny David
Jerry Davidson
Hans Dederscheck
David Deffenbaugh
Clarence Deloach, Jr.
Roger Dickson
Bobby G. Dockery
Earl Edwards
Demar Elam
Reuben Emperado
Garell L. Forehand
Royce Frederick
E. Claude Gardner
R. Gnanasundaram
Mark Hall
Gary C. Hampton
Jack Harriman
W. Dauglass Harris
Ray Hawk
Gordon Hogan
Tom Holland
Wayne Jackson
Ancil Jenkins
Dan Jenkins
Jerry Jenkins
Jimmy Jividen
Dayton Keesee
Tom Kelton
Dalton Key
Michael L. King
Mack Lyon
Avon Malone
Cecil May, Jr.
Bill Mc Farland
Don McWhorter
Jane McWhorter
Hollis Miller
Wayne Miller
Tim Nichols
Bill Nicks
Fenter Northern
Don L. Norwood
Basil Overton
Frances Parr
Max Patterson
David Pharr
Harvey Porter
G.F. Raines
Eulene Ramsey
John Thiesen
Betty Tucker
Ken Tyler
Don W. Walker
Tex Williams
Willeam Woodson


THE CHURCHES OF CHRIST SALUTE YOU (ROMANS 16:16)



# NO EXAMPLE

**J.C. Choate**
Editor-in-Chief

An example, a pattern to follow, is such an important thing. We can be told about something, even commanded to do it, but if we have an example of how to do it, that means so much more. An example makes a thing come to life, makes the learning easier. To see a thing being done gives us the confidence that we can do it too.

The Scriptures have several things to say about an example. For instance, when Christ showed humility in washing the disciples' feet, He said, "For I have given you an example, that you should do as 1 have done to you" (John 13:15). Paul spoke to the Corinthian Christians and explained that even those things that were written in the law were written for our examples, that we should not walk in those ways (1 Corinthians 10:6). He refers to idolatry, fornication, and murmuring, and how that those who did those things were overthrown in the wilderness (1 Corinthians 10:5). Paul continued by saying, "Now all of those things happened unto them for ensamples: and they were written for our admonition, upon whom the ends of the world are come. Wherefore let him that thinketh he standeth take heed lest he fall " (1 Corinthians 10:11,12; Jude 7).

Continuing, Paul exhorted the Philippian brethren, "Brethren, be followers together of me, and mark them which walk so as ye have us for an example" (Philippians 3:17). To the Thessalonians he wrote, "Now

we command you, brethren, in the name of our Lord Jesus Christ, that ye withdraw yourselves from every brother that walketh disorderly, and not after the tradition which he received of us. For yourselves know how ye ought to follow us: for we behaved not ourselves disorderly among you; Neither did we eat any man's bread for nought; but wrought with labour and travail night and day, that we might not be chargeable to any of you; Not because we have not power, but to make ourselves an example unto you to follow us" (2 Thessalonians 3:6-9).

Paul said to the young preacher, Timothy, "Let no man despise thy youth; but be thou an example of the believers in word, in conversation, in charity, in spirit, in faith, in purity" (1 Timothy 4:12). Peter said, "For even hereunto were ye called: because Christ suffered for us, leaving us an example, that ye should follow in his steps" (1 Peter 2:21).

Christ Himself said, "If any man will come after Me, let him deny himself, and take up his cross daily, and follow Me" (Luke 9:23). He also said, "Let your light so shine before men, that they may see your good works, and glorify your Father which is in heaven" (Matthew 5:16).

We are all familiar with a son literally trying to walk in his father's steps, and a little girl playing "house" with her doll, following the pattern she sees in her mother. The fact is, children will grow up to do as their parents did before them, good or bad, because they are following their example.

While we need good examples as guidelines for the younger generation to follow, the sad thing is that in so many cases nowadays there is no example for them, except bad ones. Therefore our world is suffering the consequences in many areas of life.

### Marriage and Divorce

For instance, we are aware of the fact that in the US about half of the marriages end in divorce. The family is being torn to shreds, violently. Children are born in wedlock - often to parents who have already gone through a divorce and remarriage, and who may have children from earlier unions - and out of wedlock, with no example of what a good marriage is like, or of what stable fathers and mothers are like. Then

they grow up, marry, and more often than not divorce becomes the ready solution to their own marital problems. Even where marriages are intact, with fathers and mothers spending long hours on their jobs to maintain the standard of living they want, children are often literally left to raise themselves. They grow up without the presence of a parent in the home during the "after school" hours. They are "latch-key" kids, letting themselves into a cold and empty house in which there is very little "home life", few meals cooked and eaten as a family at home, and either little or no discipline, or anger and abuse. Is it any wonder that many do poorly in school, get hooked on drugs, join gangs, get involved in immoral situations, and end up as outlaws in many cases?

Of course this description is not true of every case, but all of us know that the statistics show that it is a massive problem, and one that is mushrooming in our society.

### No Example for Preachers

Also, in the church, at a time when we so often hear the statement that no one is interested in the gospel, few preachers and individual Christians get out and really visit contacts, trying to set up studies to teach the lost. The typical preacher keeps office hours during the week and preaches on Sunday. These are counted as his primary responsibilities. Personal work is not an important part of his training, and there are few examples of hard workers among older preachers. So how is a young preacher to learn the best and most effective ways for him to reach others? He completes his education and goes out into his work with the church, largely untrained in how to help the local church to grow through personally teaching and converting the lost.

### No Example for Missionaries

Even concerning the mission fields around the world, sometimes brethren are under the impression that missionaries should go in and quickly baptize a number of people, establish a good-sized congregation, and within a short time have local preachers, elders, and deacons, leaving behind a self-supporting church from its infancy.

Not so. It will take a long time - even years, and maybe a lifetime - to accomplish this. Why? Is the missionary unable to accomplish his work? Does he not have the


ability to build a self-supporting church? Has he failed ?.

Not at all. Rather, we have forgotten that we live in different parts of the world, with varied cultures, numerous languages, working often with people who were converted from paganism or from denominational backgrounds. These brethren, young in the faith, have had to make unbelievable changes. In many cases they have had to turn against their families and their friends. Their direction in life is being shaped by the missionary and what he teaches. Of course he has preached the Bible and has shown them from the Scriptures what they should do, but still they need time for the head knowledge to become heart knowledge, and they need the missionary as their living pattern. They need to be able to lean on him, to have his reassurance and encouragement.

Now, if he rushes through planting the church and tries to force early maturing, without allowing time for real inner growth, the work will not endure the tests of time. If, in addition, he leaves the young converts on their own, it will be difficult for them to survive.

Also, keep in mind that in most cases those young Christians have never seen the exam ple of a full-grown church, with qualified local preachers, scriptural elders and deacons, a well established program of personal evangelism, and a plan to help the local church to grow to maturity in numbers and faith. All of this takes years of time, and cannot be hurried to fit anybody's expectations of what "ought" to be possible. To look at the church of the first century, where many of the congregations grew out of the preparation of a Jewish background and where there was the miraculous guidance of the Holy Spirit to aid in the maturing, and to think that the same can be done in pagan fields today is to deny reality.

In conclusion, let it be emphasized again that the example is very important, and where there is no example how can good things develop? We all depend on examples. We are influenced by them and molded by them far more than we may realize. What kind of example are you setting for those who are following you?



# GOD IS IN CONTROL

**Byron Nichols**
Managing Editor

Good people talk about conditions and circumstances in the world and say, "God is in control," implying that everything that is occuring is according to God's will and plan.

Surely all who believe in God believe that He is indeed in control of the world. However, we cannot accept the idea that God's being in control means that He causes, wants, or is pleased with everything that happens. If so, everyone is merely a robot having no choice or power of self-will.

If His being in control means that God causes everything to happen that happens, then God causes all sins to be committed, He caused Judas to betray Christ, Moses to strike the rock and thus be unable to enter the promised land of Canaan, Adam and Eve to sin and be expelled from Eden, Nadab and Abihu to offer strange fire, etc., etc., etc.

Romans 8:28 tells us that God can and does make good results come out of bad circumstances, but it doesn't say that He causes the

bad circumstances. God was in control in the life of Joseph so that the evil things done to him ultimately led to his being in a position of tremendous power and influence (Genesis 37-47), but God's control did not cause the evil.

Surely we don't believe that God actually desires that thousands die and many more suffer greatly in other ways as a direct result of war today, yet we can most assuredly believe that He sometimes uses His people to render special service in His name as a result of wars. For example, the greatest mission activity on the part of the church in modern times came about as a result of Christians serving in the military in World War II and seeing first hand the tremendous spiritual needs of people ravaged by war.

Is it possible that we would feel guilty for thinking that God is not directly controlling everything that takes place in His universe? Would that make Him to be less than all powerful'? Friends, the owner of any large company will most certainly delegate much authority and responsibility to others beneath him, but that owner still maintains the power to alter any decision implemented by any of his subordinates. God has chosen to work in somewhat the same way. He has delegated control of nations to kings, presidents, parliaments, etc., but they are all His subordinates, although few of them seem to realize that fact.

If God is directly in control of everything, why pray to Him in behalf of that which is good and of those in high places in government, etc.? Would not such prayers be useless, since God would already have things going the way He wanted them? Praying to God and asking Him to change anything would be futile. Yet, He makes it quite clear in the Scriptures that He wants His people to pray - Luke

18:1 (we ought always to pray); Colossians 4:2 (continue in prayer); Philippians 4:6 (let requests be made known to God); 1 Thessalonians 5:17 (pray without ceasing); James 5:16 (the earnest prayer of a righteous man avails much). Furthermore, God has promised to answer our prayers - Matthew 6:5,6 (pray in secret, but He will reward openly); Matthew 7:7-11 (if we will ask, God will give us good things); John 15:7,16 (our requests to God through Christ will be granted).

It would seem that if God were in complete control, His will would constantly and consistently be done. However, in 2 Peter 3:9 we find Peter saying that God "is longsuffering toward us, not willing (desiring) that any should perish, but that all should come to repentance." It thus is made clear that God's will (desire) is that all should repent and be saved. Has that ever come about in the past? No. Is it happening now? No. Is there reason to believe it will occur in the future? None at all. Mathew 7:13 and 14, Mathew 18:8,9,34, and 35, 2 Thessalonians 1:7-9, and many other passages reveal that God's will is going to be spurned by many, even the majority, throughout the existence of the earth.

Friends, we are not guilty of denying the power of God when we accept the fact that He does not exercise constant control of everything in the world. God is in control, but He is not causing men to do evil and abuse others and violate His written will, the Bible. He IS in control - He has the power to end the existence of this world any time He may determine to do so. In the meantime, He is allowing men to exercise their free moral agency and be wicked if they so choose, but the time will most certainly come when He will put an end to it all. Until then, let us not be guilty, either intentionally or unintentionally, of trying to make God responsible for all that happens in the world.

# విషయసూచిక


**దేవుడు**

ఆదరించు మన దేవుడు ... 10
దేవుని పరిపూర్ణ బోధ ... 13
నేడు దేవుడు ఎట్లు మాట్లాడుచున్నారు ? ... 14
దేవునికి థేంక్యూ చెప్పడం ఎట్లు ? ... 17
దేవుని కనుగొనాలి ... 19

**ఋజువులు**

ఆశ్చర్యముగా చేయబడిన మానవుడు ... 24
జలప్రళయం స్థానికం కాదు ... 25
వెలుగు కలుగును గాక ! ... 27
దేవుని చూడ్డానికి కళ్లు అవుసరం ... 28
తుఫాను మేఘములో ధనస్సులు ... 29

**వాక్యము**

ఆత్మావేశ వాక్యలక్షణములు ... 30
అష్టోదుభాష ... 32
సత్యము ... 36

**క్రీస్తు - క్రైస్తవ్యము**

యేసు అపొస్తలుడు, ప్రధాన యాజకుడు ... 37
నీవు తిరిగి జన్మించావా ? ... 40
మనస్సాక్షి మంచి మార్గదర్శియా ... 42

**క్రియలో క్రైస్తవ్యం**

క్రైస్తవులెవరు ? వారెందుకు బైబిలు చదువుతారు ? ... 44
నీతిమంతుడెవరు ? ? ... 46
భాగస్వామ్యము యొక్క శక్తి ... 48

**క్రైస్తవ గృహం**

దేవుని కుటుంబ విలువలు ... 49
నీ బిడ్డల సంగతి యేమిటి ? ... 50

ఆయన కుటుంబముగా యుండుటకు... ... 51
ప్రజలు విశ్వాసులెట్లవుతారు ? ... 53

**సంఘము - రక్షణ**
ప్రవచనములో రాజ్యము ... 54
సంఘము యొక్క వర్ణన ... 57
ఈ మార్గమును గూర్చి బోధించుట ... 59
అతి పరిశుద్ధ స్థలములో ... 62
పరిశుద్ధ యాజకులు ... 63
నోవహు ఓడ నీడలు ... 65

**ప్రత్యేకాంశములు**
దేవునికి ఎదురు చెప్పుట ... 69
పరలోకమా ? నరకమా ? ... 71
తీర్పు న్యాయములను గూర్చి ... 73
మన స్వాస్థ్యము ... 75
మానవ జాతికి దేవుని ఆశీర్వాదములు ... 80

**బైబిలు వ్యక్తులు**
అయ్యో పాపం మోషే ... 82
ఏహూదు, రెండవ న్యాయాధిపతి ... 84
పేతురు యొక్క బలహీనతలు ... 86
లోతు యొక్క పతనము ... 89


**ప్రసంగమాలికలు**
పరలోక సంబంధపిలుపు ... 91
దేవుని మౌనము ... 93

**Poems and Features**
No Example ... 1
God is in Control ... 5
AMIE ... 12
A word of Exhortation ... 52
Who is my Judge ? ... 56
Father ... 74

# ఆదరించు మన దేవుడు

## (Our God of Comfort)

*- Randall Casleman*



దేవుణ్ణి మనకు చూపించుటకు యేసు వచ్చారు. దేవుని ఎవరు చూడలేదు. తండ్రియైన దేవుని రొమ్మునయున్న అద్వితీయ కుమారుడైన దేవుడే ఆయనను మనకు చూపించారు. మన అనుదిన ఆదరణ కొరకు దేవుని మనం తెలిసికోవాలి. ఆయనను గూర్చిన కలుషిత అవగాహన యుంటే అసౌఖ్యము, అపార్థము కలుగుతాది. ఉదాహరణకు దేవుని గూర్చి దిగువ నీయబడిన అసత్య అభిప్రాయము లను గమనించుము.

కొందరు దేవుడంటే వారి మనస్సాక్షి అనుకొంటారు. మనలో యుండు స్వల్ప అంతరాత్మయే దేవుడని వారియభిప్రాయము.

మరికొందరు దేవుడంటే క్రిస్మసు తాత అనుకొంటారు. ఆయన మన అవసరాలను కోరికలను తీర్చడానికే యున్నాడను కొంటారు.

ఇంకా కొందరు ఆయన అంతరిక్షంలో యున్న రక్షక భటుడని అనుకొంటారు. మనలను సరిదిద్దుట కొరకు తప్పుచేసే వరకు ఆయన కనిపెడుతు యుంటాడని వారి అభిప్రాయం.

గనుక దేవుని మనం ఎట్లు ఊహించాలి? ఆయనను గూర్చి ఏమని గ్రహించాలి ?

**దేవుడు మన మిత్రుడు** : సహోదరుని కంటె మిత్రుడు సన్నిహితుడు. మనలను ఎన్నడు ఎడబాయని మిత్రుడు దేవుడు. మిత్రునిగా ఆయన మన ప్రతి తలంపును, ప్రతి అవసరాన్ని ఎరిగినవాడు. మనం ఎదుర్కొను సమస్యలను ఆయన ఎరుగును. మనం ఎన్ని శోధనలు, బాధలు, క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొనుచున్నా దేవుడు మనకు సమీపముగా యుంటారు. "గాఢాంధకారపు లోయలో నేను సంచరించి నను ఏ అపాయమునకు భయపడను. నీవు నాకు తోడై యుందువు" అని కీర్తన కారుడు వ్రాసాడు. (కీర్తన 23:4)

**దేవుడు మన కాపరి** : దేవుడు తన మార్గదర్శి, సలహాదారుడు, ఆదరణకర్తయని దావీదు గ్రహించాడు. ఆయన మన సృష్టికర్త, పోషణకర్త, జీవనదాత, నీతిగల మార్గము లలో ఆయన మనలను నడిపించును. మరణ లోయలో ఆయున మనతో యుండును. మనలను కాపాడడానికి, ఆద రించడానికి, శిక్షణ నిచ్చుటకు ఆయన తన నిధులను ఉపయోగించును. ఇహలోక జీవితంలో ఆయున మనలను దీవించి, నిత్యము ఆయునతో యుండుటకు మనలను కొనిపోవును. ఒక కాపరి వలె మేలైనదేదియు మనము అనుభవించకుండ ఆయన చేయడు.

**దేవుడు మన తండ్రి** : ఈ విశ్వము నంతను సృజించి, సంరక్షించి చలింపజేయు వాడు మన తండ్రియేయని గ్రహించుటలో ఎంత ఆదరణయున్నదో ఆలోచించుము. ఒక మంచి తండ్రి వలె ఆయన మనలను ఆదరించును. మన అవుసరాలను ఆయన ఎరుగును. మన ప్రార్థనలను ఆలకించును. మనం అడుగక ముందే ఆయన మన అవుసరతలను తీర్చును. "అందువలన నేను మీతో చెప్పునదేమనగా - ఏమి తిందుమో యేమి త్రాగుదుమో అని మీ ప్రాణమును గూర్చియైనను యేమి ధరించుకొందుమో అని మీ దేహమును గూర్చియైనను చింతింపకుడి; ఆహారము కంటె ప్రాణమును వస్త్రముకంటె దేహమును గొప్పవి కావా ? ఆకాశ పక్షులను చూడుడి; అవి విత్తవు, కోయవు కొట్లలో కూర్చుకొనవు, అయినను మీ పరలోకపు తండ్రి వాటిని పోషించుచున్నాడు; మీరు వాటికంటె బహు శ్రేష్టులు కారా ? మీలో నెవడు చింతించుట వలన తన యెత్తు మూరెడెక్కువ చేసికొనగలడు ?" (మత్తయి 6:25-27).

**దేవుడు మన రక్షకుడు** : మనలో చాలమంది దేవుణ్ణి గతానికి బహిష్కరిం చేసాము. చరిత్రలో ఆయనను గొప్పవానిగ ఎంచుదుము గాని ప్రస్తుతంలో ఆయన వాస్తవమని గుర్తించము. ఆయనను సృష్టిలో జలప్రళయంలో, ఎర్రసముద్రములో, సీనాయి కొండమీద, తుఫానును అణచుటలో, సిలువపై వగయిరా సందర్భాల్లో ఆయనను చూస్తాముగానిఆయన మన

వ్యక్తిగత రక్షకుడని గమనించుము. యేసు ఒక సత్పురుషుడు మాత్రమే కాదు, గాని శరీరము ధరించిన దేవుడు ! మనలను రక్షించడానికి వచ్చిన దేవుడు !! "ఆది యందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను. ఆ వాక్యము దేవుడై యుండెను. ఆయన ఆది యందు దేవుని యొద్ద ఉండెను. ఆ వాక్యము శరీరధారియై కృపాసత్య సంపూర్ణుడుగా మనమధ్య నివసించెను. తండ్రివలన కలిగిన అద్వితీయ కుమారుని మహిమ వలె మనము ఆయన మహిమను కనుగొంటిమి". "దేవుని కృపామహదైశ్వర్యమును బట్టి ఆ ప్రియుని యందు ఆయన రక్తము వలన మనకు విమోచనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది". (యోహాను 1:1-3,14; ఎఫెసీ 1:7).

"దేవుడు లోకమునెంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టినవానియందు విశ్వాసముంచు ప్రతి వాడును నశింపక నిత్య జీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను" అనునది నేటికి సజీవమై యున్నది (యోహాను 3:16). దేవుని గూర్చి నీ యభిప్రాయము యేమిటి? ఆయనలో నీకు ఆదరణ యున్నదా ? తండ్రి ఇంటనున్న ఆశీర్వాదములననుభ వించుచున్నావా? ఆయన కృపను, మహదైశ్వ ర్యమును కనుగొని అనుభవించుము !

- రేండల్ కేసల్మన్

## "AMIE...."

Baby Eyes, Big with questions,
So serious and, at once,
So Sad,
Looking at the turns of life
from the vantage point of
Three
"AMIE...
- How solemn and how knowing,
Those big eyes
"AMIE, when will you leave ?"
"Just tomorrow, Darling
Tomorrow is the Day we Go."
"But, AMIE...
He sets there in His
Chair
A Little man
Hands on his lap,
Dangling feet now still;
I can see his effort,
Trying not to cry
Not to be a Baby
But the tears begin
And there's a Trembling
In his lips
For the sorrow
Others
Uninvited
Bring his way :
"AMIE...
.... I'll be so sad
When you go......

**- Betty Burton Chonte**

# దేవుని పరిపూర్ణ బోధ

## God's whole Council

*- Hollis Miller*

బైబిలులో చెప్పబడిన ఏ ఒక్క మాట యైనను ఆ యంశముపై దాని పరిపూర్ణ బోధను వివరించుట అరుదు. ఉదాహరణకు, ఫిలిప్పయిలోని క్రైస్తవులు కొన్ని మంచి సంగతులను గూర్చి యోచించాలని పౌలు వారికి చెప్పాడు. అయితే క్రైస్తవులు మిగతా వాటి విషయం కూడా ఆలోచించాలని బైబిలును బట్టి మనకు గ్రాహ్యమగును (ఫిలిప్పీ 4:8).

ధనాపేక్ష సమస్త కీడులకు మూలమని పౌలు తిమోతికి వ్రాస్తూ హెచ్చరించాడు (1 తిమో 6:10). అయితే క్రైస్తవుడు ధనార్జన చేయరాదని దీని యర్థము కాదు. సరిగదా క్రైస్తవులు అక్కర గలవారికి పంచిపెట్టుటకు వీలు కలుగు నిమిత్తము తమ చేతులతో మంచి పని చేయుచు కష్టపడవలెనని క్రొత్త నిబంధన మరియొక చోట బోధించు చున్నది (ఎఫెసీ 4:28; 1 థెస్స 4:11). పౌలు కూడ తన జీవనోపాధి కోసరము డేరాలు కుట్టే వృత్తి గలవాడు. ధనాన్ని ప్రేమించడం, తన అవుసరాల నిమిత్తం ధనార్జన చేయడం రెండు వేర్వేరు సంగతులు.

దేవుని ప్రజలు సాధారణంగా ఎట్లు నడిపింపబడాలో చెప్పే లేఖన భాగములు కొన్ని ఉంటాయి. అందులోని సూత్రములను వాటి భావముకోల్పోయేలాగున బలవంతముగా అమలుచేయరాదు. అలాగే ప్రతివానికి క్రైస్తవుడు తన బేంక్ ఎక్కౌంటును చూపించనక్కర్లేదు (మత్త 5:42). అప్పు అడిగే వారికల్లా విచక్షణ రహితంగా డబ్బు ఇచ్చేస్తే క్రైస్తవుడు తనకప్పగింపబడిన బాధ్యతను కోల్పోతాడు. తన స్వంత అవుసరాలకే అతనికి డబ్బు లేకుండాపోవును (1 తిమో 5:8).

క్రీస్తు శిష్యులు కొట్టువానికి రెండవ చెంపకూడా త్రిప్పాలని చేసే బోధనలో మానవ సంబంధాలను గూర్చి చెప్పబడినది గాని దుర్మార్గులను ఎదుర్కోకూడదని దాని భావం కాదు (మత్త 5:9). పౌలుఎలుమ అనువానిని, ప్రధాన యాజకుని ఎదిరించెను. అతడు ప్రధాన యాజకుని "సున్నము కొట్టిన గోడా, దేవుడు నిన్ను కొట్టును" అని చెప్పెను (అపొ.కా. 13:8-11; 23:1-5). ప్రభువు బోధను బట్టి అతడు ఎవనిని ఎదిరించరాదనే భావం అపొస్తలునికి లేదని గ్రాహ్యమగుచున్నది.

బైబిలు బోధలను సందర్భానుసారంగా చదివినట్లయితే దేవుని పరిపూర్ణ చిత్తమును గ్రహించుకోగలము.

**- హోలిస్ మిల్లర్**

# నేడు దేవుడు మనతో ఎట్లు మాట్లాడుచున్నారు ?

## How does God Speak to us Today ?

*- Charles E. Burch*



"దేవుడు కలలో నాతో మాట్లాడారని" ఎవరైనా చెప్పడం నీవు విన్నావా ? నాకొక దర్శనము కలిగింది. నేను కారులో వెళ్లు చుండగా దేవుడు నాతో మాట్లాడారు, రేడియోలో లేక టి.వి.లో ప్రసంగము వచ్చు చుండగా నా పాపములు క్షమించానని దేవుడు నాతో చెప్పారు అని కొందరు రకరకాలుగా చెబుతుయుంటారు. ఎవరైనా అట్టి మాటలు చెబుతుయుంటే వారు పొరబడ్డారని నీవు ఖచ్చితంగా చెప్పవచ్చు.

నేడాయన మనతో ఎట్లు మాట్లాడు చున్నారో దేవుడు తన వాక్యమందు మనకు చాల విపులంగా చెప్పారని నీకు తెలుసా ? నేడు మానవునితో దేవుడెట్లు సంభా షిస్తున్నారో నిజంగా నీవు తెలిసికొనకపోతే ఆయన ఎప్పుడు మాట్లాడుచున్నారో తెలిసికోలేవు.

"పూర్వకాలమందు నానా సమయము లలోను, నానా విధములుగాను, ప్రవక్తల ద్వారా మన పితరులతో మాట్లాడిన దేవుడు ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను. ఆయన ఆ కుమారుని సమస్తమునకు వారసునిగా నియమించెను. ఆయన ద్వారా ప్రపంచము

లను నిర్మించెను" (హెబ్రీ 1:1-2). ఈ లేఖన భాగంలో దేవుడు మాటలాడెనని ఆత్మప్రేరణ వలన లిఖించబడింది. గనుక నేడు దేవుడు మనతో ఎట్లు మాట్లాడుచున్నారు ?

అవును ఒకానొక కాలమందు దేవుడు నేరుగా మానవునితో మాటలాడారు. ఆయన ఎంచుకొన్నావారాయన స్వరమును విన్నారు. ఏదెను వనంలో దేవుడు ఆదాముతో మాటలాడెను. తదుపరిశతాబ్దములలో ఆయన గృహ యజమానులకు తన చిత్తమును తెలియజేసెను. దేవుని వర్తమానమును వారు తమ పిల్లలకు తెలియజేసారు. తరువాత, ఆయన తన చిత్తమును ప్రవక్తలకు తెలియజేసారు. వారు దానిని ప్రజలకు తెలియజేసారు. ఆయన ప్రవక్తల ద్వారా గాక నేరుగా తన కుమారుని ద్వారా (మోషే వంటి ప్రవక్త ద్వారా) ప్రజలతో మాటలాడునని దేవుడు మోషేకు తెలియ జేసారు. (ద్వితీయోపదేశ కాండము 18:15-19 లో ఈ సంగతిని చదువుము).

క్రీస్తు ఈ లోకములో యున్నపుడాయన దేవుని వాక్యాన్ని బోధించారు. నిజానికి ఆయన నోట దేవుడు తన వాక్యము నుంచెను. గాని క్రీస్తు పరలోక మందున్న తండ్రి యొద్ద కారోహణుడు కాక మునుపు ఆయన తన అపొస్తలులను ఏర్పరచుకొనెను ఆయన వారికిట్లు వాగ్దానము చేసారు; "అయితే ఆయన, అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వ సత్యములోనికి నడిపించును; ఆయన తనంతట తానే యేమీ బోధింపక వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియ జేయును, గనుక నన్ను మహిమపరచును" (యోహాను 16:13-14).

పరిశుద్ధాత్మ ద్వారా దేవుడు తన చిత్తమును అపొస్తలులకు బయలుపరచారు. అపొస్తలులు దేవుని చిత్తాన్ని క్రొత్త నిబంధనలో మనకొరకు వ్రాయుచుండగా పరిశుద్ధాత్ముడు వారిని నడిపించారు. అందువలన దేవుడు తన పరిశుద్ధ వాక్యము ద్వారా నేడు మనతో మాటలాడుచున్నారు. ఆయన మనతో నేరుగా నేడు మాటలాడ నవుసరంలేదు. దేవుని వాక్యము సంపూర్ణ మని, దైవావేశము వలన కలిగినదని పౌలు ప్రకటించాడు. "దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు సంపూర్ణముగా సిద్ధపడి యుండుటకు దైవావేశము వలన కలిగిన ప్రతిలేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును తప్పు దిద్దుటకును నీతి యందు శిక్ష చేయుటకును ప్రయోజన కరమైయున్నది" (2 తిమో 3:16-17).

దేవుడు ప్రత్యేకముగా నాతో మాట్లాడారని నేడు చెప్పుకొనే వారు భ్రమపడ్డారని మనకెట్లు తెలియును ? మూడు విధాలుగా:

1) దేవుడు తమతో నేరుగా చెప్పారనే వారు చెప్పు మాటలు లేఖనములలోని దేవుని మాటలకు విరుద్ధంగా ఉంటాయి. గలతీ 1:6-9 లో దేవుడిచ్చిన సువార్తను గాక

వేరొక సువార్తను, అపొస్తలులైనను, పరలోకమునుండి వచ్చిన దూతయైనను ప్రకటించిన యెడల అతడు శాపగ్రస్థుడగు నని హెచ్చరించాడు. లేఖనములలో యున్న సువార్తకు వేరైన దానిని విశ్వసించరాదు, అనుసరించరాదు.

2) దేవుడు తమకు ప్రత్యేక దర్శన మిచ్చాడనే వారు దేవుని పక్షపాతిగా చేయుచున్నారు. మరియు ఆత్మావేశ లేఖకులతో సమానులు చేసికొనుచున్నారు. వారి వర్తమానము లేఖనములలో కనబడనప్పుడు, వారు హాజరగుచున్న సంఘము బైబిలులో కనబడనప్పుడు అపొస్తలులు ప్రకటించిన సువార్తను గాక వారు వేరొక సువార్తను చాటుచున్నారు. వారు బోధించే రక్షణ సంకల్పము, చేసే ఆరాధన, వారి సిద్ధాంతములు లేఖనములకు విరుద్ధముగా యున్నపుడు, వారు చెప్పుకొనే దర్శనములు పచ్చి అబద్ధములు. వారు తమ స్వంత సువార్తను బోధించుచు దేవుడు తమతో మాట్లాడారని, దర్శనమిచ్చారని, లేక కలలో పలికారని చెప్పుకోవడం, ప్రజాను మతి బొందుటప కొరకే. యిదంతయు లేఖన విరుద్ధమే.

లేఖనముల ద్వారా దేవుడు మనతో మాట్లాడనియ్యాలి. ఆయన మాటలకు మనం లోబడాలి. బైబిలును చదివి దేవుడు తమతో మాట్లాడనియ్యాలి.

- చార్ల్స్ బర్చ్

"ప్రభువైన యెహోవా సెలవిచ్చునది ఏమనగా దర్శనమేమియు కలుగ కున్నను స్వబుద్ధిననుసరించు అవివేక ప్రవక్తలకు శ్రమ. ఇశ్రాయేలీయులారా మీ ప్రవక్తలు పాడైన స్థలములలో నుండు నక్కలతో సాటిగా ఉన్నారు. యెహోవా దినమున ఇశ్రాయేలీయులు యుద్ధమందు స్థిరముగా నిలిచునట్లు మీరు గోడలలో నున్న బీటల దగ్గర నిలువరు. ప్రాకారమును దిట్టపరచరు. వారు వ్యర్థమైన దర్శనములు చూచి, అబద్ధపు సోదె చూచి యెహోవా తమ్ముని పంపక పోయినను తాము చెప్పిన మాట స్థిరమని నమ్మునట్లు ఇది యెహోవా వాక్కు అని చెప్పుదురు. నేను సెలవీయకపోయినను ఇది యెహోవా వాక్కు అనియును చెప్పిన యెడల మీరు కనినది వ్యర్థమైన దర్శనము కదా ! మీరు నమ్మదగని సోదెగాండ్రయితిరి గదా ! కావున ప్రభువైన యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు. మీరు వ్యర్థమైన మాటలు పలుకుచూ నిరర్థకమైన దర్శనములు కనుచున్నారు. కనుక నేను మీకు విరోధిని. ఇదే ప్రభువగు యెహోవా వాక్కు.... అట్టి ప్రవక్తలకు నేను పగవాడను. వారు నా జనుల సభలోనికి రారు..."

- యెహెజ్కేలు 13:3-9

# దేవునికి థేంక్యూ చెప్పట ఎట్లు ?
## (How do you say Thank you to God ?

*- Tom Holland*

ఎవరైనా మనకు సహాయం చేసినా, మంచి చేసినా థాంక్యూ చెప్పాలని మనకు చిన్ననాటి నుండే నేర్పించబడింది. పిన్న వయసులోనే థాంక్యూ, ప్లీజ్ అను ఈ రెండు చిన్న మాటలు అందరు నేర్చుకోవాలి.

కొందరు మూర్ఖులు, అజ్ఞానులు, ఎన్నడు ఇతరులకు కృతజ్ఞతలు చెప్పరు. వారు అనాగరికులు. గాని ఎవరైనా మనకు మంచి చేస్తే వారికి కృతజ్ఞత (thanks) చెప్పడం మంచి లక్షణం.

గాని మరి దేవునికి మనం థేంక్స్ ఎట్లు చెబుతాము ? ఆయనకు ఫోన్ చేసి కృతజ్ఞత చెప్పలేము. లేదా ఒక వుత్తరం వ్రాసి ఆ మాటలు ఆయనకు పంపలేము. లేదా ఒక Thank you కార్డును ఆయనకు పంపలేము. మరి కృపామయుడైన దేవునికి మన హృదయంలో యున్న కృతజ్ఞత ఎట్లు తెలియజేయగలము ? రెండు విధాలుగా ఆ పని మనం చేయగలము; కృతజ్ఞత లర్పించాలి. కృతజ్ఞతలు జీవించాలి (thanks giving and thanks living).

దేవుని ప్రజలు ప్రార్థన ద్వారా దేవునికి కృతజ్ఞతలర్పించాలని బైబిలు విశదీకరించుచున్నది. ఫిలిప్పీయులకు పౌలు ఇట్లు వ్రాసాడు. "దేనిని గూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనముల చేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి'' (ఫిలిప్పీ 4:6).

మనం భుజించే ఆహారం విషయంలో కృతజ్ఞత కలిగియుండాలి. ''దేవుడు సృజించిన ప్రతి వస్తువు మంచిది. కృతజ్ఞతా స్తుతులు చెల్లించి పుచ్చుకొనిన యెడల ఏదియు నిషేధింవతగినది కాదు. ఏలయనగా అది దేవుని వాక్యము వలనను ప్రార్థనవలనను పవిత్ర పరచబడుచున్నది'' (1 తిమో 4:3-5).

దేవునికి థాంక్యూ చెప్పుటలో ప్రభువు మనకు మంచి మాదిరి యిచ్చారు. ఆహారము భుజించడానికి, వడ్డించడానికి ముందు "యేసు ఆ రొట్టెలు పట్టుకొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి కూర్చున్నవారికి వడ్డించెను'' (యోహాను 6:11). "ఆకాశమునకును భూమికినీ ప్రభువా, తండ్రీ... నిన్ను స్తుతించుచున్నానని'' ఆయన ప్రార్థించెను (మత్త 11:25).

గనుక మనం దేవునికి థాంక్యూ ఎట్లు చెప్పగలము ? మనం ప్రార్థనల ద్వారా, కృతజ్ఞతా పూర్వక పాటల ద్వారా మంచి జీవితం ద్వారా ఆయనకు కృతజ్ఞత చెల్లించగలము.

మనం దేవునికి ప్రీతికరమైన విధంగా జీవిస్తే, ఆయన మనకు చేసిన మేళ్ళన్నిటికీ కృతజ్ఞత చెల్లించగలము. "ఎల్లప్పుడును సంతోషముగా ఉండుడి. యెడతెగక ప్రార్థన చేయుడి; ప్రతి విషయమునందును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి. ఈలాగు చేయుట యేసుక్రీస్తునందు మీ విషయములో దేవుని చిత్తము" (1 థెస్స 15-16).

**- టామ్ హాలెండ్**

"ఎల్లప్పుడును ప్రభువు ఆనందించుడి, మరల చెప్పుదును ఆనందించండి. మీ సహనమును సకల జనులకు తెలియబడనీయుడి. ప్రభువు సమీపముగా ఉన్నాడు. దేనిని గూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనములచేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి. అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తు వలన మీ హృదయములకును మీ తలంపులకును కావలియుండును.

మెట్టుకు సహోదరులారా, యే యోగ్యతయైనను మెప్పైనను ఉండిన యెడల, ఏవి సత్యమైనవో, ఏవి మాన్యమైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో, వాటి మీద ధ్యానముంచుకొనుడి. మరియు మీరు నావలన ఏవి నేర్చుకొని అంగీకరించితిరో, నాయందున్నట్టుగా ఏవి వింటిరో, ఏవి చూచితిరో, అట్టివాటిని చేయుడి; అప్పుడు సమాధానకర్తయగు దేవుడు మీకు తోడైయుండును."

**- ఫిలిప్పీ 4:4-9**


# దేవుని కనుగొనాలి

## We should seek after God

*- Joshua Gootam*

ఈ రోజుల్లో ఏదైనా పట్టణములలో గమనిస్తే ప్రజలు దేనికో దానికి తడవులాడు చున్నట్లు కనబడుచున్నది. వారు దేనికొరకు తడవులాడుచున్నారో వారికే తెలియదు. అయితే మానవుడు ఈలోకంలో జన్మించి, జీవించి, తన జీవిత ధ్యేయాన్ని తెలిసికోలేక పోవడం దురదృష్టకరం.

జ్ఞానియైన సొలొమోను తన జీవిత ధ్యేయానికి జవాబును కనుగొనాలని ప్రయత్నించాడు. అతడిట్లన్నాడు: "ఆకాశము క్రింద మనుష్యులు ఏమి చేసి మేలు అనుభవింతురో చూడవలెనని తలంచి... గొప్ప పనులు చేయబూనుకొంటిని, నా కొరకు ఇండ్లు కట్టించుకొంటిని. ద్రాక్ష తోటలు నాటించుకొంటిని., నకల విధములైన ఫలవృక్షములను నాటించుకొంటిని, చెరువులు త్రవ్వించుకొంటిని. అందరి కంటె ఎక్కువగా పసుల మందలును, గొర్రెల మందలను సంపాదించుకొంటిని. వెండి బంగారములను, ఆయా దేశములలో దొరకు సంపదను సంపాదించుకొంటిని... గాని నేను నిదానించి వివేచింపగాఅవన్నియు వ్యర్థమైనవిగాను, గాలికి ప్రయాసపడినట్టు గాను అగుపడెను" అని సొలొమోను చెప్పెను (ప్రసంగి 2:1-11). మరల అతడిట్లన్నాడు! : "ఇదంతయు వినిన తరువాత తేలిన ఫలితార్థమిదే, దేవునియందు భయ



భక్తులు కలిగియుండి ఆయన కట్టడల ననుసరించి నడుచుచుండవలెను, మానవ కోటికి ఇదియే విధి" (ప్రసంగి 12:13).

దేవుడు మానవుని ఒక సంకల్పము చొప్పున, ఒక ప్రయోజనము కొరకు సృజించెను. 'God had a plan and purpose for man's life here on earth'. అందువలననే ఆయన మానవుని తన స్వరూపమందు తన పోలిక చొప్పున చేసెను.

సొలోమోను రాజు చేసిన పరిశోధనలో, ఇహ సంబంధమైన సంగతులలో మానవుని జీవిత ధ్యేయం నెరవేరదని గ్రహించాడు. ఈ లోక ధన సంపత్తిని సమకూర్చుకొనుట వలన అది అతని జీవమునకు మూలము కాదని గ్రహించాడు. "ఒక మనుష్యుడు లోకమునంతయు సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టుకొంటే అతనికేమి ప్రయోజనము ? ఒక మనుష్యుడు తన ప్రాణమునకు ప్రతిగానేమి యియ్యగలడు? అని అందుకే యేసు ప్రభువు బోధించారు (మత్తయి 16:26). మనం ధనాన్ని, పలుకుబడిని, ఈ లోకంలో ఎంత సంపాదించినా, మన జీవితంలో దేవుడు లేకపోతే అదంతా వ్యర్థమే.

అపొ. పౌలు ఏథెన్సు పట్టణస్థులకు నిజదేవుని గూర్చి బోధిస్తూ ఆయనే జగత్తును అందలి సమస్తమును చేసాడని చెప్పాడు. "మరియు యావద్భూమి మీద కాపురముండుటకు ఆయన యొకని నుండి ప్రతిజాతి మనుష్యులను సృష్టించి వారు ఒకవేళ దేవుని తడవులాడి కనుగొందురేమో యని తన్ను వెదకు నిమిత్తము నిర్ణయ కాలమును వారి నివాస స్థలము యొక్క పొలిమేరలను ఏర్పరచెను" అని చెప్పాడు (అపొ.కా. 17:26-27). మానవుని జీవిత ధ్యేయం యిదే... అతడు దేవుని కనుగొనాలి. ఆయనను వెదకాలి.

మానవుడు సహజంగా భక్తిపరుడే. ఆయా పట్టణాలలోను పల్లెలలోను మనకు కనబడుచున్న గుళ్లు, గోపురాలు, ధ్వజస్థంభాలు, ఆలయాలు, మందిరాలు వగయిరా అన్నీ మానవ సహజ తపనను వ్యక్తపరచు చున్నవి. ఏథెన్సు పురప్రజలు కూడా వారికి తెలిసినన్ని దేవుండ్లకు బలిపీఠములను నిర్మించిన తరువాత, ఇంకా తెలియబడని దేవునికని కూడా ఒక బలిపీఠమును కట్టారు. మానవుడు భక్తిపరుడే అయినను అతడు నిజదేవుని యందు భయభక్తులు కలిగియుండుట అత్యవసరం.

"నీతికొరకు ఆకలిదప్పులు గలవారు ధన్యులు, వారు తృప్తిపరచబడుదురు" అని యేసుప్రభువు బోధించారు (మత్తయి 5:6). మానవునికున్న ఆధ్యాత్మిక ఆకలి దప్పికల వలన అతడు దేవుని వెదకాలి, వెదుకుతాడు. మానవుడు ఈ ఆకలి దప్పికలతో

సృజింపబడ్డాడు. అతనికి నిజదేవుని గూర్చి బోధింపబడకపోతే, తానే ఒక దేవుణ్ణి సృజించుకొంటాడు. తన సృష్టాన్నే సృష్టికర్తలా ఆరాధిస్తాడు !! యిది విపరీతం.

మానవునికున్న అంతరాత్మను బట్టి మానవుడు దేవుని గూర్చిన తృష్ణను కలిగి యుంటాడు. ఈ సృష్టిలో యున్న జీవరాసులన్నిటివలెగాక మానవుడొక్కడు మాత్రమే అంతరాత్మను, లేక మనస్సాక్షిని కలిగియున్నాడు. అది అతన్ని మంచి చేయుటకే ప్రోత్సహిస్తాది. అపో.పౌలు ఇట్లు చెప్పాడు: "ధర్మశాస్త్రములేని అన్యజనులు స్వాభావికముగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలను చేసిన యెడల వారు ధర్మశాస్త్రము లేని వారైనను తమకు తామే ధర్మశాస్త్రమైనట్టున్నారు. అట్టివారి మనస్సాక్షి కూడా సాక్ష్యమిచ్చు చుండగను వారి తలంపులు ఒకదాని మీద ఒకటి తప్పు మోపుచు లేక తప్పు లేదని చెప్పుచుండగను ధర్మశాస్త్రసారము తమ హృదయములందు వ్రాయబడినట్టు చూపుచున్నారు" (రోమా 2:14-15). మానవుని తత్వాన్ని బట్టి, అతని అంతరాత్మను బట్టి అతడు దేవుని వెదకువాడైయున్నాడు.

దేవుడు తప్పిపోయినందున మనం దేవుని వెదకడం కాదు, మానవుడే తప్పిపోయినందున అతడు దేవుని వెదకాలి. ఆయన మనలో ఎవనికిని దూరముగా ఉండువాడు కాదు. మానవునికి కనబడ కుండా దేవుడు ఎక్కడో దాక్కోవడం లేదు. సరిగదా మానవుని దోషములు మానవునికీ దేవునికీ అడ్డముగా వచ్చాయి. అతని పాపములు ఆయన ముఖాన్ని మనకు మరుగు పర్చాయని బైబిలు బోధించు చున్నది (యెష 59:1-2). దేవుని శాసనాన్ని మానవుడు ఉల్లంఘించుటతోడనే అతనికి శిక్ష విధించబడింది. దేవుని సన్నిధి అతనికి బహిష్కరించబడింది. దేవుడు తన స్వరూప మందు, తన పోలిక చొప్పున చేసి అతన్ని ఆయన శాసనానికి బద్ధునిగా చేసారు. గాని మానవుడు దాన్ని ఉల్లంఘించాడు. దేవుడు మానవుని పాపిగా చేయలేదు. పాపము చేయునట్లు అతనిని ప్రోత్సహించలేదు కూడ. మానవుణ్ణి దేవుడు ఆదిలో పరిపూర్ణునిగానే చేసారు. అతనికి మంచి చెడుగుల ఎంపిక శక్తినిచ్చి చేసారు. అతడు తన స్వేచ్ఛానుసారంగా మంచినిగాని, చెడుగును గాని ఎంచుకోవచ్చు. దేన్ని ఎంచు కొనినా దాని ప్రతిఫలం అతడు అనుభ విస్తాడని అతనికి తెలియజేయబడింది. దురదృష్టావశాత్తు మానవుడు పాపాన్ని ఎంచుకొన్నాడు: అందువలన "నీవు నియమింపబడిన దినము మొదలుకొని పాపము నీయందు కనబడువరకు ప్రవర్తన విషయములో నీవు యథార్థవంతుడవుగా ఉంటివి" యని దేవుని వాక్యం చెబుతున్నది. (యెహెజ్కే 28:15).


మానవుడు పాపమును ఎంచుకొంటే కలిగే పర్యవసానం అతనికి వివరించ బడింది. "మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలమును నీవు తినకూడదు. నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవని (దేవుడు) నరునికాజ్ఞాపించెను" (ఆది కా. 2:17). ఇక్కడ దేవుడు చెప్పిన చావు ఆత్మీయమైనది. ఆదాము హవ్వలు పాపము చేసిన నాటినుండీ దేవుని నుండి ఎడబాసిరి. ''పాపము చేయువాడే మరణము నొందునని'' పాపమువలన వచ్చు జీతము మరణమని అయితే దేవుని కృపావరము మన ప్రభువైన యేసునందు నిత్యజీవమని బైబిలు బోధించుచున్నది. (యెహెజ్కే 18:20; రోమా 6:23). పాపము చేసినవారు అపరాధముల చేతను పాపముల చేతను చచ్చినవారని అపో. పౌలు ఉపదేశించాడు (ఎఫెసీ 2:1-5).

పాపము వలన దేవుని నుండి మానవుడు వేరుచేయబడ్డాడు. పాపము వలన దేవునికీ మానవునికీ ఎడబాటు సంభవించింది. యిదే ఆత్మీయ మరణం. పాపము చేయువాడు నిరీక్షణ లేనివాడును, లోకమందు దేవుడు లేనివాడై యుండి క్రీస్తుకు దూరస్థుడై యుంటాడు (ఎఫెసీ 2:12). యిదెట్లు సంభవించినది ? యెషయా ఇట్లు చెప్పుచున్నాడు; "రక్షింప నేరక యుండునట్లు యెహోవా హస్తము కురుచకాలేదు, విననేరక యుండునట్లు ఆయన చెవులు మందము కాలేదు. మీ దోషములు మీకును మీ దేవునికిని అడ్డముగా వచ్చెను. మీ పాపములు ఆయన ముఖమును మీకు మరుగుపరచెను. గనుక ఆయన ఆలకింపకున్నాడు''. (యెషయా 59:1-2). మన పాపముల వలన ఈ ఎడబాటు సంభవించినది. మనమే ఆయన నుండి తొలగిపోయాము గాని ఆయన కాదు. మనం ఆయన నుండి తొలగి పోయాము గనుక మనము ఆయనను తడవులాడి కనుగొనాలి.

అయితే విశ్వాసము ద్వారానే మనం ఆయనను వెదుకాలి. ''ఏలయనగా విశ్వాసము లేకుండా దేవునికి ఇష్టుడై యుండుట అసాధ్యము, దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయ చేయు వాడనియు నమ్మవలెను'' (హెబ్రీ 11:6). దేవుని యందు విశ్వాసముంచువాడు ఆయన ఫలము దయచేయు దేవుడని కూడ నమ్మాలి. యిది సజీవుడైన దేవుని యందున్న విశ్వాసాన్ని, ఆయన ఒకని స్వకీయ దేవుడని తెలియజేయు విశ్వాసాన్ని సూచించుచున్నది. ఏలయనగా తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడాయన.

దేవుని వెదకేటప్పుడు మనం యేసు క్రీస్తునందు కూడ విశ్వాసముంచాలి. మనం తండ్రియైన దేవుని యొద్దకు చేరుకొనే

మార్గం ఆయన ఒక్కడే. "నేనే సత్యమును, మార్గమును, జీవమును. నా ద్వారానే తప్ప యెవడును తండ్రి యొద్దకు రాడని" యేసు ప్రభువు చెప్పారు (యోహాను 14:6). గనుక యేసుక్రీస్తు ద్వారా మనం దేవుని వెదకాలి.



విధేయత చూపు విశ్వాసము ద్వారా మనం దేవుని వెదకాలి. దేవుని కనుగొనా లంటే విశ్వాసము ఒక్కటే చాలదు. విధేయత కూడ కావాలి. "నేను చెప్పు మాటల ప్రకారము చేయక మీరు ప్రభువా, ప్రభువా అని నన్ను పిలుచుట ఎందుకు ?" అని యేసుప్రభువు ప్రశ్నించుచున్నారు (లూకా 6:46). ఆయన తనకు విధేయులైన వారందరికీ నిత్యరక్షణకు కారకుడాయెనని హెబ్రీ 5:10లో వ్రాయబడియున్నది. క్రీస్తు నందున్న ఏ ఆశీర్వాదమైనా, విధేయత లేకుండా విశ్వాసిపొందలేడు.

"మీరు నన్ను ప్రేమించిన యెడల, నా ఆజ్ఞలను గైకొందురని" యేసుప్రభువు చెప్పారు. (యోహాను 14:15). మన విశ్వాసానికున్న అసలైన పరీక్ష అదే. ఆయన తన శిష్యులకిట్లు ఆజ్ఞాపించారు : "మీరు సర్వ లోకమునకు వెళ్లి సర్వ సృష్టికి సువార్త బోధించుడి. నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షించబడును, నమ్మని వానికి శిక్ష విధించబడును" (మార్కు 16:15-16). పాపియైన మానవుడు యేసుప్రభువు సువార్తను విని విశ్వసించాలి, పాపముల విషయమై మారు మనస్సు పొందాలి. యేసే దేవుని కుమారుడని మనుష్యుల యెదుట ఒప్పుకొనాలి, పాపక్షమాపణ నిమిత్తం బాప్తిస్మము పొందాలి. ఇవి ఆయన యిచ్చు ప్రాథమిక ఆజ్ఞలు. "గనుక నీవు తడవు చేయుట ఎందుకు ? లేచి ఆయన నామమును బట్టి ప్రార్థన చేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగి వేసకొనుము" (అపో.కా. 22:16). నీవట్లు చేయగలవా ? ఆయన నీకు దూరముగా లేడు. నీవాయనను మనసారా వెదకితే ఈనాడే నీవాయనను కనుగొనలవు!

**- జాషువా గూటం**

# ఆశ్చర్యముగా చేయబడిన మానవుడు
## (Fearfully and Wonderfully Made

*- John R. Vaughan*

మానవులు ఏమి చేసినా, గొప్ప యంత్రములు గాని, రాకెట్లు గాని, రోదసీ యాత్ర వాహనములు గాని లోపములు లేనివి కావు. అందువలన ఒక్కోసారి ప్రమాదములు, ప్రాణనష్టము సంభవిస్తు యుంటాది. గాని దేవుడు మానవుని చేసినప్పుడు ఆయన ఏ లోపము లేకుండా వానిని సృజించారు. మానవుని శరీరము ఎన్ని ఒడిదుడుకులకు, ఒత్తిళ్లకు లోనైనా అది పనిచేస్తూనే యుంటాది. నీకు యుక్త వయస్సు వచ్చియుండి, నీవు 65-70 కిలోల బరువున్నట్లయితే, నీ శరీరము దిగువ రీతిగా పనిచేయును.

24 గంటల కాలములో నీ గుండె 103,689 సార్లు కొట్టుకొను

నీ రక్తము 1,68,000,000 మైళ్లు ప్రసరించియుండును.

నీవు 23040 సార్లు ఊపిరి పీల్చుకొందువు.

438 ఘనపుటడుగుల ఆక్సిజన్‌ను పీల్చియుందువు.

3.25 పౌండ్ల ఆహారమును సేవించుదువు.

2.9 లీటర్ల నీళ్లు త్రాగియుందువు.

7.8 పౌండ్ల మురికిని విసర్జించుదువు.

17.16 ఔన్సుల చెమట కార్చి యుందువు.

2.6 F డిగ్రీల ఉష్ణోగ్రతను కల్పించి యుందువు.

4,800 మాటలను పలికియుందువు.

750 కండరాలను కదిపియుందువు.

నీ గోళ్లు 0.00046 అంగుళములు పెరిగియుండును. నీ వెంట్రుకలు 0.17414 అంగుళములు పెరిగియుండును. మరియు నీ మెదడులో 7000 కణములకు పని చెప్పియుందువు.

అందువలననే కీర్తనకారుడు ఇట్లు చెప్పాడు : "నీవు నన్ను కలుగజేసిన విధము చూడగా భయమును ఆశ్చర్యమును నాకు పుట్టుచున్నవి. అందును బట్టి నేను నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను. నీ కార్యములు ఆశ్చర్యములు. ఆ సంగతి నాకు బాగుగా తెలిసియున్నది" (కీర్తన 139:14)


- జె.ఆర్. వాగన్

# జలప్రళయం స్థానికం కాదు గాని విశ్వవ్యాప్తం

## The Flood : Not local but Global

*- Bill Nicks*

నోవహు కాలమునాటి జల ప్రళయం స్థానికమేయని వాదించే వారు సాధారణంగా పరిణామ సిద్ధాంతమును నమ్ముదురు. ఆ సిద్ధాంతాన్ని నమ్ముచుయుంటే, వారు సహజంగా దేవుని ఆశ్చర్య సృష్టిని అటు తరువాత సంభవించిన ప్రకృతికి అతీతమైన సంఘటనలను వారు నిరాకరిస్తారు. "ఆ నీళ్ల వలన అప్పుడున్న లోకము నీటి వరదలో మునిగి నశించెను" అని పేతురు చెప్పెను (2పేతురు 3:6). నీట మునిగి (over flowed) అను మాట 'Kata Klusmos' అను గ్రీకు పదమునుండి వచ్చినది. దానిని 'Cataclysm' అని ఇంగ్లీషులో అనువాదం చేసారు. ప్రళయం అని దాని యర్థం.



జలప్రళయం భూమిపై సంభవించిన గొప్ప విపత్తు. దానికి గాను భూమి యొక్క అగాధ జలముల తూములు విప్పబడెను. ఆకాశపు కిటికీలు తెరువబడెను (ఆదికా 7:11). ఈ ప్రకృతికి అతీతమైన సంఘటనలో దేవుడు అగాధ జలముల నుండి వచ్చు నీటిని బట్టియు, ఆకాశపు వాకిండ్లలో నుండి 40 దినముల మట్టుకు కురిసిన వర్షము నుండియు భూమి యంతటిని నీళ్లలో ముంచివేసెను. తత్ఫలితముగా నోవహు నిర్మించిన ఓడ కొండలకంటె పైగా ఎత్తబడెను.

పరిశుద్ధాత్మావేశము వలన మోషే లిఖించిన మాటలను గమనించిన యెడల ఆనాటి జలప్రళయం విశ్వవ్యాప్తమైనదేయని దిగువ వాస్తవములను బట్టి మనం తెలిసికోగలము :

1. జలప్రళయం స్థానికమే అయితే, నోవహు ఒక ఎత్తైన ప్రవేశమునకు తరలి వెళ్లియుండవచ్చును. మరియు జంతువులు కూడ దానినుండి తప్పించుకొనుటకు ప్రయత్నించి యుండవచ్చును.

2. బైబిలు ఇట్లు చెప్పుచున్నది : "జలములు భూమి మీద ప్రచండముగా ప్రబలి మిక్కిలి విస్తరించినప్పుడు ఓడనీళ్ల మీద నడిచెను. ఆ ప్రచండ జలములు భూమి మీద అత్యధికముగా ప్రబలినందున ఆకాశమంతటి క్రిందనున్న గొప్ప పర్వతము లన్నియు మునిగిపోయెను. పదిహేను మూరల యెత్తున నీళ్లు ప్రచండముగా ప్రబలెను గనుక పర్వతములు మునిగి పోయెను" (ఆదికా 7:18-20). అంటే అన్నిటికంటే ఎత్తైన పర్వతము కంటే 22 అడుగుల ఎత్తు మట్టుకు నీళ్లు లేచెనని యర్థము. దీనిని బట్టి ఆ జలప్రళయం స్థానికం కాదు, ఒక్క ఏరియాకే పరిమిత మైనది కాదని గ్రహింపవుచున్నది. ఓడలో నున్నవారు తప్ప బయటనున్న జీవరాసులన్నీ మృతిజెందెను.

3. సమస్త శరీరులు ప్రవాహ జలముల వలన ఇకను లయపరచబడరు అని దేవుడు చేసిన నిబంధన యొక్క సూచన, ఆకాశములో ఆయన ఏర్పాటు చేసిన ధనస్సును, నేటికిని మనం చూసన్తా యున్నాము. అది దేవుని యదార్థత యొక్క సూచన. జలప్రళయం స్థానికమే అయితే ఆ ధనస్సు అర్థరహితమగును. ఏలయనగా నేటికిని అక్కడక్కడా వరదలు స్థానికంగా సంభవిస్తూనే యున్నాయి గాని దేవుని వాగ్దానం ఖచ్చితం - ఇంకొకసారి విశ్వవ్యాప్త మైన జలప్రళయం సంభవింపదు. (ఆది కాండము 9:8-17 చదువుము) గాని దేవుడు ఇంకొకసారి భూమినంతటినీ అగ్నితో నాశనం చేయును (2 పేతురు 3:10-12).

భూమ్యాకాశములను సృజించిన దేవుడొకడు పరలోకమందున్నాడు (ఆది కా 1:1, దానియే2:28). జలప్రళయం ప్రకృతి సూత్రములకు అతీతమైన సంఘటన. క్రీస్తు కన్యకు జన్మించుట మృతులలో నుండి తిరిగి లేచుట కూడ ప్రకృతికి అతీతమైన సందర్భాలే.

బైబిలు చెప్పుచున్నట్లే దాని సంగతులను అంగీకరించుట మేలు. దానిని దేవుని వాక్యమని అంగీకరించి, హృదయ పూర్వకముగా విశ్వసించాలి. అట్టి విశ్వాసమే ఒకని విధేయతకు, అతని రక్షణకు, నిత్య జీవమునకు నడిపిస్తాది.

**- బిల్ నిక్స్**

# వెలుగు కలుగును గాక !

## (Let There Be Light)


*- Wayne Jackson*

దేవుడు సృష్టిని జరిగించుచున్నప్పుడు మొదటి దినాన్న "వెలుగు కమ్మని పలుకగా వెలుగు కలిగెను'' (ఆది 1:3). వెలుగు కలుగడం అదే ఆరంభము. వెలుగు అంటే యేమిటి ? అది కిరణాలవలె యుండే ఒక శక్తి అని చెప్పవచ్చును (It is a form of energy that exists in rays). పూర్వకాలపు జ్ఞానియైన యోబును దేవుడొకసారి, "వెలుగు నివసించు చోటునకు పోవు మార్గమేది ?'' అని ప్రశ్నించాడు (యోబు 35:19). వెలుగుకు ఒక మార్గమున్నదని లేదా వెలుగు ఒక మార్గాన్న పయనిస్తాదనే సత్యం అందరు ఎరిగిన ఒక ఆశ్చర్యం. వెలుగు కిరణాలు ఎప్పుడు సరళరేఖలోనే (తిన్నగానే) పయనిస్తాయి. కాంతి కిరణాలు సెకనుకు 186000 మైళ్ళు ప్రయాణిస్తాయి. అంటే గంటకు 64 కోట్ల మైళ్లు పయనిస్తాయన్న మాట. సూర్యుని నుండి భూమికి వెలుగు చేరడానికి ఎనిమిది నిమిషాల కంటె ఎక్కువ సమయం పడుతుంది. సూర్యుడు భూమికి 9 కోట్ల 30 లక్షల మైళ్ళ దూరంలో యున్నాడు.

దేవుడు చేసినది యావత్తు మంచిగా యుండెను (ఆది 1:31). అందులో వెలుగొకటి. వెలుగు చాల మంచిది. ఏలయనగా వెలుగు లేకుండా మనం మేఘాలను, వృక్షాలను, పర్వతాలను, ఆకాశాన్ని, సుందర వనాల్ని, చివరకు ఈ పేజీలోని అక్షరాలను కూడ చూడలేము. ఏదైనా వస్తువు మనకు కనబడాలంటే వెలుగు కిరణాలు దానిమీద పడాలి. ఎంత ఎక్కువ దానిమీద ప్రసరిస్తే అంతబాగా ఆ వస్తువును మనం చూడగలం. లేదా ఆ కాగితాన్ని చదువగలం.

వెలుగు మంచిది. ఏలయనగా వెలుగు లేకుండా చెట్లు, కూరగాయలు, ఆకుకూరలు పెరగవు. మనకు తినడానికి ఆహారం కూడ దొరుకదు. అంతేకాదు మాంసము కూడ మనకు దొరుకదు. మనకు మాంసము కావాలంటే ఆయా జంతువులు పచ్చగడ్డిని మేయాలి గదా. వెలుగు మంచిది. ఏలయనగా మనకు హాని కలిగించు అనేక కీటకాలను క్రిములను అది సంహరిస్తాది. మన ఆరోగ్యాన్ని పాడుచేసే క్రిములు సాధారణంగా త్వరితగతిని చీకటిలో పెరుగుతాయి. ఈ రోజుల్లో వైద్యులు కాంతి కిరణాల నుపయోగించి మానవులకు ఆపరేషన్లు చేయుచున్నారు. నీవు లేసర్ శస్త్రచికిత్సను గూర్చి విన్నావా? దేవుడు వెలుగును కలుగజేసినందున మనం ఆయనకు ఎంత కృతజ్ఞులమై యుండాలో గదా !

- వెయిన్ జాక్సన్



# దేవుని చూడ్డానికి కళ్లు సహాయం చేస్తాయి

## (Eyes Help us to See God)

*- Bert Thomson*

దేవుడున్నాడని నీకెలా తెలుసు ? అని నీ మిత్రుడొకడు నిన్ను ప్రశ్నిస్తే నీవేమి జవాబిస్తావు ? దీనికి వేర్వేరు విధాలుగా జవాబీయవచ్చును. ఒక్కోసారి మన శారీరక నిర్మాణ పద్ధతిని బట్టి దేవుని ఉనికిని నిరూపించవచ్చును. అందులో ఒక ఉదాహరణ మానవుని కన్ను.

మానవ నేత్రము ఎంత విచిత్రమైనదంటే అదొక ఆకస్మిక సంఘటన వలన కలిగినది కాదనేది నిజం. పరిణామ సిద్ధాంత్రీకులు అదలా జరిగిందని మనల్ని నమ్మమంటారు. మానవ నేత్రం రంగులను, నలుపు తెలుపులను కూడ చూడగలదు. దూరముగను దగ్గరగాను యున్న వస్తువులను అది ఆటోమేటిక్‌గా చూడగలదు. నిమిషానికి 3 నుండి 6 సార్లు కనురెప్పలు కొట్టుకొంటాయి. అవి అట్లు చేయడం వలన కళ్లు తడిగా యుంటాయి. శుభ్రపరచబడతాయి. కన్నీళ్లు కూడా నేత్రాలను కడిగి శుభ్రం చేస్తాయి. అంతేకాదు కళ్లలో యున్న క్రిములను అవి సంహరిస్తాయి. కంటిజబ్బు రాకుండా అవి కాపాడతాయి. మన మెదడులో రికార్డయ్యే జ్ఞానములో నూటికి 80 పాళ్లు కంటి ద్వారానే రికార్డవుతాది. కన్ను ఆరులక్షల నరాలతో మెదడుకు గంటకు 300 మైళ్ళ స్పీడుతో వర్తమానాలను ఎప్పటికప్పుడు పంపుతాది. ఒకేసారి 15 లక్షల వివరాలను కన్ను సేకరిస్తాదని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు! ఆ వివరాలన్నీ తర్జన భర్జన చేసి మెదడుకు కళ్లు అందిస్తాయి.

"ప్రతి యిల్లును ఎవరైన ఒకని చేత కట్టబడును; సమస్తమును కట్టినవాడు దేవుడే" యని బైబిలు చెబుతుంది (హెబ్రీ 3:4). ఏదైనా ఒక నిర్మాణ పద్ధతి, నమూనా (Design) యున్నదంటే దాని నిర్మాణికుడు లేదా నమూనాకారుడు (Designer) ఉండి యుంటాడు. ఈ విశ్వంగాని, జంతువులు గాని, వృక్షాలు గాని, మానవుడు గాని ఎవరి చేతనయినా నిర్మింపబడి లేదా సృష్టింపబడి యుంటే, ఆ నిర్మాణికుడు సృష్టికర్తయైన దేవుడే. నీ కళ్లు నిర్మింపబడిన విధానాన్ని తెలుసుకో. దేవుణ్ణి కనుగొనగలవు.

- బెర్ట్ తామ్సన్

# తుఫాను మేఘములో ధనస్సులు

## Rainbows in the Storm



*Bill Dillon*

ఆదికాండములో వర్ణించబడిన గొప్ప జలప్రళయం తరువాత నోవహు, అతని కుటుంబము ఓడలో నుండి బయటికి వచ్చి మానవ నాగరికతను మరల ప్రారంభించారు. మేఘములో ధనస్సును సూచనగా యిచ్చి ఇంకొక మారు మానవ జాతినంతటినీ నీటి ద్వారా నాశనం చేయనని దేవుడు వాగ్దానం చేసారు.

దేవుని వాగ్దానములు ఎల్లప్పుడు నమ్మతగినవేయని ఆ ధనస్సు మనకు జ్ఞాపకం చేస్తూయున్నది. మనం దేవుని నమ్మవచ్చు. ఆయ వాక్యం యదార్థం.

మన జీవితాల్లో తుఫానులు సంభవించినప్పుడు దేవుని వాగ్దానాలు మనకు మేఘములలో ఆయన ధనస్సు లాంటివి. మనం కష్టాల్లో యున్నప్పుడవి మనకు ఆదరణను ప్రోత్సాహాన్ని యిస్తాయి. చివరకు కష్టాల మేఘాలు కొట్టుకు పోతాయని అనే నిర్ధారణ మనకు యిస్తాయి.

నీ భారం అనారోగ్యమైనా, ఆర్థిక ఇబ్బందులైనా, ప్రియుల మరణమైనా లేదా వేరే శోధన ఏమైనా దేవుడు నీకు సహాయం చేస్తారు. నీవనుకున్న రీతిగా బహుశా నీ సమస్యలు తీరక పోవచ్చును గాని ఏది మంచిదో దానినే దేవుడు నీకు తప్పక చేయును. - బిల్ డిల్లాన్

# ఆత్మావేశ వాక్య లక్షణములు

## Characteristics of the Inspired Word

*- William Woodson*



ఆత్మావేశ వాక్యలక్షణములను తెలియ జేయు లేఖనము ఇట్లు చెప్పుచున్నది. "దైవ జనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతిలేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును తప్పు దిద్దుటకును, నీతి యందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమైయున్నది" (2 తిమో 3:16-17). ఈ లేఖన భాగమును బట్టి లేఖనముల లక్షణములను గ్రహించు కొనవచ్చును.


1. లేఖనము లిఖిత పూర్వకమైన దేవుని చిత్తము. అది లిఖింపబడిన దేవుని వాక్యము. అది మార్పులేనిది. ఒక తరము నుండి మరొక తరము వరకు అది వ్యాపించును. నిత్యము దానిని చదువుటకు, ధ్యానించు టకు వీలగును.

2. లేఖనము దేవుని వలన కలిగిన వాక్యము. లిఖింపబడిన వాక్యము దేవుని ఆత్మప్రేరణ వలన కలగినదిగాని మానవుని వలన కలిగినది కాదు. దేవుని వాక్యమును బట్టి మనం మోషే, పౌలు, పేతురు, దావీదు మొదలగువారిని గూర్చి తెలిసికొందుము. వారిని గూర్చి వ్రాయబడినవి దైవావేశము వలన కలిగిన వాక్కులు.

3. లేఖనము ఉపదేశించుటకు ప్రయోజనకరమైనది. దేవుని చిత్తమును యితరులకు తెలియజేయు ఉపదేశము, మానవుల హృదయమును మార్చుటకు చేయు ఉపదేశము దేవుని వాక్యమైయున్నది.

లేఖనము ఖండించుటకు ప్రయోజన కరమైయున్నది. దేవుని చిత్తమును ఉపదే శించుటలో పొరబాట్లు జరిగితే, ప్రవర్తనలో పొరబాట్లు జరిగితే అట్టివాటిని సరిదిద్దుటకు లేఖనములు ప్రయోజనములు. సత్యమును గూర్చి నిజమైన ప్రేమ ఆసక్తి కలిగి పొరబాట్లను సరిచేయవలెను.

లేఖనములు తప్పుదిద్దుటకు ప్రయోజనములు. ఒకడు తప్పుదిద్దుకొనే మార్గదర్శి లేఖనములే. తప్పు దిద్దుకొని దేవుని సేవించవలెను. తప్పిపోయిన కుమారుడు తండ్రి యింటికి ఎట్లు రావచ్చునో తిరిగి వచ్చిన తర్వాత అతని ప్రవర్తన ఎట్లుండవలెనో లేఖనముల వలన నడిపించబడును.



లేఖనములు నీతియందు శిక్ష చేయుటకు ప్రయోజనములు. అవి ఒకని ప్రతి సత్కార్యము చేయుటకు సంపూర్ణునిగా చేయును. అవి ఒకని ఆత్మీయ జ్ఞానమును పెంపారు చేయుటయే గాక, దేవుని యందలి భయభక్తులను ఉపదేశిస్తూ ఒకని పరిపూర్ణునిగా చేయును.


ఈ లేఖన భాగము దేవుని వాక్య ప్రయోజనములను మనకు తెలియజేస్తే, మనం దానిని ప్రేమించి విధేయుల మవుటకు నడిపించును.

**- విలియం వుడ్సన్**

# అష్డోదు భాష

## The Language of Ashdod

*- J.C. Choate*



తన ప్రజలుగా యుండునట్లు దేవుడొక జనాంగమును లేపాడు. వారాయనను ఘన పరచుదురని, ఆరాధింతురని, సేవింతురని ఆయన భావించాడు. ఆ జనాంగములో నుండియే లోక పాపముల నిమిత్తము బలియవుటకు తన ఏకైక కుమారుడైన క్రీస్తు పంపించబడతాడు.

దేవుడు తన ప్రజలను ఆశీర్వదించాడు. వారి కొరకు యుద్ధాలను జయించాడు. వారు పరిశుద్ధులుగా యుండాలని కోరాడు. వారి ఇరుగుపొరుగు దేశాల స్త్రీలను పురుషులను వివాహమాడరాదని హెచ్చరించారు. అట్లు వివాహమాడితే వారి ప్రభావము వలన వారు నిజ దేవునిని

ఆయన చట్టాలను విడనాడే ప్రమాద మున్నదని ఆయన ఎరుగును. ఇశ్రాయేలీయుల చరిత్రను పాత నిబంధనలో మనం చదువునప్పుడు ఇది యేలాగు జరిగెనో గ్రహించగలము. ఉదాహరణకు నెహెమ్యా 13:23-27లో కొందరు యూదులు అష్డోదు, అమ్మోను, మోయాబు సంబంధులైన స్త్రీలను వివాహమాడినట్లు ప్రవక్త చెప్పుచున్నాడు. "వారి కుమారులలో సగము మంది అష్డోదు భాష మాటలాడువారు గాని యూదుల భాష వారిలో ఎవరికిని రాదు. అంతట నేను వారితో వాదించి వారిని శపించి కొందరిని కొట్టి వారి తలవెండ్రుకలను పెరికివేసి - మీరు వారి కుమారులకు మీ కుమార్తెలను ఇయ్యకయు, మీ కుమారులకైనను మీకైనను వారి కుమార్తెలను పుచ్చుకొనకయు ఉండవలెనని వారిచేత దేవుని పేరిట ప్రమాణము చేయించితి.'' ఇట్టి కార్యము చేసినందున సొలొమోనుకేమి జరిగెనో అతడు ఉదాహరణగా వారికి తెలియజెప్పెను : "ఇట్టి కార్యములు జరిగించి ఇశ్రాయేలీయుల రాజైన సొలొమోను పాపము చేయలేదా ? అనేక జనములలో అతనివంటి రాజు లేకపోయినను, అతడు తన దేవుని చేత ప్రేమింపబడినవాడై ఇశ్రాయేలీయులందరిమీద రాజుగా నియమింపబడినను, అన్యస్త్రీలు అతని చేత మహాపాపము చేయించలేదా ? కాగా ఇంత గొప్ప కీడు చేయునట్లును మన దేవునికి విరోధముగా పాపము చేయునట్లును అన్యస్త్రీలను వివాహము చేసికొనిన మీవంటి వారి మాటలను ఆలకింపవచ్చునా ? అని'' అతడడిగెను (నెహెమ్యా 13:23-27).

దేవుని ప్రజలు అన్యజనులను వివాహమాడుట వలన వారును, వారి పిల్లలును అష్డోదు భాష మరియు ఇతర భాషలను మాట్లాడుటకు మొదలిడిరని పై వాక్య భాగాన్ని బట్టి మనం గమనించుకోవచ్చును. వారి స్వంత భాషను సయితము వారు మరచిపోయిరి. తమ చుట్టూ యున్న ప్రజల ప్రభావము ఎంత త్వరగా ఇతరులపై పడతాదో మనం గమనించుకోవచ్చును. ఇట్టి సందర్భాలలో వారి ప్రభావము కీడుకే గాని మేలుకు కాదు. ఇంకో మాటలో తమ చుట్టూ యున్న అన్యాచారముల వలన దేవుని ప్రజలు దేవునికి సన్నిహితంగా యుండలేకపోయారు. ఆయన నారాధించే ఆసక్తిని కోల్పోయారు, ఆయన ఆజ్ఞలకు లోబడనొల్లకపోయారు. మనం ఈ లోకస్థులతో స్నేహం చేస్తే ఏమవునో యిదే ఒక గొప్ప ఉదాహరణగా మనకు కనబడుతుంది.

ఈనాడు కూడ క్రైస్తవులు, క్రీస్తు సంఘస్థులు, ఈ లోకస్థులనుగాని మత శాఖల వారిని గాని పెండ్లాడునప్పుడు వారు నిజానికి అశాంతినే కోరుకొనుచున్నారు. క్రీస్తు సంఘానికి బయటనున్న వారిని

వివాహమాడువారు, అట్టి వివాహాల్ని ఏర్పాటు చేయువారు సాధారణంగా బలహీనులైన సభ్యులు. లేకపోతే వారట్లు చేయరు. పెండ్లి విషయం వచ్చేసరికి కొందరు తమ ఆత్మీయ జీవితాన్ని సహితం బలి యిచ్చుటకు సంకోచించరు. ఇటువంటిది జరిగినప్పుడు ఆ కుటుంబస్థులు వారి బిడ్డలు దేవుని నుండి, ఆయన సత్యమునుండి దూరంగా తొలగిపోయే ప్రమాదమున్నది. క్రైస్తవులు అవిశ్వాసులతో విజ్జోడుగా ఉండకూడదని పౌలు చెప్పిన హెచ్చరికను గుర్తుంచుకొన వలెను (2 కొరింధీ 6:14-18).

వివాహమాడుటకు క్రీస్తు సంఘస్థులలో సరియైన సంబంధము కుదరకపోతే యేమి చేయాలి ? వివాహాన్ని గూర్చిన యేర్పాట్లు జరుగకముందు అవతలివారిని క్రీస్తు సంఘస్థులనుగా మార్చడానికి క్రమంగా ప్రయత్నం చేయాలి. ఈ పద్ధతి అనేక సంద్భాల్లో విజయవంతమైనది. నిన్ను గూర్చి, నీవు వివాహమాడబోయే వ్యక్తి యొక్క ఆత్మను గూర్చి చింత కలిగియుంటే నీవీ పనిని తప్పక చేయగలవు.

వివాహ విషయాల్లోనేగాక మిగతా విషయాల్లో కూడ మన మిత్రుల ప్రభావం మనమీద పడవచ్చు. మతశాఖల వారికంటె క్రీస్తు సంఘ సభ్యులు అల్ప సంఖ్యాకులు గనుక వారి చదువులలోను, జీవిత విధానములోను, పనిలోను మనం వారిని అనుకరించుటకు మొదలిడవచ్చు. నిజానికి వారు మనల్ని అనుకరించాలి. సత్యం విషయమై వారిని మనం ప్రభావితులునుగా చేయాలి గాని వారివలన మనం ప్రభావితులం కారాదు. అట్లు జరిగితే మనం అష్డోదు భాష మాట్లాడుచున్నట్లే యగును.

ఉదా : "మేము గుడికి వెళ్తున్నాము" అని క్రీస్తు సంఘస్థులు అనేస్తారు. ఈ మాటలు వారికి ఎక్కడనుండి వచ్చాయ్ ? మతశాఖల వారు వారి ఆలయాన్నే సంఘంగా (గుడిగా) సంభోధిస్తారు. సంఘం కూడుకొనే ఆలయం లేక భవనం ఒక సంఘం కాదు. గుడికి వెళ్తున్నామంటే ఆరాధనకు వెళ్తున్నామని మా వుద్దేశం అని వారు చెబుతారు. అయితే సాతానుడు పనిచేసే విధానం మనం ఎరుగకపోతే కొంత కాలానికి సత్యాన్నుంచే దూరమైపోతాము.

యిది నా సంఘము, మా సంఘము అని చెప్పుకొనే మాటలు కూడ అష్డోదు భాషే. సంఘము నాకు గాని నీకు గాని, మరెవరికి గాని చెందినది కాదు. అది ఎల్లప్పుడు క్రీస్తుకు చెందినదే. క్రీస్తు యొక్క సంఘంలో సభ్యునిగా యుండుట నాకు దొరికిన గొప్ప భాగ్యమే (మత్తయి 16:18). ఆయన దానికొరకు చనిపోయాడు (ఎఫెసీ 5:25). దాని శిరస్సు ఆయనే (కొలస్స 1:18), దాని పునాది ఆయనే (1 కొరి 3:11); అందువలన అది ఎల్లవేళల ఆయన

నామమును ధరించును (రోమా 16:16). గనుక అది నా సంఘమెట్లవుతాది ? దాన్ని నేను స్థాపించలేదు, దాని కొరకు నేను చనిపోలేదు, దాన్ని నేను రక్షించనూ లేదు. దానిలో సభ్యులుగా యుంటూ దాన్ని క్రీస్తు సంఘమని సూక్ష్మంగా సంబోధిస్తే మనకు క్షేమము. అంటే అది క్రీస్తు యొక్క సంఘమని మన వుద్దేశం.

క్రీస్తు సంఘ క్రైస్తవులు, క్రీస్తు సంఘ సిద్ధాంతము, క్రీస్తు సంఘాచారము మొదలగు మాటలను మనం తరచు వింటాము. ఒకడు నిజంగా క్రైస్తవుడైతే అతడు క్రీస్తు సంఘస్థుడు. ఒకడు క్రీస్తు సంఘస్థుడైతే అతడు కేవలం క్రైస్తవుడు మాత్రమే. క్రీస్తు సంఘ బోధ, క్రీస్తు సంఘ సిద్ధాంతము అంటూ యేమీ లేదు. మనం చెప్పేది చెప్పవలసింది అంతా క్రీస్తు బోధ మాత్రమే (2 యోహాను 9). ఈ పై విషయాల్లో మనం జాగ్రత్త వహించకపోతే అష్టోదు భాష మాట్లాడే ప్రమాదం మనకున్నది.

మతశాఖల భాష మాట్లాడడం మొదలుపెట్టామంటే యిక దానికి అంతు యుండదు. కొన్నాళ్ళకు వారివలెనే మనం కూడ ఒకమతశాఖగ తయారవుతాము. మతశాఖలవారితో సహవాసం చేయడం, వారిని సహోదరులని పిలవడం, మన కూటాలలో వారిని ప్రసంగించమనడం, అన్ని సంఘాలవారు ఒకటే యనుకొనడం.... ఇట్టివన్నీ అష్టోదు బాషకున్న పర్యవసానాలే. మతశాఖల వారి ఏ సంస్థలోనైనా తర్ఫీదు పొందిన వారిని క్రీస్తు సంఘాల్లో బోధకులుగా, ఉపదేశకులుగా నియమించడం, ఈస్టరు, శ్రమకాలం, క్రిస్మసు మొదలగునవి ఆచరించడం అష్టోదు భాష మాట్లాడుటవలన కలుగు ఫలితాలే. ఈ భాష మాట్లాడువారు ఎంత గొప్పవారైనను అపవాది ఏజెంట్లు మాత్రమే గాని క్రీస్తు పరిచారకులు కాదు. మన స్నేహితులు మతశాఖలవారైతే వారి అలవాట్లకు మనం తల ఒగ్గితే క్రమంగా మన ప్రత్యేకతను కోల్పోతాము, వారిలో ఒకరిమవుతాము. చివరిగా బైబిలులో కనబడు సంఘముగా ఉండకుండపోతాము.

ఇశ్రాయేలీయుల విశ్వాస భ్రష్టత్వము వలన వారి కేమి సంభవించెనో మనం ఎరుగుదుము. ప్రభువునుండి ఆయన బోధనుండి తొలగిపోతే కలిగే ఫలితాన్ని గూర్చి పౌలు, పేతురు, క్రీస్తు చేసిన హెచ్చరికలు మనకున్నాయి. అందువలన మనం అప్రమత్తంగా యుండుట అత్యవుసరం. మనం సత్యాన్ని విని, విశ్వసించి దానికి లోబడేలాగున ప్రభువు సహాయం చేయును గాక ! మనం సత్యానికి లోబడినట్లయితే దానికి యేమీ కలుపనక్కర్లేదు, దానినుండి యేమీ తీసివేయనక్కర్లేదు.

- జె.సి. ఛోట్

# సత్యము

## Truth

దేవుని వాక్యమే సత్యము. యోహాను 17:17.

సత్యము మనలను స్వతంత్రులనుగా చేయను. యోహాను 8:32

సత్యమును మనం గ్రహించుకోగలము. ఎఫెసీ 3:3-4.

దేవుని సత్యము యదార్థమైనది. కీర్తన 19:7

సత్యము బలమైనది, శక్తివంతమైనది. హెబ్రీ 14:12, 13.

సత్యము నిర్దోషమైనది. కీర్తన 19:8

సత్యము మనలను శుద్ధి చేయును. కీర్తన 119:9

సత్యము క్షేమాభివృద్ధి చేయును. అపో.కా. 20:32

సత్యము మనలను త్రిప్పును. మత్తయి 13:15

సత్యము నిత్యము నిలుచును. మత్తయి 24:35

సత్యమునకు మనము కలుపకూడదు. ప్రకటన 22:18-19

సత్యమునుండి తీసివేయకూడదు. ప్రకట 22:18-19

సత్యమును మనము చెరుపకూడదు. గలతీ 1:8-9

సత్యము ప్రకటించబడాలి. 2 తిమోతి 4:2

సత్యమునందు నిలకడగా యుండాలి. 2 థెస్స 2:15

సత్యమును సరిగా ఉపదేశించాలి. 2 కొరింథీ 4:2

సత్యమును బట్టి మనకు తీర్పు తీర్చబడును. యోహాను 12:48

# యేసు అపొస్తలుడు, ప్రధాన యాజకుడు, ప్రవక్త, బోధకుడు, పరిచారకుడు

## Jesus : Apostle, High Priest, Prophet, Teacher and Servant)

*- Tom Kelton*

### అపొస్తలుడు, ప్రధాన యాజకుడు (Apostle and High Priest)

మనము ఒప్పుకొనిన దానికి అపొస్తలుడును, ప్రధాన యాజకుడునైన యేసుమీద లక్ష్యముంచుడి (హెబ్రీ 3:1). దేవుడు ఈ లోకమును ఎంతో ప్రేమించి, దానిని రక్షించుటకుగాను ఆయన కుమారుని పంపెను. దేవునికి ఒకే ఒక్క కుమారుడు గలడు. ఆయన సువార్తికుడు. ఆయన మనుష్య కుమారునిగా ఈ భూలోకములోనికి వచ్చుట ద్వారా దేవుని గొప్ప ప్రేమను బహిర్గతము చేసెను. అంతకు మునుపుగాని, యిప్పటివరకు గాని అంత గొప్ప ప్రేమను చూపినవారెవరూ లేరు, ఆయన ఐశ్వర్యవంతుడయ్యు మీ నిమిత్తము దరిద్రుడాయెను. మిమ్మును ఐశ్వర్యవంతులుగా చేయుటకు ఆయన పేదవాడు కావలసివచ్చెను. ఆయన ధనవంతుడై యుండియు మీరు తన దారిద్ర్యము వలన ధనవంతులు కావలెనని, మీ నిమిత్తము దరిద్రుడాయెను (2 కొరింధి 8.9). పరలోక మహిమను విడిచిపెట్టి ఈ భూలోకములో శ్రమలు అనుభవించెను.

### నిజమైన ప్రవక్త (A True Prophet)

యేసుక్రీస్తు నిజమైన ప్రవక్త. ఆయన వాక్యమును శరీరధారిగా చేసెను. ఆ వాక్యము శరీరధారియై, కృపా సత్య సంపూర్ణుడుగా మన మధ్య నివసించెను (యోహాను 1:14). ఆయన దేవుని మాటలు మాట్లాడుట మాత్రమే గాక ప్రపంచమున కంతకు దేవుని వాక్యమైయున్నాడు. అయ్యా! నీవు ప్రవక్తని గ్రహించుచున్నానని బావి దగ్గర సమరయ స్త్రీ చెప్పుటలో ఎట్టి సందేహము లేదు (యోహాను 4:19). ఆయన దేవుని యెదుటను ప్రజలందరి యెదుటను క్రియలోను వాక్యములోను శక్తిగల ప్రవక్తయై యుండెను (లూకా 24:19) అని ఎమ్మాయికి పోవు శిష్యులాయనను గూర్చి చెప్పుటలో ఆశ్చర్యము లేదు.

జనసమూహములో కొందరు నిజముగా ఈయన ప్రవక్తేయనిరి (యోహాను 7:40). యేసు ఆయన శిష్యులతో ఆయన ప్రవచనములను గూర్చి చెప్పెను. "ఏలయనగా నాయంతట నేనే మాట్లాలేదు; నేను యేమనవలెనో, యేమి మాట్లాడవలెనో దానిని గూర్చి నన్ను పంపిన

తండ్రియే నాకాజ్ఞ యిచ్చియున్నాడు. మరియు ఆయన ఆజ్ఞ నిత్యజీవమని నేనెరుగుదును గనుక నేను చెప్పు సంగతులను తండ్రి నాతో చెప్పిన ప్రకారము చెప్పుచున్నాననెను" (యోహాను 12:49-50). మీరు వినుచున్న మాట నా మాట కాదు, నన్ను పంపిన తండ్రిదే (యోహాను 14:24) అని చెప్పెను.

## శ్రేష్ఠమైన బోధకుడు (The Master Teacher)

యేసు శ్రేష్ఠమైన బోధకుడు. ఆయనకు యిహలోక సంబంధమైనయే డిగ్రీలు, పట్టములు లేకపోయినప్పటికిని మనకు తెలిసినంతవరకు ప్రాథమిక విద్యను మాత్రమే అభ్యసించి యుండెను. సన్హెడ్రిన్ సభలో ప్రాముఖ్యతను కలిగియున్న నికోదేము ఆయనకు రబ్బీ అను బిరుదునిచ్చి దేవుని దగ్గరనుండి పంపబడిన బోధకుడవని ఆయనను గూర్చి చెప్పెను. బోధకుడా, నీవు దేవుని యొద్దనుండి వచ్చిన బోధకుడవని మేమెరుగుదుము (యోహాను 3:2) అని చెప్పెను. ఈ సందర్భముగా ఆయన యేమియు బదులు చెప్పలేదు గాని నికోదేముతో ఆయన సంభాషణ కొనసాగించెను. ఆ తరువాత కొన్ని దినములకు ఆయన తన శిష్యుల పాదములను కడుగుచున్నపుడు ఆ బిరుదును ఆమోదించెను. బోధకుడనియు, ప్రభువనియు మీరు నన్ను పిలుచుచున్నారు; నేను బోధకుడను ప్రభువును గనుక మీరిట్లు పిలుచుట న్యాయమే (యోహాను 13:13). సువార్తలలో ఆయన బోధలను గూర్చియు, ప్రజలయొక్క ప్రతిస్పందన గూర్చియు గలవు. జన సమూహములు ఆయన బోధకు ఆశ్చర్యపడుచుండిరి. ఆయన వారి శాస్త్రుల వలె కాక అధికారముగల వానివలె వారికి బోధించెను (మత్తయి 7.29). ఈ ప్రపంచములో యెవరూ చేయనట్టి గొప్ప బోధలను ఆయన చేసెను. ఆయన బోధలు వినిన అనేకులు ప్రభావితులై అప్పటినుండి ఆయనను వెంబడించుటలో ఆకర్షితులగుచున్నారు.


## యేసు పరిచారకుడు (Jesus a Servant)

పరిచారకునిగా యేసు తన్ను తాన ఒప్పుకొనెను. మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును, అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణమును ఇచ్చుటకును వచ్చెననెను (మార్కు 10:45). ఇది చాల పరిచయమైన వాక్యమే అయినప్పటికిని దీనిలో ప్రాముఖ్యమైన భాగము నిర్లక్ష్యము చేయబడుచుండును. యేసుక్రీస్తు దినములలో "మనుష్య కుమారుడు" అనే మాట చాల ప్రస్తావనకు వచ్చుచుండెడిది.

అది మెస్సీయాకు సంబంధించిన బిరుదు. ఏ సమయమందైనను మనుష్య కుమారుడు వచ్చునని వారు కనిపెట్టుచుండిరి. ఈ విషయమును గూర్చిన ప్రత్యేకతలు యెన్నో గలవు కాని ఒక విషయము మనము గ్రహించవలెను. ప్రతివారు ఒప్పుకునే ఒక ప్రత్యేక విషయమేమంటె మనుష్య కుమారుడు జనాంగముల ద్వారా గౌరవము, ఆధిపత్యము, అధికారము పొందునని వారి యుద్దేశము. దానియేలు ప్రవచనము చూడండి; సకల జనులును, రాష్ట్రములును, ఆయా భాషలు మాట్లాడువారును ఆయనను సేవించునట్లు ప్రభుత్వమును, మహిమయు ఆధిపత్యమును ఆయన కీయబడెను (దానియేలు 7:14).

అయితే ప్రభువైన యేసు దాని నంతటిని తారుమారుచేసెను. మీరు పూర్తిగ పొరబడుచున్నారు. మనుష్య కుమారుడు పరిచారము చేయుటకు వచ్చెను గాని పరిచారము చేయించుకొనుటకు రాలేదు. మీరింకను గ్రహింపకున్నారా ? (మార్కు 8:31) అని చెప్పెను. మనుష్య కుమారుడు యూదా జనాంగములో గొప్ప ఘనతకు సూచనగా యున్నాడు. దేవుని యొక్క పరిచారకుడు గాఢమైన దీనత్వమును వెలిబుచ్చుచున్నాడు. ఈ రెండు విభిన్నమైన మనోభావములను ఆయన జీవితములోను, బోధలోను ఐక్యపరచి ప్రదర్శించియున్నాడు.

విందులలో అగ్రస్థానములను, సమాజ మందిరములలో అగ్రపీఠములను, సంత వీధులలో వందనములును, మనుష్యులచేత బోధకులని పిలువబడుటను ఆశించువారిని గూర్చి ప్రభువైన యేసు బహిరంగముగ ఖండించినట్లు మనము మత్తయి 23:6 ద్వారా గ్రహించగలము. బిరుదులు పొందుటకును, ఆధిఖ్యతలు పొందుటకును ప్రభువైన యేసు నిరాకరించెను. "మీరు బోధకులని పిలువబడవద్దు. ఒక్కడే మీ బోధకుడు. మీరందరు సహోదరులు. భూమి మీద ఎవనికైనను తండ్రియని పేరు పెట్టవద్దు; ఒక్కడే మీ తండ్రి. ఆయన పరలోకమందున్నాడు. మీరు గురువులని పిలువబడవద్దు; క్రీస్తు ఒక్కడే మీ గురువు. మీలో అందరికంటె గొప్పవాడు మీకు పరిచారకుడై యుండవలెను'' మత్తయి (23:8-11). వీటన్నిటిని ప్రభువైన యేసు నిరాకరించెను. ఆయనకు బిరుదులు, ఘనతయు కావలెనని కోరినచో అందరికంటె యెక్కువైన ఘనత ఆయనకే. అయితే బహుమానములకంటె, ఘనతకంటె ఆయన పరిచర్యకు యెక్కువ ప్రాధాన్యత నిచ్చెను. క్రీస్తు మాదిరిని సంఘము లలో ఈ దినములలో మనము అనున రింతమా ?



- టామ్ కెల్టన్

# నీవు తిరిగి జన్మించావా ?

## Have you been Born Again ?

*- George Funk*

"గనుక నీవు తడవు చేయుట ఎందుకు? లేచి ఆయన నామమును బట్టి ప్రార్థన చేసి బాప్తిస్మము పొంది నీ పావములను కడిగివేసికొనుము" (అపో.కా. 22:16). నీ జీవితం అంతటిలో అతి ప్రాముఖ్యమైన అడుగు వేయుచున్నావని గ్రహించు చున్నావా ?

ఈ జీవిత సమస్యలకు జవాబు యేసుక్రీస్తు నందున్నది. శతాబ్దముల తరబడి మానవుడు తనకుగా తాను జవాబు కనుగొనాలని ప్రయత్నించుచున్నాడు. గాని దేవుడు లేని పరిష్కారములు వ్యర్థమే. వాటి జవాబులు తాత్కాలికమే.

యేసు "నేనే మార్గమును సత్యమును జీవమును; నా ద్వారానే తప్ప ఎవడును తండ్రి యొద్దకు రాడు" అని చెప్పెను (యోహా 14:6). మిత్రులారా, యేసే మార్గము ! యేసు ద్వారా దేవుడు మనకే మేమి వాగ్దానము చేసెనో గమనించుము.

1) "కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడలవాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను" (2 కొరింధీ 5:17).

2) "దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచు మీరు నిత్యజీవము గలవారని తెలిసికొనునట్లు నేను ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాను" (1 యోహా 5:13).

3) "ఆయన మనలను అంధకార సంబంధమైన అధికారములోనుండి విడుదల చేసి తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్య నివాసులనుగా చేసెను. ఆ కుమారుని యందు మనకు విమోచనము అనగా పావక్షమావణ కలుగుచున్నది" (కొలస్స 1:13-14).

మనము నూతన సృష్టియని, మనకు నిత్య జీవమున్నదని, పాపక్షమాపణ కలిగి యున్నామని తెలిసికొనుట ఆశ్చర్యము కాదా? మనం దేవుని రాజ్యములోనికి మార్చబడి, పరిశుద్ధాత్మ అను వరమును కలిగి యున్నాము. (అపో.కా. 2:38). మనకు ఇంకేమి కావాలి ? విశ్వాసులకున్న దేవుని వాగ్దానము లెన్నెన్నో !

ఈ లోకాన్నంతటినీ రక్షించాలని దేవుని సంకల్పము (1 తిమోతి 2:4). అందరు మారుమనస్సు పొంది బాప్తిస్మము

పొందాలని దేవుడు కోరుచున్నారు.

మారు మనస్సు పొందిన విశ్వాసి బాప్తిస్మము పొందినప్పుడు అతడు బాప్తిస్మములో క్రీస్తు యొక్క మరణం, సమాధి, పునరుత్థానములను చిత్రీకరించును. బాప్తిస్మము నుండి అతడు లేచినప్పుడు తిరిగి జన్మించిన వాడై, నూతన జీవము కలిగియుండును (యోహాను 3:5). బాప్తిస్మము పొందిన తర్వాత పాతవి గతించును. ఇదిగో సమస్తమును క్రొత్తవగును !

నీవింకా బాప్తిస్మము పొందకపోతే ఆదిమ విశ్వాసుల మాదిరిననుసరించి తిరిగి జన్మించుము (గలతీ 3:27). బాప్తిస్మములో క్రీస్తును ధరించుకొనుము. ఆయన కుమారుడవు, కుమార్తెవు కమ్ము !

- జార్జ్ ఫంక్



# మనస్సాక్షి మంచి మార్గదర్శియా ?


## (Is conscience a safe guide ?

*- Basil Overton*



"ఒకని మార్గము వాని దృష్టికి యదార్థ ముగా కనబడును. అయినను తుదకు అది మరణమునకు చేరును" (సామె 16:25). తన మనస్సాక్షిని బట్టి నడుచుకొన్నంతవరకు ఒకడు యేమి నమ్మినా, దేనిని వెంబడించినా పరవాలేదని కొందరు తలంచెదరు. అయితే ఈ వాదన వలన దేవుని వాక్యముకంటే ఒకని మనస్సాక్షియే మేలని దానిని హెచ్చించుచున్నది. బైబిలు గ్రంథము కంటే ఒకని అతరాత్మయే శ్రేష్టమైన మార్గదర్శి యని ఈ వాదన సూచించుచున్నది.

ఒకని మనస్సాక్షి బోధింపబడినదానిని బట్టి అంగీకరించడమో నిరాకరించడమో జరుగును. మనస్సాక్షికి తప్పుడు



సమాచారము బోధింపబడితే, అది తప్పునే సమర్థించును. ఒప్పును నిరాకరించును. పెడత్రోవను నడిపించబడిన మనస్సాక్షి పెడత్రోవను పెట్టును. యిది తరుచు సంభవించుచున్నదే.

మనం ప్రయాణం చేయుచుండగా మనలో ప్రతివాడు ఏదో ఒకసారి తప్పు మార్గమును ఎంచుకొన్నవారమే. తప్పు ద్రోవలో చాలదూరం వెళ్ళిన తరువాతనే మనం కాని మార్గమున వెళ్లుచున్నామని గమనిస్తాము. మత సంబంధ విషయాల్లో మనమే రైటు అని భావించినంత మాత్రాన మనం రైటు కాదు. పరలోక రోడ్ పటమును బైబిలును మనం చూస్తూ ప్రయాణించాలి. అప్పుడు మాత్రమే సరియైన మార్గములో యుందుము. అట్లుగాక మన అంతరాత్మనే అనుకరిస్తే, దేవుని వాక్యానికి పైగా దానినే ఉంచినవారమగుదుము.

అంతరాత్మ సరిగ్గా నడిపించాలంటే దానికి దేవుని వాక్యము సరిగా బోధింపబడాలి. ఒకడు కారును డ్రైవ్ చేసికొంటూ తప్పుద్రోవలో కొంతదూరం వెళ్లిన తరువాత తన తప్పును తెలిసికొని వెనుకకు వచ్చి సరియైన మార్గములో పయనించును గదా. అతడు తప్పు ద్రోవలో వెళ్లుచున్నట్లు ఎవరైనా చెబితే వారిపై అతడు కోపపడడు గాని వారికి కృతజ్ఞత చెబుతాడు.

మిత్రాడా, నీ తలంపులపైఆధారపడకు గాని దేవుని రోడ్ పటమును, బైబిలును చూడు. నీవు సరియైన మార్గములో యున్నావో లేదో చూడు. "ఇరుకు ద్వారమున ప్రవేశించుడి, నాశనమునకు పోవు ద్వారము వెడల్పును ఆ దారి విశాలమునైయున్నది. దానిద్వారా ప్రవేశించువారు అనేకులు. జీవమునకు పోవు ద్వారము ఇరుకును ఆదారి సంకుచితమునై యున్నది. దాని కనుగొను వారు కొందరే" యని యేసు ప్రభువు చెప్పారు (మత్త 7:13-14).

**- బేసిల్ ఓవర్టన్**

# క్రైస్తవులెవరు ? వారెందుకు బైబిలు చదువుతారు ?

## Who are those Christians and why do they study the Bible ?

*- Keith Sisman*




ఈ ప్రశ్నకు జవాబు చెప్పడం చాల సులభమే. క్రైస్తవుడను పదము బైబిలులో మూడుసార్లు వాడబడింది. లూకా, పేతురులు ఈ పదమును బైబిలునందు వాడారు గనుక అది రెండువేల సంవత్సరముల నుండి యున్నపదము (అపొ.కా. 11:26; 26:28; 1 పేతురు 4:16).

బైబిలును చదువుట ద్వారా క్రీస్తునందున్నవాడు క్రైస్తవుడని త్వరలో గ్రహిస్తాము. అందువలన అతడు క్రీస్తుకు చెందినవాడు. అతడు బాప్తిస్మము పొందుట ద్వారా క్రీస్తుకు లోబడి ఆయన యందలి విశ్వాసములో కొనసాగుచున్నవాడు. ఆ పదము బైబిలు లేఖకులచే వాడబడినది గనుక అది బైబిలుకు చెందును. అది మానవులచే కల్పించబడిన పదము కాదు.

ఒకడు దేవునికి లోబడకుండా క్రైస్తవుడనని భావించుకొనుచున్నంత మాత్రాన ఆ పదము అతనికి వర్తించదు. గతంలో వలెనే ఇప్పుడు కూడ అనేకులు తాము క్రైస్తవులు కాకపోయినను క్రైస్తవులమనుకొంటారు. వారు లేఖనములను పఠించుటకు ఎంచుకొనరు. సువార్తకు లోబడనందువలన వారు దేవుని రక్షణ పిలుపును నిరాకరించారు. (అపొ.కా. 2:38).

నేడు బైబిలు సంబంధమైన ప్రశ్నలకు వివిధ రూపములుగా జవాబిచ్చు వేలకొలది మతశాఖలున్నవి. అయితే ఒకే ఒక నిజ సిద్ధాంతమున్నది. ఒకే నిజ మార్గము, ఒకే నిజ సంఘమున్నది. క్రీస్తు బోధకు లోబడినవాడు ఆ సంఘముతో దేవునిచే చేర్చబడును (అపొ.కా. 2:47).

క్రైస్తవులు ఆత్మీయ ప్రజలని బైబిలు




చెప్పుచున్నది (1 పేతురు 2:4-12). వారు క్రీస్తులోను ఆయన సంఘములోను యున్న వారు. ఈ లోక పద్ధతులను విసర్జించిన వారు. డినామినేషన్లు దేవుని వలన కలిగినవికావు. గనుక లేఖనములు వాటిని ఖండించు చున్నవి (1 కొరింథీ 1:10-11). అవి లోక సంబంధమైనవి.

క్రైస్తవులు బైబిలును ఆరాధిస్తారని కొందరు నిందలు వేస్తారు. క్రీస్తును ఎరిగినవారు క్రీస్తును ఎరుగని వారికి వాక్యమును బోధించుచుండగా పై నిందను కొందరు తరుచు వేస్తారు. వారట్టి స్థితిలో మరణిస్తే నిత్య జీవితాన్ని కోల్పోతారు. (మార్కు 16:15-16). క్రైస్తవులు నిజదేవుని ఆరాధిస్తారు. గాని బైబిలును కాదు.

యేసుతో జీవించి చలించిన వారు మృతిజెంది రెండు వేల సంవత్సరములు కాబోవుచున్నది. ఆయన ఆత్మావేశముచే అపొస్తలులు వ్రాసిన లేఖనములను మనం చదివితే ఆయన దగ్గరకు చేరుకోగలం. క్రీస్తు యొక్క మాటలను కనుగొనుటకు క్రైస్తవులు లేఖనములను చదవాలి. ఆయన బోధలను ఎరుగుట ద్వారా, మనం క్రీస్తును తెలిసికోగలం. ఆయన యందు విశ్వాసముంచి ఆయనకు లోబడగలం. రక్షణయున్న క్రీస్తులో ఉండగలము. మనం బైబిలునుబట్టి, సర్వశక్తిమంతుడైన దేవుని ఆయన కుమారుడైన క్రీస్తును, పరిశుద్ధాత్మ దేవుని ఆరాధిస్తాము. (రోమా 10:14-17; తీతు 2:13; మత్త 4:10)

- కెయిత్ సిస్మన్



# నీతిమంతుడెవరు ?

## Who is Righteous ?

*- Cecil May Jr.*



"నీతిమంతుడు లేడు, ఒక్కడును లేడు" (రోమా 3:10). అందరును పాపము చేసినవారే. నీతిమంతునికి భిన్నమైనవాడు పాపి. నీతిమంతుడని చెప్పుకొంటే దేవుని వాక్యాన్ని నిరాకరించినట్లే. మరియు మనలను గూర్చి మనం ఎరిగిన దానిని నిరాకరించి నట్లేయగును.

ఒకని దేవుడు నీతిమంతుడని ఎట్లు ప్రకటించును ? ఒకడు నీతిమంతుడైతే, ఎన్నడు పాపము చేయకపోతే నీతిమంతు డని తీర్పు తీర్చవచ్చును. గాని పాపులు నీతి మంతులుగా తీర్చబడలేదు గాని ఖండించ

బడ్డారు. ఒకని క్రియల వలన నీతిమంతుడుగా తీర్చబడాలంటే, అట్టివాడు ఎన్నడు పాపము చేయనివాడై యుండాలి. గాని అందరును పాపము చేసినందున (రోమా 3:23) ఎవడును ఆలాగున నీతిమంతుడుగా తీర్చబడడు. కాబట్టి నీతిమంతుడు లేడు, ఒక్కడును లేడు.

మనం దేవుని ఆజ్ఞలను సరిగానే పాటించుచున్నాము గనుక నీతిమంతులమని అనుకొనుచున్నట్లయితే, మన దోషములను గూర్చి మనమే గ్రుడ్డివారము అగుదుము. లేదా పైకిమాత్రమే ఆజ్ఞలననుసరించువారమగుదుము. కొందరు పరిసయ్యులు అట్టివారేయని యేసు చెప్పారు (మత్తయి 2:3). తమ స్వనీతిని స్థాపింపబూనుకొనువారిని గూర్చి పౌలు చెప్పాడు. వారు దేవుని నీతిని సాత్వికముతో వెదుకలేదు (రోమా 10:3).

మనం నీతిమంతులమని మనకు మనమే అనుకొనిన యెడల నీతిమంతులుగా పాపులు తీర్చబడే ఒకే ఒక్క మార్గాన్ని పోగొట్టుకొందుము (లూకా 18:9-14). విశ్వాసము ద్వారా నీతిమంతులుగా క్రీస్తు యేసునందు తీర్పు తీర్చబడుదుము (రోమా 1-3).

**నీతిమంతుడెవరు ?** “చిన్న పిల్లలారా, యెవనిని మిమ్మును మోసపరచనీయకుడి. ఆయన నీతిమంతుడైయున్నట్లు నీతిని జరిగించు ప్రతివాడును నీతిమంతుడు”. “నీతిని జరిగించని ప్రతివాడును, తన సహోదరుని ప్రేమింపని ప్రతివాడును దేవుని సంబంధులు కారు” (1 యోహాను 3:7, 10). నీతిమంతుని మూలమున కలిగిన ప్రతివాడును నీతిమంతుడు. మన దైనందిన జీవితంలో అవినీతిపరులమైతే, దేవుని నీతిని మనం ఎరుగము. “ఆయన ఆజ్ఞలను గైకొనువాడు ఆయన యందు నిలిచి యుండును, ఆయన వాని యందు నిలిచియుండును. ఆయన మనయందు నిలిచి యున్నాడని ఆయన మనకనుగ్రహించిన ఆత్మమూలముగా తెలిసికొనుచున్నాము” (1 యోహాను 3:24). ఆయన నడిచిన రీతిగా నడిస్తే (1 యోహాను 2:6), ఆయనవలె నీతిమంతులమై యుండగలము (1 యోహాను 2:29).

ప్రభువా, ప్రభువా అని నన్ను పిలుచు ప్రతివాడు పరలోకమందు చేరడు గాని, పరలోక మందున్న నా తండ్రి చిత్తము జరిగించువాడే ప్రవేశించునని యేసు చెప్పారు (మత్త 7:21). “మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలను గైకొనుడి” (యోహాను 14:15). “ఆలాగు చేయుము, అప్పుడు జీవించెదవు” (లూకా 10:28).

మనం పాపములోను, దుర్నీతిలోను నడిస్తే నశించిపోదుము.

- సీసెల్ మే Jr.

# భాగస్వామ్యము యొక్క శక్తి

## The Power of Partnership

*- Bill McFarland*

దేవుని ప్రజలకు సహవాసము చాల విలువగలది. ఏలయనగా "ఒంటిగాడై యుండుటకంటే ఇద్దరు కూడియుండుట మేలు." ఈ వాస్తవాన్ని ప్రసంగి 4:9-12లో వక్కాణిస్తు సోలొమోను దానివలన కలుగు నాలుగు ప్రయోజనములను గూర్చి తెలియజేసాడు.

**సాధ్యపరచుట** : "ఇద్దరి కష్టము చేత ఉభయులకు మంచి ఫలము కలుగును గనుక ఒంటిగా యుండుటకంటె ఇద్దరు కూడియుండుట మేలు" (9వ). ఇద్దరు కలిసి పనిచేస్తే ఎక్కువ పనిచేయవీలగును గనుక వారు ఎక్కువ ఫలితములను సాధ్యపరచుకొందురు.


**ప్రోత్సాహము** : "వారు పడిపోయినను ఒకడు తనతోడి వానిని లేవనెత్తును; అయితే ఒంటరిగాడు పడిపోయిన యెడల వానికి శ్రమయే కలుగును" (10 వ). మనం పడిపోయినప్పుడు ఎవరైనా లేవనెత్తితే ఎంత ప్రోత్సాహము ! ఎంత సహాయము !

**మన్నిక** : "ఇద్దరు కలిసి పండుకొనిన యెడల వారికి వెట్ట కలుగును; ఒంటరిగానికి వెట్ట ఏలాగు పుట్టును ?" (11వ). క్రైస్తవ జీవిత అవసరములు, సవాళ్లు ఎంత గొప్పవంటే ఒకడు ఒంటరిగా వాటిని ఎదుర్కొనలేడు. మనం విశ్వాసములో బలపడు నిమిత్తము ఒండొరులపై ఆధారపడియున్నాము.

**బలము** : "ఒంటరియగు ఒకని మీద మరియొకడు పడిన యెడల ఇద్దరు కూడి వాని నెదిరింపగలరు. మూడు పేటల త్రాడు త్వరగా తెగిపోదు కదా ?" (12వ). మూడు పేటలతో పేన్బబడిన త్రాడు సులువుగా ఏలాగు తెగిపోదో, ఏలాగు బలముగా యుండునో, క్రైస్తవుని జీవితం కూడ అట్లే మిగతా క్రైస్తవులతో ముడివడియున్నప్పుడు బలముగా యుండును.

క్రీస్తునందున్న సహవాసము యితరులను దీవించే శక్తి గలది. దానికి వేరైనది ఇంకోటి లేదు. మనం సహవాసము నందు ఎడతెగక యుండులాగున ప్రయత్నించాలి.

- బిల్ మెక్‌ఫార్లెండ్



# దేవుని కుటుంబ విలువలు

## God's Family Values

*- Jack Harriman*

కుటుంబ విలువలను గూర్చి ప్రతిఒక్కరు మాట్లాడుచున్నారు. కుటుంబ విలువలు ప్రాముఖ్యమని అందరు చెబుతున్నారు. కుటుంబ విలువలను గూర్చి మాట్లాడునప్పుడు మనందరి భావాలు ఒక్కటే.

**కుటుంబ విలువల పరిమాణము**

దేవుని యందు విశ్వాసముంచని వారికి వారికిష్టము వచ్చిన పరిమాణము లుంటాయి. అవి ఒకరి నుండి మరొకరికి వేరుగా ఉంటాయి. విశ్వాసికైతే ఆ పరిమాణములను దేవుడే క్రొత్త నిబంధన యందుంచారు. అందువలన దేవుని ప్రజల కుటుంబ విలువలే దేవుని విలువలు.

**అట్టి విలువలేమనగా ...**

ఒకరితో నొకరు వివాహమాడిన స్త్రీ పురుషులు. బ్రతికియున్నంత కాలము ఒకే పురుషునికి ఒకే స్త్రీ (మత్త 19:3-9).

ఒకరితో నొకరు లైంగిక విశ్వాస్యత (1 కొరింథీ 7:2) కలిగియుందురు.

సంఘము యెడల క్రీస్తుకున్న నిర్మలమైన నిస్వార్థమైన ప్రేమను మాదిరిగా యుంచుకొని స్త్రీ పురుషులు తమ ప్రేమను ఒండొరులకు కనబరచుదురు (ఎఫెసీ 5:25-29).

భౌతికంగాను, ఆత్మీయకంగాను భర్త తన కుటుంబమును నడుపును (ఎఫెసీ 5:23)

తల్లిదండ్రులు ప్రభువు యొక్క బోధలోను శిక్షణలోను తమ బిడ్డలను పెంచుదురు (ఎఫెసీ 6:4; తీతు 2:4).

పిల్లలు తమ తలిదండ్రులను సన్మానించాలి. విధేయత చూపాలి. వారు వృద్ధులైనప్పుడు వారిని ఆదుకోవాలి. (ఎఫెసీ 6:1; 1 తిమో 5:8).

మన ప్రాంతములో అవిశ్వాసుల వలన కుటుంబ విలువలకు కలిగే ప్రమాదము అవిశ్వాసుల నుండిగాక, సరిగా మార్పు జెందని 'దేవుని ప్రజల' యొక్క పలుకుల వలననే కలుగుచున్నది.

**- జేక్ హరిమేన్**

# నీ బిడ్డల సంగతి యేమిటి ?

## What about your Children ?

*- Max Patterson*



ఏలీ కుమారులైన హొఫ్నీ, ఫినేహాసులు దేవుని ఎరుగుదురు (1 సమూయేలు 2:12). వారు దేవుని ఘనపరచలేదు, ఆయన ఆరాధ నను లక్ష్యపెట్టలేదు, మరియు అవినీతి పరులు (1 సమూ 2:77; 2:22). అందు వలన దేవుడు ఏలీ కుటుంబమును అంత మొందించెను. యాజకత్వములో సంభ వించిన ఈ అవినీతివలన ప్రజలు దేవుని నుండి తొలగిపోయారు, వారి చుట్టు యున్న జనములవలె వారికి కూడ రాజు కావాలని కోరారు.

ఇశ్రాయేలీయులు ఫిలిష్తీయులతో పోరాడుచున్న సమయంలో హొఫ్నీ, ఫినె హాసులు మరణించారు. 98 సంవత్సరముల వాడైన ఏలీకు ఈ వర్తమానము తెలియజేయబడగా అతడు వెనుకకు పడి మెడవిరిగి మరణించాడు. అతని కోడలును, ఫినెహాసుయొక్క భార్యకు ప్రసవవేదనలు సంభవించి ఇకాబోదు అనుకుమారుని కని ప్రాణము విడిచెను (1 సమూ 4:11, 22)

ఏలీ యొక్క కుమారులు దుర్మార్గులు. అతడు వారిని అడ్డగించలేదు. గనుక దేవుడు వారిని అంతమొందించారు (1 సమూ 3:13). ఏలీ తన కుమారులను మంద లించినా, యేమి జరుగబోవుచున్నదో గమనించియుండును.

మన బిడ్డలను మనం మందలించక పోతే యేమి జరుగునో అనుభవం వలన, లేఖనముల వలన మనకు తెలియును. గనుక క్రైస్తవ తల్లిదండ్రులవలె ప్రభువు యొక్క బోధలోను, శిక్షణలోను వారిని పెంచుటకు మనం తప్పక ప్రయత్నించాలి.

- మేక్స్ పీటర్సన్

# ఆయన కుటుంబముగా యుండుటకు దేవుడు మనలను పిలుచుచున్నారు

## God calls us to be His Family

*- Ron Bryant*



క్రైస్తవ విశ్వాసము వ్యక్తిగతమైనది. గాని అది ఒకే వ్యక్తికి చెందినది కాదు. ప్రతివాడు ఒక సహవాసములో, కుటుంబములో సభ్యుడగును. అందున్న వారు ఒండొరుల యెడల బాధ్యత కలిగి ఒకరికొకరు చెందుదురు (అపో.కా. 2:41, 47; రోమా 12:1-5; 1 కొరింథీ 12:12-27; ఎఫెసీ 4:1-6, 11-17). భౌతిక శరీరములో అవయవములు అన్నీ ఒకదానిపై ఆధారపడి మరియొకటి ఎట్లు పని చేయునో అట్లే క్రీస్తు సంఘములో యున్న వారు ఒకరికొకరు అవయవములైయున్నా రను సత్యము క్రొత్త నిబంధన బోధించుచున్నది.

పరిశుద్ధాత్మ వలన అపో. పౌలు ఇట్లు లిఖించాడు : "అటువలె మీరు క్రీస్తు యొక్క శరీరమై యుండి వేరువేరుగా అవయవములై యున్నారు". గనుక "కన్ను చేతితో నీవు నాకక్కర లేదని చెప్పజాలదు; తల పాదములతో మీరు నాకక్కరలేదని చెప్పజాలదు;". "శరీరమొక్కటే అవయముగా యుండక అనేక అవయవములుగా యున్నది" (1 కొరింథీ 12:27, 20-21, 14). శరీరములో యున్న ప్రతి అవయవము వేరొక అవయవముపై ఆధారపడియుండునట్లు దేవుడే నిర్మించారు. అదేరీతిగా క్రీస్తు యొక్క ఆత్మీయ శరీరమైన సంఘములో ప్రతి సభ్యుడు మరియొక సభ్యునికి అవుసరమైయున్నాడు.

మరల సంఘము ఒక కుటుంబముగా చెప్పబడినప్పుడు కూడ దేవుని సంకల్పము

ఒక్కటే అయ్యున్నది. ఈ ఆత్మీయ కుటుంబములో యున్నవారు ఎవరికి వారే స్వయం సమృద్ధులు గాక ఒకరిపై ఒకరు ఆధారపడియుండునట్లు దేవుడు సంకల్పించారు. దేవుని ప్రజలు దేవుని కుటుంబము.

దేవుని కుటంబమైన క్రీస్తు సంఘములో యున్న వాడు నిర్లక్ష్యముగా యుండరాదు. యిది ప్రాధమికం. ఏలయనగా రక్షింపబడిన ప్రతివానిని క్రీస్తు తన సంఘముతో చేర్చుకొనును (అపొ.కా. 2:47). క్రీస్తు తన శరీరమైన సంఘమునకు శిరస్సైయున్నారు గనుక యిది ప్రాముఖ్యము (కొలస్స 1:18-24).

ఈ నిర్మాణ పద్ధతిలో దేవుడు సహవాసము ద్వారా ప్రతి సభ్యుని బలపర్చును. ఈ గొప్పసత్యముల వలన సహవాసములోను, పరిచర్యలోను, ఆరాధనలోను ప్రతి సభ్యుడు తన పాత్రను పోషించవలెను. దేవుని సంకల్పను బట్టి మనం ఆరాధనను, సహవాసమును నిర్లక్ష్యం చేయరాదు. సంఘమంతా క్రీస్తు రక్తము వలన బంధింపబడియున్నది. క్రీస్తు సంఘము ఒక సాంఘిక సంస్థ కాదు. తాత్కాలికం కాదు. అది రక్తముచే కొనబడిన దేవుని కుటుంబము. నిత్య జీవితం కొరకు ఎదురుచూచుచున్న దేవుని కుటుంబము.

- రాన్ బ్రాయన్ట్

# A Word of Exhortation:

## "Let Us" from the book of Hebrews

1. Let us **FEAR.**
   Hebrews 4:1
2. Let us **LABOR.**
   Hebrews 4:11
3. Let us **HOLD FAST.**
   Hebrews 4:14; 10:23
4. Let us **PRAY.**
   Hebrews 4:16
5. Let us **GO ON.**
   Hebrews 6:1
6. Let us **DRAW NEAR.**
   Hebrews 10:22
7. Let us **CONSIDER.**
   Hebrews 10:24
8. Let us **LAY ASIDE EVERY WEIGHT.**
   Hebrews 12:1
9. Let us **RUN WITH PATIENCE.**
   Hebrews 12:1
10. Let us **HAVE GRACE.**
    Hebrews 12:28
11. Let us **GO FORTH.**
    Hebrews 12:12
12. Let us **PRAISE GOD.**
    Hebrews 13:15

– Jim Martin

# ప్రజలు విశ్వాసులెట్లవుదురు ?

## How are people made Believers ?

- *G.F. Raines*

కొరింథీయులకు అపొస్తలుడిట్లు చెప్పాడు : "క్రీస్తునందు మీకు ఉపదేశకులు పదివేలమంది యున్నను తండ్రులు అనేకులు లేరు. క్రీస్తు యేసునందు సువార్త ద్వారా నేను మిమ్మును కంటిని" (1 కొరింథీ 4:15). నేను మిమ్మును సువార్త ద్వారా విశ్వాసులనుగా చేసియున్నాని దీనియర్థము (1 యోహాను 5:1 చూడుము).


ప్రజలు సువార్త ద్వారా విశ్వాసులుగా చేయబడితే అది పరిశుద్ధాత్ముడు వారి హృదయాల్లో నేరుగా పనిచేయుట వలన కాదు గాని సువార్త వాక్యము వినుట ద్వారా ఆయన వారిని విశ్వాసులుగా చేయును. "కాగా వినుట వలన విశ్వాసము కలుగును, వినుట క్రీస్తును గూర్చిన మాట వలన కలుగును" (రోమా 10:17).

సువార్త లేకుండా ఎవడైనను విశ్వాసిగా చేయబడిన సందర్భము క్రొత్త నిబంధన అంతటిలోను ఒక్కటి కూడా లేదు. ఏలయనగా నమ్ము ప్రతివానిని రక్షించుటకు సువార్త దేవుని శక్తియైయున్నది (రోమా 1:16).

యేసు గొప్ప ఆజ్ఞను తన శిష్యులకిస్తు "మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వ సృష్టికి సువార్తను ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షించబడును, నమ్మనొల్లని వానికి శిక్ష విధించబడును" అని చెప్పెను (మార్కు 16:15-16).

ఈ గొప్ప ఆజ్ఞ ప్రకారము బోధింపబడిన సువార్త ప్రసంగములో అపొ. పేతురు పరిశుద్ధాత్మ శక్తివలన "మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అనువరమును పొందుదురు" అని చెప్పెను (అపొ.కా. 2:38).

ప్రజలకు సువార్త బోధింపబడాలి. దానిని వినిన వారు విశ్వాసులగుదురు. తదుపరి తమ పాపముల విషయమై మారుమనస్సు పొంది బాప్తిస్మము పొందినవారు రక్షించ బడుదురు.




- జి.ఎఫ్. రెయిన్స్

# ప్రవచనములో రాజ్యము

## The Kingdom in Prophecy

*- Frank Chesser*



సంఘము, రాజ్యము రెండు ఒక్కటే (మత్త 16:18; మార్కు 9:1). మొదటి శతాబ్ద ఆరంభములో అది సమీపముగా యుండెను (మత్త 4:17). అది శక్తితో లేక బలముతో రావలసియుండెను (మార్కు 9:1). ఆ శక్తి అపొస్తలులు పరిశుద్ధాత్మను పొందగా వచ్చును (అపొ.కా. 1:8). ఆ రాజ్యావతరణ మును ఉద్ఘాటించు సువార్త మొదట యెరూషలేములో ప్రకటింపబడ వలెను (లూకా 24:47).

ఈ వాగ్దానములన్నియు ఏకమై అపొ.కార్యములు 2వ అధ్యాయములో నెరవేరుట ద్వారా సంఘము లేక రాజ్యము వాస్తవమాయెను. యేసు ప్రస్తుతము దావీదు యొక్క ఆత్మీయ సింహాసనముపై ఆసీనుడైయుండి పాలించుచున్నారు. అది ఆయన రాజ్యము, జీవముగల దేవుని సంఘము (అపొ.కా. 2-29-33). క్రీస్తు రెండవ రాకడలో ఈ లోకము అగ్నితో నాశనము చేయబడును (2 పేతురు 3:10), రాజ్యమును లేక సంఘమును యేసు తండ్రియైన దేవునికప్పగించును (1 కొరింథీ 15:24). అందువలన ఒక భౌతిక రాజ్య

మును క్రీస్తు వెయ్యేండ్లు పాలించునను భావములు కేవలము మానవ కల్పితములే.

ఈ రాజ్యమును గూర్చి పాత నిబంధన ఎదురు చూచింది. తన రాజ్యమును గూర్చి దావీదుకు దేవుడు చేసిన వాగ్దానము (2 సమూ 7:12-16) భౌతిక ఇశ్రాయేలు రాజ్యమును అధిగమించి సార్వజనిక ఆత్మీయ రాజ్యమగు సంఘములో పూర్ణ మగుచున్నది. ఈ సత్యాన్ని దావీదు కీర్తనలు 132:11లో ధృవీకరించగా దాని నెరవేర్పు అపొ.కా. 2:29-33లో స్పష్టమగుచున్నది. ఈ లేఖనభాగము యేసుక్రీస్తు ఇప్పుడు దావీదు యొక్క ఆత్మీయ సింహాసనముపై నుండి పాలించుచున్నాడని ఉద్ఘాటించు చున్నది. అది క్రీస్తు రాజ్యము లేక క్రీస్తు సంఘము. ప్రజలు సువార్తకు లోబడు చుండగా దేవుడే వారిని తన సంఘముతో చేర్చుచుండెను. వారు క్రీస్తు యొక్క రాజరి కముకు తమ్మును తాము అప్పగించు కొనిరి (అపొ.కా. 2:47).

యెషయా 9:6,7 రాబోవుచున్న క్రీస్తును గూర్చి చేయబడిన నిస్సందేహ ప్రవచనము. "ఇది మొదలుకొని మితిలేకుండ దానికి వృద్ధియు క్షేమము కలుగునట్లు సర్వకాలము దావీదు సింహాస నమును రాజ్యమును నియమించును. న్యాయము వలనను నీతివలనను రాజ్య మును స్థిరపరచుటకు అతడు సింహాస నాసీనుడై రాజ్యపాలన చేయును. సైన్యముల కధిపతియగు యెహోవా ఆసక్తికలిగి దీనిని నెరవేర్చును'' అని యేసును గూర్చి యెషయా 9:7 నిర్దిష్టము చేయుచున్నది. ఈ ప్రవచనము లోక సంబంధమైన రాజ్యము, సింహాసనము, వెయ్యేండ్ల పాలనను గూర్చి ఏమీ చెప్పుట లేదు.

మొదటి శతాబ్దపు యూదులు భౌతిక రాజ్యమును గూర్చిన భావములు కలిగి యుండిరి. గాని యేసు తన 3 1/2 సంవత్స రముల పరిచర్యలో దానిని నిరాకరిస్తూనే యుండిరి. ఆయన రాజ్యము ఇహసంబంధ మైనది కాదని వారికి పదేపదే బోధించెను (యోహాను 18:36). యేసుప్రభువు ఆత్మీయ రాజ్యములో ఆత్మీయ సింహాస నముపై నుండి పాలించుచున్నట్లును, పెంతెకొస్తు నాటి నుండి నేటి వరకు ఆయన తన సింహాసనాసీనుడై యున్నారని అపొ.కా. 2వ అధ్యాయము తెలియజేయుచున్నది.

"ఆ రాజుల కాలములో పరలోక మందున్న దేవుడు ఒక రాజ్యమును స్థాపిం చును" అని దానియేలు 2:44 చెప్పుచున్నది. ఆ రాజులు ఎవరు ? నెబుకద్నెజరు కనిన కలలో యున్న ప్రతిమ యొక్క శిరస్సు బంగారము, దాని రొమ్ము భుజములును వెండివి, దాని ఉదరము తొడలు ఇత్తడివి, దాని కాళ్లు పాదములు ఇనుము మట్టితో చేయబడియుండెను (దానియేలు

2:31-33). ఈ నాలుగు భాగములు నాలుగు రాజ్యములను సూచించుచున్నవని దానియేలు రాజగు నెబుకద్నెజరుకు చెప్పెను. మొదటిది మేలిమి బంగారు శిరస్సు బబులోను సామ్రాజ్యము.

దాని తరువాత పర్షియా (పారసీక) రాజ్యము, అటుతరువాత గ్రీకు సామ్రాజ్యము ఆవిష్కరింపబడెను. చివరిది రోమా సామ్రాజ్యము. ఆ నాల్గవ భూరాజుల కాలములో (అనగా రోమా సామ్రాజ్య కాలములో) దేవుని రాజ్యము స్థాపింపబడ వలసి యుండెను. ప్రవచింపబడిన రీతిగ దేవుని ఆత్మీయ రాజ్యము (అనగా సంఘము) ఆ రాజుల కాలములోనే స్థాపించ బడెను. అది మొదటి శతాబ్దములో క్రీస్తు పునరుత్థానుడైన మొదటి పెంతెకోస్తునాడు స్థాపించబడెను (అపొ.కా. 2).

ఈ రాజ్యము యొక్క రాజ్యాంగము యేమిటి ? యిర్మీయా దాని ఆత్మీయ తత్వాన్ని గూర్చి ప్రవచించాడు (యిర్మీయా 31:31-34). హెబ్రీ లేఖకుడు ఈ ప్రవచనమును ఎత్తిచూపించి అది క్రొత్త నిబంధన యని చెప్పాడు (హెబ్రీ 8:6-13). తత్ఫలితముగా యేసు ఇప్పుడు తన రాజ్యమును పరిపాలించుచున్నారు. దాని ఆరాధనను, కృషిని, ఆచారమును క్రొత్త నిబంధనను బట్టి పాలించుచున్నారు.

- ఫ్రేంక్ చెస్సర్

## Who Is My Judge?

Sometimes people judge and condemn each other. Sometimes other people say, "Oh, we aren't to judge any person!" Who is right? Who is our judge?

The apostle asked: *"If the righteous one is scarcely saved, where will the ungodly and the sinner appear?"* (1 Peter 4:18).

The promise is made, *"For we must all appear before the judgment seat of Christ, that each one may receive the things done in the body, according to what he has done, whether good or bad"* (2 Corinthians 5:10).

Jesus warned: *"He who rejects Me and does not receive My words, has that which judges him — the word that I have spoken will judge him in the last day"* (John 12:48).

It is important that we read the Bible and obey the words taught by Jesus. He says that they have been given to us as a guide to prepare us for living now and for passing that final examination.

No human actually has any right to judge another. But when the Scriptures are the basis for teaching, encouragement, or warning, that is God's judgment, not human judgment.

# సంఘము యొక్క వర్ణన

## A Description of the Church

*- Jerry Davidson*

**పరిచయము :**

ప్రతివానికి ఒక పేరు, వూరు వున్నది. వాని వాని రూపురేఖలను బట్టి ప్రతివానిని మనం గుర్తుపట్టవచ్చును.

ప్రతి వ్యక్తిని వాని గుణగణాలను బట్టి గుర్తించవచ్చును. అట్లే బైబిలులో చెప్పబడిన సంఘ లక్షణములను బట్టి, క్రీస్తు సంఘ మును మనం గుర్తించవచ్చును.

బైబిలు మాదిరి ననుసరించుట ద్వారా ఈ లోకంలో క్రొత్త నిబంధన సంఘమును పునరుద్ధరించవచ్చును.

1. సంఘము యొక్క నిర్మాణికుడు, స్థాపకుడు క్రీస్తే. మత్తయి 16:18.

2. క్రీస్తే సంఘమునకు పునాది (1 కొరింథీ 3:11).

3. సంఘము క్రీ.శ. 33వ సంవత్సర ములో స్థాపించబడెను. యెషయా 2:2,3, అపొ.కా. 2:47.

4. క్రీస్తు ఒక్కడే సంఘమునకు శిరస్సై యున్నాడు. కొలస్స 1:18; ఎఫెసీ 1:22, 23

5. సంఘము యొక్క విశ్వాస ప్రమాణము ఒకేఒక్కటి. అది పరిశుద్ధాత్మా వేశముచే లిఖింపబడిన లేఖనములు. (2 తిమో 3:16-17; రోమా 10:17).

6. సత్యమును వెదకు వారికి క్రొత్త నిబంధనలో ప్రత్యేక హెచ్చరికలున్నాయి. హెబ్రీ 1:1,2 ; 9:13-16

7. క్రీస్తు సంఘము కొరకు తన స్వరక్తము చిందించెను గనుక క్రీస్తు సంఘములో సభ్యులైయుండుట అతి ప్రాముఖ్యము. అపొ.కా. 20:28; ఎఫెసీ 1:7.

8. సంఘము వివిధ నామకరణము లతో వర్ణించబడినది :

దేవుని సంఘము. 1 కొరింథీ 1:2

దేవుని యిల్లు / మందిరము 1 తిమో 3:15

జ్యేష్టుల సంఘము హెబ్రీ 12:23

క్రీస్తు సంఘములు రోమా 16:16

9. సంఘ సభ్యులు దిగువ రీతిగా వర్ణించబడిరి.

క్రైస్తవులు అపొ.కా. 11:26

శిష్యులు అపొ.కా. 11:26

పరిశుద్ధులు 1 కొరంథీ 1:2

సహోదరులు గలతీ 6:1

10. క్రొత్త నిబంధన సంఘారాధన :

ఆరాధన ఆత్మతోను, సత్యముతోను యుండాలి. యోహా 4:24. ప్రతి ఆదివారము ఆరాధన దినము. అపొ.కా. 20:7; 1 కొరి 16:2.

ఆరాధనక్రియలు :

వాద్యములు లేకుండా పాటలు పాడుట. కొలస్స 3:16; ఎఫెసీ 5:19.

ప్రార్ధన. అపొ.కా. 2:42; 1 తిమో 2:1-2.

వాక్యోపదేశము 2 తిమో 4:2; 1 తిమో 4:13.

ప్రభురాత్రి భోజనము. అపొ.కా. 20:7; 1 కొరి 11:23-29.

కానుకలు. 1 కొరి 16:1-2; 2 కొరి 9:7

11. రక్షింపబడుటకు, సంఘ సభ్యుడగుటకు : వాక్యము వినవలెను. రోమా 10:17.

యేసును విశ్వసించవలెను. యోహాను 8:24; హెబ్రీ 11:6.

మారుమనస్సు పొందవలెను అపొ.కా. 17:30.

క్రీస్తును ఒప్పుకొనవలెను. రోమా 10:8-10

బాప్తిస్మము పొందవలెను. మార్కు 16:16; అపొ.కా. 2:38; 22:16.

ఇట్లు రక్షింపబడగానే క్రీస్తు ఒకని తన సంఘముతో చేర్చుకొనును. అపొ.కా.2:47.

క్రీస్తు సంఘ సభ్యుడైన తరువాత నమ్మకమైన జీవితాన్ని జీవించాలి. 1 కొరి 15:58; హెబ్రీ 10:23-26.

12. పరిపూర్ణమైన స్థానిక సంఘములు పాలింపబడు విధానము : పెద్దలు, పర్యవేక్షకులు, కాపరులు, అపొ.కా. 14:23; 20:17-18; 1 పేతురు 5:1-3; 1 తిమో 3:1-7).

పరిచారకులు, ప్రత్యేక పనినిమిత్తం ఏర్పాటు చేయబడినవారు ఫిలిప్పీ 1:1; 1 తిమో 3:1-7.

క్రీస్తు సంఘములలో స్థానిక సంఘము కంటె పెద్దదైనది యేదీలేదు. సంఘ పాలన విధానమంతయు స్థానికవే. సర్వస్వతంత్రమైనదే.


13. సంఘము క్రీస్తు శరీరము గనుక ఆయనే శరీరమునకు రక్షకుడైయున్నాడు. కొలస్స 1:18-24, ఎఫెసీ 5:23-24.

ముగింపు : పైనువన్నీ లేఖనార్థమైన సంఘ రూపురేఖలు. లేఖనముల నడిపింపు చొప్పున విశ్వాసులు ఆత్మీయ జీవితమును జీవించుటకు సిద్ధపరచబడి నడిపించ బడుదురు (2 తిమో 3:16, 17; హెబ్రీ 4:12).

- జెరీ డేవిడ్సన్

# ఈ మార్గమును గూర్చి బోధించుట
## Preaching the Way

*- E. Claude Gardner*



అపొస్తలుల కార్యముల గ్రంథములో క్రైస్తవ్యాన్ని "ఈ మార్గము" అని లూకా కనీసం ఆరుసార్లు వర్ణించాడు. పౌలు తన విశ్వాసాన్ని గూర్చి ప్రకటిస్తూ, "ధర్మశాస్త్ర మందును ప్రవక్తల గ్రంథముల యందును వ్రాయబడి యున్నవన్నియు నమ్మి నీతి మంతులకును, అనీతి మంతులకును పునరుత్థానము కలుగబోవుచున్నదని వీరు నిరీక్షించుచున్నట్టు నేను కూడ దేవుని యందు నిరీక్షణ యుంచి వారు మతభేదని పేరుపెట్టు **ఈ మార్గము** చొప్పున నా పితరుల దేవుని సేవించుచున్నాని ఒప్పుకొను చున్నాను" అని చెప్పాడు (అపో.కా. 24:14-15). 'మార్గము' అను ఈ మాటను లూకా, అపో.కా. 9:2; 19:9, 23:24,22లో వినియోగించాడు.

ఈ లేఖన భాగములను చదువు చుండగా ఈ మార్గమును గూర్చి 4 సంగతులు చెప్పబడ్డాయి. 1) ఈ మార్గములో సభ్యత్వము. 2) ఈ మార్గమును హింసించుట 3) ఈ మార్గము చొప్పున ఆరాధన మరియు 4) ఈ మార్గమును గూర్చి బోధించుట, ప్రకటించుట. ఈ మార్గమును బోధించుట ప్రాముఖ్యమని ఈ వ్యాసములో తెలిసికొందాము.

### ఈ మార్గము యేమిటి ?

ఆ మార్గమే క్రైస్తవ విధానము. అది సత్యారాధన విధానము, అది జీవిత విధానము. అపో.కా. 9:2 ను గూర్చి ఆడమ్ క్లార్క్ ఇట్లు వ్యాఖ్యానించాడు. "ఈ మతము

అనగా మన ప్రభువు యొక్క మార్గము. అది ఆయన చెప్పిన ప్రకారము ఆయనను సంపూర్తిగా ఆరాధించు విధానము. మానవులు ఆయన కోరు రీతిగ నడుచు విధానము. తద్వారా ఆయన వారిని పరలోకానికి చేర్చే విధానము. క్రైస్తవ్యము యొక్క పరిపూర్ణ సిద్ధాంతములను ఆచరణను యూదుల లేఖకులు గుర్తించిన విధానమే ఈ మార్గము".

క్రైస్తవ్యము ఒక జీవన విధానము. రక్షణ విధానము, సేవా విధానము, నిరీక్షణ మార్గము. ఈ మార్గము ద్వారానే మనం ఈ లోకంలో జీవితాన్ని అనుభవించగలం. పరలోక నిత్య జీవితాన్ని ఆనందించగలము. (1 పేతురు 3:10-12; యోహాను 10:10; లూకా 19:10; 1 యోహాను 2:25).

లక్షలాది ప్రజలు కమ్యూనిజమ్‌ను, సోషలిజమ్‌ను తమ జీవిత విధానముగా ఎంచుకొన్నారు. గాని మానవులందరు క్రీస్తు మార్గమునే ఎంచుకొనాలి. మన జీవితంలోని ప్రతి అంశము క్రైస్తవ విధానమును బట్టి ప్రభావితం చేయబడాలి. గృహంలోను, వినోదములోను, పనిచేసే ప్రదేశములోను, సంఘములోను, సమాజములోను క్రైస్తవ సూత్రములు మనలను నడిపించాలి. మన దైనందిన జీవితాలకు భిన్నముగా అది ఒకసంస్కార విధానము కాకూడదు.

**ఈ మార్గమును బోధించుట అనగా యేమిటి ?**

ఈ మార్గమును గూర్చి బోధించు వాడు క్రీస్తును ఆయన సువార్తను బోధించును. బైబిలులో ఈ సంగతి విశదీకరించబడినది. ఈ మార్గమును బోధించునపుడు:

**1. క్రీస్తును బోధింతుము :** సమరయులకు, ఐతియోపీయ నపుంసకునికి ఫిలిప్పు క్రీస్తును ప్రకటించెను (అపొ.కా. 8:5, 12, 35). మన రక్షణ కర్తయైన క్రీస్తే మన ముఖ్యాంశమైయుండాలి. ఆయనే మార్గము (అపొ.కా. 2:22; యోహాను 14:6). మన అభిప్రాయములను, సంశయములను, వ్యక్తిగత కోరికలను, సరదాలను బోధించకూడదు (1 కొరింథీ 2:2; 2 కొరింథీ 4:5).

**2. క్రీస్తు సంఘమును ప్రకటింతుము:** క్రీస్తును ప్రకటిస్తూ సమరయలో ఫిలిప్పు దేవుని రాజ్యమును గూర్చియు, యేసుక్రీస్తు నామమును గూర్చియు ప్రకటించెను (అపొ.కా. 8:12). క్రొత్త నిబంధన సంఘము యొక్క సత్యమును బోధించకుండా మనం ఈ మార్గమును గూర్చి బోధించలేము. క్రీస్తు, ఆయన సంఘము అవిభాజ్యములు (ఎఫెసీ 5:32; అపొ.కా. 8:23, 31).

**3. సువార్తను ప్రకటింతుము :** సర్వ సృష్టికి సువార్త ప్రకటించాలని క్రీస్తు మనల నాజ్ఞాపించారు (మార్కు 16:15; 1 కొరి 9:16). పౌలు విద్యావంతుడు, అయినను అతడు సువార్త ప్రకటించాడు (గలతీ 1:11,12). సువార్తను బట్టి మనం ఈ

లోకాన్ని ఆశీర్వదించడం మన భాగ్యం (2 కొరింధీ 4:7).

**4. సత్యమును ప్రకటింతుము :** మార్గము అనే మాట వలెనే సత్యము కూడ సంగ్రహమైన మాటయైయున్నది. దానిలో క్రైస్తవ్యమంతయు ఇమిడియున్నది. మనం ప్రేమ కలిగి సత్యమును చెప్పాలి (ఎఫెసీ 4:15). సత్యము మనలను స్వతంత్రులనుగా చేయును (యోహాను 8:32; 1 పేతురు 1:22).

**5. వాక్యమును ప్రకటింతుము :** వాక్యమును ప్రకటించుము అని పౌలు మనలను ఆజ్ఞాపించాడు. మనం దేవోక్తులను పలకాలని పేతురు చెప్పాడు (1 పేతురు 4:11). మనం దేవుని వాక్యమునే ప్రకటించాలి.

**6. దేవుని వర్తమానమును ప్రకటింతుము :** నీనెవెకు వ్యతిరేకముగా ప్రకటించుమని దేవుడు యోనాను కోరినప్పుడు "నేను నీకు తెలియజేయు సమాచారము దానికి ప్రకటించుము" అని ఆయన చెప్పారు (యోనా 3:2). దేవుని వర్తమానమునకు మనం కలుపకూడదు, దాని నుండి తీసివేయకూడదు (గలతీ 1:8,9; అపొ.కా. 20:26,27).

**ఈ మార్గమును మనం ఎందుకు బోధించాలి ?**

మన రక్షణ కర్తయగు యేసుక్రీస్తు ధ్వజమును బట్టి మనం ప్రకటింప ముందుకు సాగాలి (హెబ్రీ 2:10). సువార్త ప్రకటన ద్వారా మనం రక్షింపబడి యున్నాము గనుక యిది మన కర్తవ్యము (1 కొరి 1:21). సువార్తను విశ్వసించి, దానికి లోబడితే రక్షణ కలుగును (మార్కు 16:15-16). రక్షించుటకు సువార్త దేవుని శక్తియైయున్నది (రోమా 1:16). జీవితాలను మార్చుటకు, పాపమును నాశనం చేయుటకు, శాంతిని అనుగ్రహించుట కొరకు, ఈ లోకాన్ని మార్చుటకు అది శక్తి గలది.

ఈ లోకం పాపంలో నాశనమగుచున్నది. దాని భారాన్ని మనం గుర్తించి సువార్త చాటాలి (రోమా 3:23; యోహాను 4:35). మన తరములోనే లోకానికంతకూ సువార్త బోధించాలి. ప్రేమ, విశ్వాసము, నిరీక్షణల వలన నడిపించబడితే, మన రక్షకుడు కాంక్షించిన దానిని సాధించ గలము. ఇశ్రాయేలీయులకు నాయకత్వము వహించుటకు మోషే సంశయించినప్పుడు, "నిశ్చయముగా నేను నీకు తోడైయుందును" అని దేవుడతనికి చెప్పారు (నిర్గ 3:12). సువార్త ప్రకటించుటకు మనం శాయశక్తులా ప్రయత్నించిన యెడల, ఇదిగో యుగ సమాప్తి వరకు సదాకాలము నేను మీకు తోడైయున్నానని ప్రభువు వాగ్దానం చేసారు (మత్తయి 28:20).

- క్లాడ్ గార్డనర్

# అతి పరిశుద్ధ స్థలములో
## In the Holy of Holies

*- Doyle Kee*

మనం అతివరిశుద్ధ స్థలములో యున్నప్పుడు, దేవుని ఆలయం వెలుపట యుండలేము. మనం క్రీస్తులో యున్నప్పుడు ఈ లోకంతో నడువలేము. అయితే మనం దేవుని రాజ్యములో యుంటాము లేదా చీకటి రాజ్యములో యుంటాము. మనం అయితే దేవుని బిడ్డలం లేదా సాతాను బిడ్డలం. మధ్యంతర సంబంధాలను గూర్చి పరిశుద్ధ లేఖనములు బోధించుటలేదు. రాజ్యమునకు దూరముగా లేనివాని గూర్చి ప్రభువు చెప్పినను అట్టివాడు అప్పుడే రాజ్యములో యున్నవాడు కాదు.

ఒకనికి క్రీస్తు ఆత్మ లేకపోతే అతడు క్రీస్తుకు చెందడు, చెందినవాడు కాడు (రోమా 8:9). మనం క్షమించబడిన వారిలో నైనాయుంటాము లేదా తమ అపరాధముల భారమును మోసికొనుచున్న వారితోనైనా యుంటాము.

ఆత్మీయ విషయాల్లో రెండే రకాలైన ప్రజలున్నారు. వారిమధ్యనున్న తేడా గొప్పది. యేసు చెప్పిన ఇరుకుమార్గము నెంచు కోకుండా అనేకులు తప్పిపోవుచున్నారు. దేవుడు తన అతిపరిశుద్ధ స్థలమునకు ఎవరిని పిలుచునోయను దానిని గూర్చిన వివాదము కొనసాగుచునే యుండును. దానిని గూర్చిన వాదనను మనం వ్యక్తిగతంగా అంతమొనర్చి నందున మనకు మనశ్శాంతి లభించ వచ్చును. మనం యేసుక్రీస్తు రక్తము ద్వారా దేవుని సన్నిధానములో ప్రవేశించిన వారము గనుక మనకు నిర్ధారణ యున్నది. సువార్తకు లోబడుట ద్వారా దేవునినుండి మనం వేరుచేయుబడం. గాని యిది అనేకుల విషయంలో సత్యం కాదు. ఏలయనగా దేవుని నెరుగని వారికిని ఆయన సువార్తకు లోబడని వారికిని ఆయన ప్రతి దండన చేయును (2 థెస్స 1:7-8).

అతి పరిశుద్ధ స్థలమునకు మనం వెలుపల అయినా వుంటాము లేదా లోపల అయినా వుంటాము. దేవునికి స్తోత్రం కలుగును గాక ఆయన కుమారుడైన యేసుక్రీస్తు ద్వారము గుండా మనం దానిలోనికి ప్రవేశించగలము. దేవుని నిత్యసన్నిధిని అనుభవించే స్థలమును యితరులకు చూపించుటకు మనం కృషిచేయుదుముగాక !

- డోయల్ కీ

# పరిశుద్ధ యాజకులు
## The Holy Priesthood

*- John Thiesen*

ఏదెను వనంలో ఆదాము హవ్వలు పతనమైనప్పటినుండి మానవులు పాపము వలన దేవుని నుండి వేరు చేయబడి యున్నారు. ఈ ఎడబాటు వలన దేవుని యొద్ద మన పక్షముగా పనిచేయుటకు యాజకుడవుసరమయ్యెను.

**యాజకులు మధ్యవర్తులు**

పాపియైన మానవునికి దేవునికి మధ్యవర్తియైనవాడు యాజకుడు, పాపియొక్క పరిహారార్ధము అతడు దేవునికి బలుల నర్పించును; పాపి తరపున అతడు ప్రార్ధించును. ఉదాహరణకు మోషే అన్నయైన అహరోను యాజకుడు. ప్రతి సంవత్సరము అతడు తన పాపముల కొరకు ప్రజల పాపముల కొరకు జంతుబలులు నర్పించే వాడు. "అహరోను సజీవమైన ఆ మేక తలమీద తన రెండు చేతులుంచి, ఇశ్రాయేలీయుల పాపములన్నియు అనగా వారి దోషములన్నియు వారి అతిక్రమము లన్నియు దానిమీద ఒప్పుకొని ఆ మేక తలమీద వాటిని మోపి తగిన మనుష్యుని చేత అరణ్యములోనికి దానిని పంపేవాడు".



ఆ మేక వారి దోషములన్నిటిని ఎడారి దేశమునకు భరించిపోవును. అతడు అరణ్యములో ఆ మేకను విడిచిపెట్టును (లేవీ 16:21-22).

ఈ యాజక అధికారమును ఎవడు తనకు తాను సంపాదించుకోలేడు గాని దేవునిచే పిలువబడిన వారే యాజకు

లవుదురు. "మరియు ఎవడును ఈ ఘనత తనకు తానే వహించుకొనడు గాని అహరోను పిలువబడినట్లుగా దేవుని చేత పిలువబడిన వాడై ఈ ఘనత నొందును (హెబ్రీ 5:4). యూదులలో అహరోనును, అతని కుమారులును మాత్రమే ఈ పరిశుద్ధ పనికి నియమించబడిరి.

దేవుడు ఇశ్రాయేలీయులను ఒక జనాంగముగా ఏర్పరచకముందు నుండే ఈ లోకములో ఆయన కొరకు యాజకులుండిరి. ఉదాహరణకు, అబ్రహాము రాజులను సంహరించి తిరిగి వచ్చునప్పుడు అతని దీవించుటకు వచ్చిన మెల్కీసెదెకు సర్వోన్నతుడైన దేవునికి యాజకుడు (ఆదికా 14:18). ధర్మశాస్త్రమియ్యబడక ముందున్న కాలములో మోషే మామయైన యిత్రో మిద్యాను యాజకుడు. అతడు మోషేతో కూడ దేవునికి బలులు నర్పించెను (నిర్గమ 3:1; 18:12).

## నేడు దేవుని యాజకులు

నేడు దేవుని కుమారుడైన యేసుక్రీస్తు మన ప్రధాన యాజకుడు. ఆయన 'పరలోకమందు మహామహుని సింహాసనమునకు కుడి పార్శ్వమున ఆసీనుడై" యున్నాడు. (హెబ్రీ 8:1). దేవుని కుడి పార్శ్వమున యుండి "ఈయన తన ద్వారా దేవుని యొద్దకు వచ్చువారి పక్షమున విజ్ఞాపనము చేయుటకు నిరంతరము జీవించుచున్నాడు కనుక వారిని సంపూర్ణముగా రక్షించుటకు శక్తిమంతుడై యున్నాడు" (హెబ్రీ 7:25). మన పాపముల నిమిత్తము ఆయన తన స్వంత రక్తమునే సిలువపై బలిగా అర్పించెను. ఆయన చేసిన ఈ అతిశ్రేష్టమైన బలి అంతకుముందు చేయబడిన బలులన్నిటిని నివారణ చేసెను. ఏలయనగా అవన్నియు ఈయన బలి యొక్క ఛాయ మాత్రమే. "ఒక్క అర్పణ చేత ఈయన పరిశుద్ధ పరచబడు వారిని సదాకాలము సంపూర్ణులనుగా చేసియున్నాడు." (హెబ్రీ 10:14).


ప్రధాన యాజకుడైన క్రీస్తు క్రింద క్రైస్తవులందరు యాజకులైయున్నారు. "వారు యేసుక్రీస్తు ద్వారా దేవునికి అనుకూలము లగు ఆత్మసంబంధమైన బలుల నర్పించుటకు పరిశుద్ధ యాజకులుగా ఉండునట్లు" ఏర్పరచబడియున్నారు (1 పేతురు 2:5). ఈ ఆత్మ సంబంధమైన బలులు ఏవనగా : 1) జిహ్వాఫలములు. పెదవులతో దేవుని స్తుతించుట, ఘనపరుట 2) యితరులకు మేలు చేయుట 3) యితరుల అవసరములలో సహాయపడుట (హెబ్రీ 13:15-16), అందరికొరకు ముఖ్యముగా పాలకుల కొరకు ప్రార్ధనలు విజ్ఞాపనలు చేయుట (1 తిమోతి 2:1-2)

- జాన్ థీసన్

# నోవహు ఓడ నీడలు

## Shadows of Noah's Ark

- *Don Clay*



ఆదికాండము 6-8 అధ్యాయాల్లో జలప్రళయమును గూర్చియున్న కథనం అందరు ఎరిగినదే. అయితే ఆ సంఘటనను మనం సవిస్తరంగా విశ్లేషిస్తే దాని వెనుకనున్న దేవుని సంకల్పాన్ని స్పష్టముగా గ్రహించుకోగలము. దేవుని రక్షణ మార్గమును గూర్చి ఆశ్చర్యపడుదుము. అదెట్లో గమనింతము.

ఘోరదుష్టత్వములో మునిగియున్న ఆనాటి లోకంలో నోవహు ఒక్కడే నీతిపరుడై యుండెను. అతడు దేవుని కృప పొందిన వాడై యుండెను. దేవుడు దుఃఖా క్రాంతుడై నోవహుతో “నేను సృజించిన నరులను నరులతో కూడ జంతువులను పురుగులును ఆకాశ పక్ష్యాదులును భూమి మీద నుండ కుండ తుడిచివేయుదును; ఏలయనగా నేను వారిని సృష్టించినందుకు సంతాపము నొందియున్నాననెను'' (ఆది.కా 6:7). నోవహు భక్తితో కూడిన భయము కలిగి యుండెను (హెబ్రీ 11:7).

### రక్షణమార్గము

నోవహును అతని కుటుంబమును దేవుడు రక్షించిన విధానమును బట్టి జగత్తు పునాది వేయబడకముందే దేవుని మనస్సులో యున్న మానవజాతి రక్షణ సంకల్పము యొక్క జాడ తెలియనగును (ఎఫెసీ 1:4-11). బైబిలునందగుపడు మూడు ప్రాముఖ్య విమోచన సంఘటనలు అనగా **నోవహు, మోషే, క్రీస్తు** వారి జీవితములు ఒక్కొక్కటి ఒక్కో మెట్టువలె బయల్పడుచున్నవి. నోవహు అతని కుటుంబం రక్షించబడడం ప్రాథమికం, మోషేను ఇశ్రాయేలీయులను రక్షించడం గంభీరం, జటిలం. దేవుడు వారికిచ్చిన ఆజ్ఞలు అధికం, తద్వారా పాపము చేయుట

కున్న అవకాశాలు అధికం. క్రైస్తవుల రక్షణలో గత రెండు పథకాలను గూర్చిన జ్ఞానమే గాక వారు లోబడవలసిన ఆజ్ఞలు, విధులు కూడ వివరించబడియున్నవి. ఎందువలన? ఏలయనగాధర్మశాస్త్రము వలనగాక యేసు క్రీస్తు ద్వారానే కృపయు సత్యమును కలిగెను (యోహాను 1:17). నోవహు, మోషేల భౌతిక రక్షణ విధానమును గ్రహించుట ద్వారా క్రీస్తులో కనబడు ఆత్మీయ రక్షణను మనం గ్రహించుకోగలము. ఈ మూడు యుగాల్లో యున్న రక్షణ సంకల్పములు నిత్యము జీవించాలనే మానవుని కోరికను సంతృప్తిపరచునవిగా యోచించబడెను.

## 'రక్షణ పెట్టె'

నోవహు యొక్క ఓడ తదుపరి రెండు రక్షణ విధానములకు ముందు సూచికగా కనబడుచున్నది. దానిని ఇప్పుడు గమనించుదాం. జలప్రళయములో ప్రాముఖ్యముగా మనకు కనబడునది నోవహు నిర్మించిన ఓడయే. ఆ ఓడ 450×75×45 అడుగుల పరిమాణములతో దీర్ఘచతురస్రాకారముగా యుండి ఏమంత చూడముచ్చటగా కాక నల్లటి పెద్ద పెట్టెవలె యుండెను. బయట ప్రపంచానికి అదొక పెద్ద నల్ల పెట్టెవలె కనబడియుండినను అది దేవుని ప్రశస్త స్వాస్థ్యమును రక్షించుటకు ఉపయోగపడిన పరికరము.

ఈ పెద్ద పెట్టె హెబ్రీ భాషలో 'టేబ' (tebah) అని పిలువబడెను. అదేరీతిగా బాలుడైన మోషేను రక్షించిన జమ్ము పెట్టె కూడ హెబ్రీ భాషలో 'టేబ' అని పిలువబడెను. టేబ అనగా సాధారణమైన పెట్టె కాదు గాని ప్రశస్తమైన, విలువైన సామగ్రిని దాచే పెట్టె, విలువైన ఆభరణముల పెట్టెయని అర్థము. గనుక నోవహు, మోషేలు ఎవరు ? వారు దేవునికి ప్రశస్తమైన సేవకులు. వారిద్దరు ఎవరికి మాదిరిగా యున్నారు? యేసుక్రీస్తుకే గదా. క్రీస్తు, ఆయన ప్రజలు దేవుడేర్పరచుకొనిన ప్రశస్తస్వాస్థ్యము. ఈ మాటలు ఇంతకు ముందెక్కడ గమనించాము ? దేవుడు ఇశ్రాయేలీయులతో "మీరు సమస్త దేశ జనులలో నాకు స్వకీయ సంపాద్య మగుదురని" చెప్పెను. వారు ఆయనకు యాజక రూపమైన రాజ్యముగాను పరిశుద్ధమైన జనముగాను ఉందురని ఆయన చెప్పెను (నిర్గమ 19:5-6). క్రొత్త నిబంధనలో తాను ఏర్పరచుకొనిన ప్రజలు రాజులైన యాజకులును, పరిశుద్ధ జన మును, దేవుని సొత్తయిన ప్రజలైయున్నారని చెప్పబడెను (1 పేతురు 2:9-10). సంఘము ఎంత ప్రశస్తమైన స్వాస్థమో ఆలోచించుకొన గలవా ? వారు రాజులైన యాజకులైతే దేవుడు వారికి నిత్య జీవమనే స్వాస్థ్యమును అనుగ్రహించియున్నాడు.

## కీలు

నోవహు ఓడను ఎట్లు నిర్మించాలో అతనికి హెచ్చరిక లీయబడెను. దేవుడతనికి

ఇట్లు చెప్పెను : "నీవు దాని చేయవలసిన విధమిది; ఆ ఓడ మూడు వందల మూరల పొడుగును, ఏబది మూరల వెడల్పును, ముప్పది మూరల యెత్తును గలదై యుండవలెను. ఆ ఓడకు కిటికీ చేసి పైనుండి మూరెడు క్రిందికి దానిని ముగించవలెను. ఓడ తలుపు దాని ప్రక్కను ఉండవలెను; క్రింది అంతస్తు, రెండవ అంతస్తు మూడవ అంతస్తు గలదిగా దాని చేయవలెను'' (ఆదికా 6:15-16). చితిసారకపు మ్రానుతో ఆ ఓడను చేసి అరలు పెట్టి ఆ ఓడను చేసి లోపటను వెలుపటను దానికి కీలు పూయవలెనని దేవుడు నోవహుకు చెప్పెను (14వ).

ఆ ఓడ వెలుపల లోపల నోవహు కీలు పూయవలెను. కీలు నల్లటి తారులాంటి పదార్థము. అది నీళ్లు చొరబడకుండా చేయు పదార్థము. అయితే హెబ్రీ భాషలో 'కీలు'కు వాడబడిన పదానికి లోతైన భావమున్నది. అది అలంకార రీతిగా వాడబడిన పదము. కోఫర్ (Kopher) అను హెబ్రీ పదము నుండి కీలుఅనే పదము వచ్చినది. కోఫర్ అంటే పూతపూయుట, కప్పుట అనే భావం. కఫార్ (Kaphar) అనునది దాని నామవాచకము కఫార్ అనగా ప్రాయశ్చిత్తము లేక విమోచన అనే అర్థం. ఈ కఫార్ అను మాట లేవీ 17:11లో వాడబడింది. "రక్తము దేహమునకు ప్రాణము. మీ నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయునట్లు బలిపీఠము మీద పోయుటకై దానిని మీకిచ్చితిని. రక్తము దానిలోనున్న ప్రాణమును బట్టి ప్రాయశ్చిత్తము (Kaphar) చేయును".

ఆదికాండము 6:14 దాని ఆత్మీయ భావముతో వ్రాయబడితే ఇట్లుండును; చితిసారకపుమ్రానుతో నీకొరకు ఓడను (పెట్టెను - టేబాను) చేసికొనుము. ఆఓడను చేసి వెలుపటను లోపటను దానికి రక్తముతో ప్రాయశ్చిత్తము చేసి (కీలు) పూయుము!

భౌతికంగా నీళ్ళు ఓడలోనికి చొరబడ కుండా చేయుటయే కీలు యొక్క ప్రయోజనము. ఓడను, దానిలోని ప్రశస్త జీవరాసులను కాపాడడం దాని పని. ఆత్మీయంగా చూస్తే ఆ ఓడ ప్రాయశ్చిత్తార్థ రక్తముతో పరిరక్షింపబడెను! మనం గమనించవలసిన ప్రాముఖ్యాంశం యేమంటే, ఒకడు క్రీస్తు లోనికి బాప్తిస్మము పొందినప్పుడు క్రీస్తు రక్తము మన పాపములకు వెలుపట ఒక్కసారే ప్రాయశ్చిత్తము చేయును (అపొ.కా. 2:38). ఒకడు సంఘముతో చేర్చబడినప్పుడు క్రీస్తు యొక్క క్రొత్త నిబంధన రక్తము లోపట ప్రభు రాత్రి భోజన రూపమున మనకు ప్రాయశ్చిత్తము చేస్తూ దేవుని నిత్య రక్షణను మనకు సాధ్యపరచు చున్నది (1 కొరింధీ 11:25, 1 థెస్స 1:10; లూకా 22:20). ఇది ఆశ్చర్యము కాదు - మోషేను, ఇశ్రాయేలీయులను ఐగుప్తు

నుండి నిష్క్రమించక ముందు రక్తము వలన మరణ దూత నుండి రక్షించబడిరి. ఇంకో మాటలో ఆత్మీయంగా లోకమునుండి రక్షిం చబడిరి (ప్రక 11:8). వారు మోషేను బట్టి మేఘములోను సముద్రములోను బాప్తి స్మము పొందిరి (1 కొరింథీ 10:2).

**బాప్తిస్మము**

తన కాలపు లోకమునకు నోవహు రక్షణను బోధించుచుండగా దేవుడు దీర్ఘ శాంతముతో కనిపెట్టెను. కాలము పూర్ణమై నప్పుడు దేవుని ఆజ్ఞ చొప్పున నోవహు ఆ ఓడను వివిధ జీవరాసులతో నింపెను. దేవుడు దాని ద్వారమును మూసెను. అప్పుడు దేవుడు ఆకాశపు తూములు, మహాగాధ జలముల ఊటలన్నియు విప్పెను. జలములు విస్తరించి ఓడను తేల జేసినందున అది భూమి మీద నుండి పైకి లేచెను. పైనుండి పడు వర్షపాతము వలనను, క్రిందినుండి ఉబుకు నీళ్ల వలనను ఆ ఓడ తాత్కాలికముగా చీకటితో కప్ప బడెను. దేవుని యందలి విశ్వాసము వలన ఆయన ఆజ్ఞకు లోబడుట వలన నోవహు ఇంత గంభీరమైన ఓడను నిర్మించెను.

ఆ జలములపైకి ఓడ తేలగానే దానిలో నున్న వారు సంతోషముతో గంతులు వేసియుందురు. బాప్తిస్మము పొందువారు కూడ ఆనందముతో ఆ నీటి సమాధి నుండి పైకి లేతురు ! క్రీస్తు లోనికి బాప్తిస్మము పొందు వారందరు చేయు దానిని నోవహు, తన కుటుంబము అలనాడెప్పుడో ఛాయ రూపకముగా అనుభవించారు. వారు నీటి ద్వారా, నీటి గుండా సురక్షిత స్థావరమునకు చేర్చబడ్డారు. అందుకే పేతురు ఇట్లు చెప్పుచున్నాడు. "దేవుని దీర్ఘశాంతము ఇంక కనిపెట్టుచుండినప్పుడు పూర్వము నోవహు దినములలో ఓడ సిద్ధపరచబడుచుండగా, అవిధేయులైన వారి యొద్దకు అనగా చెరలో యున్న ఆత్మల యొద్దకు ఆయన ఆత్మరూపిగానే వెళ్లి వారికి ప్రకటించెను. ఆ ఓడలో కొందరు, అనగా ఎనిమిది మంది నీటి ద్వారా రక్షణ పొందిరి. దానికి సాదృశ్య మైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది" (1 పేతురు 3:20-21).

బైబిలులో నీరు జీవ మరణములను వేరు చేస్తు కనబడును. ఆ సారూప్యములో నీటిపైనున్నవారు, ఓడలో యుండిరి. వారు సురక్షితులు, సజీవులు. గాని ఓడ వెలుపల నీటిలోయున్న వారు మృతులు. నేటి లోకం విషయం కూడ యిదే. ఓడలో యున్నవారు గొప్ప భయ కంపిత వాతావరణమును రుచి చూచి జలప్రళయమునుండి రక్షింపబడినా, వారు ఆరిన నేలపై అడుగిడుటకు కొంత కాలము ఓడలో (సంఘములో) కనిపెట్ట వలసి వచ్చినది. వారు ఓడ బయటకు రాగానే ఒక నూతన ప్రపంచములో ప్రవేశించిరి !!

- డాన్ క్లే

# దేవునికి ఎదురు చెప్పుట

## Talking Back to God

*- Harvey Porter*

అన్యజనుల రక్షణను గూర్చి ఆదిమ సంఘములో కొంత వివాదమేర్పడెను. పాత నిబంధన ఎత్తివేయబడెను. ఇశ్రాయేలీయులు విశ్వాసమును బట్టి గాక అబ్రాహాము సంతానమైనందున రక్షించబడిన వారమని తలంచుచుండిరి. ఈ గొప్ప సమస్యను గూర్చి రోమీయులకు వ్రాసిన పత్రికలో పౌలు ఇట్లు చెప్పెను. "అవునుగాని, ఓ మనుష్యుడా, దేవునికి ఎదురుచెప్పుటకు నీవెవడవు ? నన్నెందుకీలాగు చేసితివని రూపింపబడినది, రూపించిన వానితో చెప్పునా ? ఒక ముద్దలో నుండియే ఒక ఘటము ఘనతను ఒకటి ఘనహీనతకును చేయుటకు మంటిమీద కుమ్మరివానికి అధికారము లేదా ?" (రోమా 9:20-21).

దేవునికి ఎదురు చెప్పే అలవాటు మానవజాతికి చాల కాలము నుండి యున్నది. "నేను సేవించుచున్న దేవుడు ప్రేమ గలవాడు గనుక ఆయన నరకమును చేసియుండరు" అని కొందరు చెబుతారు. ఇంకో మాటలో దేవుడు పాపులను శిక్షించ రాదని వారాయనకు చెప్పుచున్నారు! దేవుని న్యాయమును గూర్చి బైబిలునందున్న అనేక లేఖనములను వారు చదివి యుండలేదు. దేవుడు ప్రేమించి, క్షమించే తండ్రియై యున్నారు. నిజమే, ఆయన పాపమును ప్రేమించుచున్నారు గనుక పాపముతో ఆయన సహవసించరని వారెరుగుదురు. అందువలన పాపులు ఆయన పరిశుద్ధ సన్నిధిలో నిలువలేరు.

క్రొత్త నిబంధన ఖచ్చితముగా బోధించుచున్నను రక్షింపబడాలంటే బాప్తిస్మము అవుసరం లేదని చాలమంది తలస్తారు. పెంతెకొస్తునాడు యేసునందు విశ్వాసముంచిన వారికి "మీరు మారు మనస్సు పొంది మీలో ప్రతివాడును పాపక్షమాపణ నిమిత్తము యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు" అని పేతురు చెప్పెను (అపో.కా. 2:38). బాప్తిస్మము ఒకని క్రీస్తులోనికి ప్రవేశింప జేయును, క్రీస్తుతో ఏకము చేయును. బాప్తిస్మము ఇప్పుడు మనలను రక్షించును, మనము ఆయన శరీరములోనికి బాప్తిస్మము పొందుదుము. బాప్తిస్మము మన పాపములను కడిగి వేయును. పాపియైన మానవుడు తనను దేవుడెట్లు రక్షించాలో ఆయనకు చెప్పతగడు.


ఆరాధనలో దేవునికేమి ఇవ్వాలో దేవునికే మానవుడు చెప్పడం సర్వ సాధారణమై పోయింది. మా మనస్సును దేవుడెరుగును గనుక మేము ఆయనను ఆరాధించనవసరం లేదని కొందరు చెబుతారు. "ఆరాధనకు వెళ్లినంత మాత్రాన ఎవడు రక్షింపబడడని'' చెప్పే వారు కొందరున్నారు. గాని ఆరాధనను గూర్చి బైబిలు బోలెడంత చెప్పుచున్నది. "యదార్థముగా ఆరాధించువారు ఆయనను ఆత్మతోను సత్యముతోను ఆరాధించాలని'' యేసు చెప్పారు (యోహాను 4:24). ఆయన చెప్పినట్లు చేయకుండా మన యిష్టం వచ్చినది ఎంచుకొని దానినే దేవుడు అంగీకరించాలనడం ఎంత వెర్రితనమో ! కుమ్మరివానితో కుండయేమీ చెప్పలేదుగదా.

సిద్ధాంతపరమైన బోధకు రోమా పత్రికలో పౌలు ఇట్లు చెబుతు ముగించాడు. "ఆహా, దేవుని బుద్ధి జ్ఞానముల బాహుళ్యము ఎంతో గంభీరము; ఆయన తీర్పులు శోధింపనెంతో అశక్యములు. ఆయన మార్గము లెంతో అగమ్యములు. ప్రభువు మనస్సును ఎరిగిన వాడెవడు ? ఆయనకు ఆలోచన చెప్పిన వాడెవడు ? ముందుగా ఆయన కిచ్చి ప్రతిఫలము పొందగల వాడెవడు ? ఆయన మూలముననుఆన ద్వారాను ఆయన నిమిత్తమును సమస్తమును కలిగియున్నవి. యుగముల వరకు ఆయనకు మహిమ కలుగును గాక, ఆమెన్'' (రోమా 11:33-36). ఆయనకు ఆలోచన చెప్పగలవాడెవడు ? ఎవడైనను ఆయనకు ఆలోచన చెప్పవలసిన అవసరము ఆయనకు లేదు.

దేవుడు జ్ఞానవివేకములతో నిండిన వాడు. స్వల్పమానవుని జ్ఞానము ఆయన వెర్రితనముకు కూడ సరిపోదు (1 కొరి 1:25). ఆయన తీర్పులు శోధింప నశక్యములు. ఆయన నిర్ణయములు ఖచ్చితం, ఆజ్ఞలు యదార్థం. సత్యమును స్థిరపరచువాడు ఆయనే. మానవుడెన్నడు దేవుని ప్రశ్నింపతగడు.

మానవుడు దేవుని చిత్తమును తెలిసికొని ఆయన ఆజ్ఞలకు లోబడుటయే అతని విధి. విశ్వాసముతో ఆయన సహవాసములో నడుచుకోవాలి. దేవుని వాక్యమును వినుటవలన విశ్వాసము కలుగును (రోమా 10:17). దేవునికి తిరిగి ఎదురు చెప్పుటకు ఎన్నడు ప్రయత్నించకు!

- హార్వే పోర్టర్



# పరలోకమా ? లేక నరకమా ?

## (Heaven or Hell ?)

*- Charles Cobb*

మానవులందరూ వారి వారి యొక్క క్రియలను బట్టి నిత్య జీవానందము లేక నిత్య నాశనము, నిత్య శిక్షను పొందువారై యున్నారు. కాని తమ అనుదిన జీవితములో ఇట్టి విషయమునకు ప్రాధాన్యత నిచ్చుటకు మానవుడు తీరిక, ఆలోచన, గుర్తింపు లేకయున్నాడు. ఇట్టి ప్రాముఖ్య విషయమును గూర్చి ఆలోచించు టకు చాల సమయమున్నది యని మానవుడు తలంచుచున్నాడు.

అయితే ప్రభువైన యేసు ఈ విధంగా చెప్పుచున్నారు. వీరు నిత్యశిక్షకును, నీతి మంతులు నిత్య జీవమునకును పోవుదురు (మత్తయి 25:46). మానవుడు ఈ లోక యాత్రను ముగించిన తరువాత నిత్యమూ జీవించుటకు నివాస మేర్పరచుకొను స్థలమును ఎంచుకొనవలసియున్నది. అది పరలోకము లేక నరకము. మన ఆత్మ దాని గమ్యమును చేరుసరికి మనము ఎంచు కొనిన నిత్యనివాసము నుండి తప్పించు కొనలేము. నశించిపోయిన ఆత్మను తిరిగి రప్పించలేము. రక్షించబడిన ఆత్మ యొక్క ఆనందము సంతోషములకు అంతము లేదు.

దేవుని నగరమైన (పరలోకము) నిత్య నివాసములో యుండిన విమోచింపబడిన వారికి దేవుడనుగ్రహించిన దీవెనలు నెమ్మది, విశ్రాంతి - వాటిని గూర్చి వర్ణించుటకు మానవుని జ్ఞానము సరిపోదు. నిత్యజీవములో దేవునితో కలసి వారు అనుభవించుచుండిన పరలోకానందము ప్రతి వారిని నిత్యజీవమును గూర్చిన మహిమకరములైన వాగ్దానములను గూర్చి ఉత్సాహపరచి వారికి ప్రేరణ కలిగించును. ఈ వాగ్దానములను మానవుడు ఆశించుచు ఈ భూమిపై జీవించినంత కాలము దేవుని యెడల విశ్వాసము కలిగి పరలోక నివాసము యదార్థమని, అది నిత్యమైనదని గ్రహింపు కలిగి దానిలో ప్రవేశించుటకు ఉద్దేశము కలిగి యుండవలెను.

"ఆయన వారి కన్నుల ప్రతి బాష్ప బిందువును తుడిచివేయును, మరణము ఇక ఉండదు, దుఃఖమైనను, ఏడ్పైనను, వేదనయైనను ఇక ఉండదు; మొదటి సంగతులు గతించిపోయెనని సింహాసనములో నుండి వచ్చిన గొప్ప స్వరము చెప్పుట వింటిని" (ప్రకటన 21:4). ఎవరియందైతే

దేవుడు ఆనందించునో అట్టివారికి నిత్యజీవము సమృద్ధిగా కలుగును. దీని విషయమైన గ్రహింపు కలిగినవారు అట్టి సమృద్ధియైన నిత్య జీవములో యుండవలెనని ఆశించుదురు. "అనేకులు తూర్పు నుండియు, పడమటి నుండియు వచ్చి అబ్రహాముతో కూడను, ఇస్సాకుతో కూడను, యాకోబుతో కూడను, పరలోక రాజ్యమందు కూర్చుందురు" (మత్తయి 8:11).


పరలోకమున్నట్లుగానే నరకము కూడ యున్నది. క్రీస్తు ప్రభువు నరకమును గూర్చి ఈ సత్యము చెప్పెను. నరకమనునది శిక్ష ననుభవించుచు నిత్యము జీవించు స్తలము. వీరు నిత్య శిక్షకును, నీతిమంతులు నిత్యజీవమునకును పోవుదురు (మత్తయి 25:46). నీవు రెండు చేతులు కలిగి నరకములోని ఆరని అగ్నిలోనికి పోవుటకంటె అంగహీనుడవై జీవములో ప్రవేశించుట మేలు (మత్తయి 9:44).

భయము, వేదన, దుఃఖము, తీర్పు - ఇవన్నియు నిత్య నాశనమునకు పోవు వారికి కలుగును. నిత్య నాశనమునకు పోవు వారిని చూచి మీరిట్టి నిత్యశిక్షను యేలాగు తప్పించుకొందురు ? "సర్పములారా, సర్ప సంతానమా నరక శిక్షను యేలాగు తప్పించుకొందురని" దేవుడడుగు చున్నారు (మత్తయి 23:33). పరలోకము నిలుచునంత కాలము నరకము కూడ నిలుచును. ఇటువంటి స్థలము నిత్య నివాసముగ ఎంచుకొనుట ఎంత భయంకరము !

నిత్య నాశనమునకు పోవువారు, వారి జీవితరంగములో ఓడిపోయినవారు అయినను మన ప్రభువైన యేసుక్రీస్తు మూలముగ జయము అనుగ్రహించుచున్న దేవునికి స్తోత్రము (1కొరింథీ 15:57). క్రీస్తుకు వేరుగయుండి ఆ పందెపు రంగములో జయము పొందలేము. ఎవరైతే దేవుని యెదుట బాధ్యత కలిగి ఆయన కట్టడలననుసరించి జీవించెదరో వారు మాత్రమే ఆయన కృపచేత నరక శిక్షను తప్పించుకొని పరలోకానందనమును, పరలోక దీవెనలను పొందుదురు.

ప్రియ చదువరీ, ప్రతి మానవుడు, అందరూ, అంతటను తమ జీవితము అంతము వచ్చుసరికి పరలోకమునకు గాని, లేక నరకములోనికి గాని పోవుదురు. దానినిఎంచుకొనుట నీ పని.

- చార్ల్స్ కాబ్



# తీర్పు న్యాయములను గూర్చి

## Of judgement & Wisdom

*- Joe C. Magee*




"వారు వచ్చినప్పుడు అతడు ఏలియాబును చూచి, నిజముగా యెహోవా అభిషేకించిన వాడు ఆయన యెదుట నిలిచియున్నాడనుకొనెను. అయితే యెహోవా సమూయేలుతో ఈలాగు సెలవిచ్చెను. అతని రూపమును అతనిపై ఎత్తును లక్ష్యపెట్టకుము, మనుష్యులు లక్ష్యపెట్టువాటిని యెహోవా లక్ష్యపెట్టడు. నేను అతని త్రోసివేసియున్నాను. మనుష్యులు పై రూపమును లక్ష్యపెట్టుదురు గాని యెహోవా హృదయమును లక్ష్య పెట్టును" (1 సమూ 16:6-7).

దేవుని ప్రజల చరిత్రలో ఒక గొప్ప మైలురాయిని ఇక్కడ మనం కనుగొను చున్నాము. వారి యెడల దేవునికున్న శ్రేష్ట సంకల్పములకు భిన్నముగా వారి చుట్టు యున్న ప్రజలవలె వారికి కూడా ఒక రాజు కావలెనని వారు కోరారు. రాజుకుండవలసిన రూపురేఖలు సొలుకుండుటవలన అతడు రాజుగా చేయబడినను అతని ఎంపిక సరియైనది కాదని రుజువైనది.

అతని తరువాత దావీదును ఎంపిక చేయడంలో ప్రజల అభీష్టమును దేవుడు పరిగణలోనికి తీసికోలేదు. చాల కాలము మనము ఎరిగిన వారిని గూర్చియు మన మనసులలో వారిని గూర్చి మనం అనుకొన్న మొదటి తలంపులు పొరబాటు కావచ్చును. మన జీవితం అంతా ఆయా అనుభూతుల శీర్షిక. వాటి అనుభవాన్ని బట్టి వయసు వచ్చు కొలదీ మన జ్ఞానము వృద్ధియగును. అయినను దేవుడు కోరునట్టి పరిపూర్ణ జ్ఞానము మనము సాధించలేము.

దేవుని తీర్పులు స్వల్పము నుండి అధికముకు, అదృశ్యము నుండి దృశ్యమైన దానికి ఉత్తీర్ణత చెందవు. ఆయన మానవులందరినీ మొదటనుండీ ఎరుగును. ఆయన ప్రతివాని ప్రవర్తనను, ఆశలను, బలాబలములను ఎరుగును. అయితే ఆయన సంకల్పము నెరవేరునట్లు మానవుని పాత్రను అనుమతించును. ఈ సందర్భములో బాహ్యముగా రాజువలె కనబడిన సౌలును, నిజంగా భక్తిపరుడును దేవుని హృదయ సంబంధమైన దావీదును మనకు ఉదాహరణగా పనిచేయుచున్నారు.

దేవుని శ్రేష్టమైన ఈ తీర్పును బట్టి క్రీస్తు ఈ లోకమునకు వచ్చారు. రాజులకు రాజును మానవుల మధ్యకు ఏ మానవుడు అవ్విధముగా పంపించును ? నజరేతులో యున్న దీనుల నుండి రారాజును ఎవరు ఏర్పరుస్తారు ? గొర్రెల కాపరియైన దావీదు రాజుకును, మంచికాపరియైన రారాజు క్రీస్తుకును గల తారతమ్యమును మనం తప్పక చూడగలము. దేవుని జ్ఞానమును గ్రహించుకొనగలము.

మానవుల సాంఘిక స్థితిని బట్టి గాక వారి ఆత్మీయ స్థితిని బట్టి దేవుడు వారిని పైకెత్తునని మనం గ్రహించుకోగలము. "ఆత్మ విషయమై దీనులైన వారు ధన్యులు" అనే మాటలు ఈ సందర్భములో మనం జ్ఞాపకం చేసికోవాలి.

- జో మేగీ


## Father

*4 years: My Daddy can do anything.*
*7 years: My Dad knows a lot... a whole lot.*
*8 years: My father doesn't know everything.*
*12 years: Oh, well, naturally Father doesn't know that either.*
*14 years: Father? Hopelessly old-fashioned!*
*21 years: Oh, that man is out of date; what did you expect?*
*25 years: He knows a little bit about it, but not much.*
*30 years: Must find out what Dad thinks about it.*
*35 years: A little patience; let's get Dad's meaning first.*
*50 years: What would Dad have thought about that?*
*60 years: My Dad knew literally everything.*
*65 years: I wish I could talk it over with Dad once more.*

— News-Times, Montgomery, AL.

# మన స్వాస్థ్యము
## (Our Inheritance)

*- John Henson*



ఒక వ్యక్తి తన పితరుల ద్వారా తనకు కలిగినట్టి లక్షల కొలది ద్రవ్యమును ఒక సంవత్సరము లోపుననే ఖర్చు చేయుటను బట్టి వార్తా పత్రికలు అతనిని గూర్చి ప్రచురము చేసాయి. ఆ వార్త చదివిన వారికి నమ్ముటకు ఆ విషయము అసాధ్యముగ తోచినప్పటికిని అది అలాగు జరిగెను. మనలో అనేకమంది అంత యెక్కువ ధనమును ఎన్నడును చూచియుండరు.

ధనముతో కొనలేనట్టి మిక్కిలి విలువైన స్వాస్థ్యము క్రైస్తవునికి గలదని బైబిలు గ్రంథము బోధించుచున్నది. పౌలు రోమా 8:16-17 లలో ఈవిధంగా చెప్పుచున్నాడు: "మనము దేవుని పిల్లలమని ఆత్మ తానే మన ఆత్మతో కూడ సాక్ష్యమిచ్చుచున్నాడు. మనము దేవుని పిల్లలమైతే వారసులము, అనగా దేవుని వారసులము; క్రీస్తుతో కూడ మహిమ పొందుటకు ఆయనతో శ్రమ పడినయెడల, క్రీస్తుతోడి వారసులము."

సహోదరులు టామ్ హాలండ్ మొదటి

పేతురు పత్రిక యొక్క మూల సిద్ధాంతము "శ్రమలలో నిరీక్షణ" యని చెప్పెను. ఈ మొదటి పేతురు పత్రికలో పేతురు క్రైస్తవుని యొక్క స్వాస్థ్యమును మూల సిద్ధాంతముగ ఉపయోగించెను. 1 పేతురు 1:3-4 లో పేతురు ఈ విధంగా చెప్పుచున్నాడు : "మన ప్రభువగు యేసుక్రీస్తు తండ్రియైన దేవుడు స్తుతింపబడును గాక. మృతులలోనుండి యేసుక్రీస్తు తిరిగి లేచుట వలన జీవముతో కూడిన నిరీక్షణ మనకు కలుగునట్లు, అనగా అక్షయమైనదియు, నిర్మలమైనదియు, వాడబారనిదియునైన స్వాస్థ్యం మనకు కలుగునట్లు, ఆయన తన విశేష కనికరము చొప్పున మనలను మరల జన్మింపజేసెను".

**అక్షయమైనది**

పేతురు నిర్మలమైన స్వాస్థమును గూర్చి మనకు చెప్పుచున్నాడు. అనేకమంది ఈ మాటను "అక్షయమైనదిగా" తర్జుమా చేసారు. ఒక సంవత్సరము లోపులో ఒక మనుష్యుడు వ్యర్థముగా ఖర్చుచేయు ధనమునకు భిన్నమైన స్వాస్థ్యము మనకు క్రీస్తు ప్రభువునందున్నది. మన స్వాస్థ్యము తరిగి పోనట్టిది. మనము ఎల్లప్పుడూ మన తండ్రియైన దేవునితో నిత్య జీవమును అనుభవించగలము. ఒక సంవత్సరము, లేదా ఒక శతాబ్దము లేదా వెయ్యి సంవత్సరములు మనకు ఆ నిత్య జీవానందమును దేవుడు యిచ్చుటలేదు కాని, ఆయన యందు విశ్వాసముంచువారికి అక్షయమైన నిత్య జీవానందమును ఆయన అనుగ్రహించును.

లూకా 15వ అధ్యాయములో తప్పిపోయిన కుమారుడు తన స్వాస్థ్యమును పొందెను. అయితే అతడు తన ఆస్థిని దుర్వ్యాపారము వలన పాడుచేసెను (లూకా 15:13). ఎంతో కాలము గడువక మునుపే ఆ యౌవ్వనునికి యేమియు లేకపోయెను. ఈలోక సంబంధమైన ధనమును బట్టి కలిగే అశాశ్వతమైన ఆనందమును అనుభవించుటకు అతడు తన ధనమును నమ్ముకొనెను. దానికి భిన్నముగ ప్రభువైన యేసు ఈ విధముగ చెప్పుచున్నారు. భూమి మీద మీ కొరకు ధనమును కూర్చుకొనవద్దు; ఇచ్చట చిమ్మెటయు, తుప్పును తినివేయును. దొంగలు కన్నమువేసి దొంగిలెదరు పరలోకమందు మీ కొరకు ధనమును కూర్చుకొనుడి; అచ్చట చిమ్మెటయైనను, తుప్పైనను దాని తినివేయదు, దొంగలు కన్నమువేసి దొంగిలరు. నీ ధనము ఎక్కడ ఉండునో అక్కడనే నీ హృదయముండును (మత్తయి 6:19:21). అక్షయమైనట్టి స్వాస్థ్యమును సంపాదించుకొనునట్లు దేవుని బిడ్డలైన వారు పనిచేయవలెను.

**నిర్మలమైనది**

మన స్వాస్థ్యము నిర్మలమైనది అనగా మన స్వాస్థము ఏ లోవము లేనట్టి

పవిత్రమైనదని యర్థము. న్యాయస్థానములో బలమైన సాక్ష్యాధారములు లేని అంశము లను కొట్టి వేయుదురు. దేవుని యొక్క స్వాస్థ్యములో అట్టి బలహీనమైన మాట యేమియు ఉండదు; ఎందుకనగా ప్రతిమాటయు దైవావేశము వలన కలిగినట్టిది. దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజన కరమైయున్నది (2 తిమోతి 3:16,17). బైబిలు గ్రంధము మనుష్యుల ఉద్దేశములను బట్టి వ్రాయబడిన గ్రంథము కాదు. శాస్త్రయుక్తముగా వారి యిచ్చను బట్టి వ్రాసినది కూడ కాదు. ఒకడు తన ఊహను బట్టి చెప్పుట వలన లేఖనములో ఏ ప్రవచనమును పుట్టదని మొదట గ్రహించు కొనవలెను. ఏలయనగా ప్రవచనము యెప్పుడును మనుష్యుని యిచ్ఛని బట్టి కలుగలేదు గాని, మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింవబడినవారై దేవుని మూలముగ పలికిరి (2 పేతురు 1:20-21). బైబిలు గ్రంధము దేవుని చేత ప్రేరేపింప బడిన వారిచే వ్రాయబడిన గ్రంథము. యేసు ప్రభువు సాతానుతో ఈవిధంగా చెప్పుచున్నారు. "మనుష్యుడు రొట్టెవలన మాత్రము కాదు గాని, దేవుని నోటనుండి వచ్చు ప్రతి మాట వలన జీవించును" (మత్తయి 4:4). దేవుని యొక్క వాగ్దానములు ఆయన మాటలలో యున్నందున మనకు బలమైన ఆదరణ వాటిద్వారా కలుగుచున్నది. ఈవిధముగ దేవుడు తన సంకల్పము నిశ్చలమైనది ఆ వాగ్దానమునకు వారసులైన వారికి మరి నిశ్చయముగా కనువరచవలెనని ఉద్దేశించినవాడై, తాను అబద్ధమాడజాలని నిశ్చలమైన రెండు సంగతులను బట్టి, మన యెదుట ఉంచబడిన నిరీక్షణను చేపట్టుటకు శరణాగతులమైన మనకు బలమైన ధైర్యము కలుగునట్లు ప్రమాణము చేసి వాగ్దానమును ధృఢపరచెను (హెబ్రీ 6:17-18). మానవులు తమ స్వాస్థ్యము కొరకైన వీలునామాలో సరిగ వ్రాయబడని మాటలను బట్టి ఒకరినొకరు మోసము చేసికొందురు. దేవుని మాటలలో అట్టిది యుండదు. కనుక మనకు కలిగిన స్వాస్థ్యము నిర్మలమైనదని మనకు తెలియును (హెబ్రీ 13:8; 6:17-18; 7:16).

### వాడబారనిది

క్రీస్తునందు మనకు కలిగిన స్వాస్థ్యము యెన్నడును వాడబారనిది. ఆస్థిపట్టాలపై వ్రాయబడిన సిరాను ఒక్కసారి జ్ఞాపకము చేసికొందము కాలము గడిచేకొలది ఆ సిరావ్రాత పాడైపోవుచుండును. అప్పుడు అది తిరిగి వ్రాయవలసి వచ్చును. సమయము మానవులకు అనేకమైన

మార్పులను దెచ్చును. కాలము గడుచుచున్నకొలది అవిశ్వాసులైనవారు కొంత నిరీక్షణ కలిగి తమ పాపములను మరచిపోయినవారితో సహవాసము చేయుదురు. దేవునియందు నిరీక్షణ గలవారు తమ పాప జీవితమును మరచిపోవుదురు. ఇట్టివారందరు వ్యర్థమైన నిరీక్షణను కలిగియున్నవారు.

మానవులచే చేయబడిన వాగ్దానములు అనేకసార్లు నెరవేర్చబడవు. ఉదాహరణగ సొలోమోను మహారాజు విషయము. దేవుని ఆలయమును ప్రతిష్ఠించు సందర్భములో సొలొమోను రాజు దేవునికి తనయొక్క విశ్వాసమును, తన ప్రజల యొక్క విశ్వాసమును గూర్చి వాగ్దానము చేసెను (1 రాజులు 8:59-61). అయితే 1 రాజులు 11:1-2లో సొలోమోను రాజు దేవునికి చేసిన వాగ్దానమును గూర్చి తప్పిపోయెను; అందునుబట్టి రాజ్యము అతని చేతినుండి తీసివేయబడెను.

దేవుని వాగ్దానములు యెన్నటికిని మారవు. యాకోబు ఈ విధముగా వ్రాయుచున్నాడు; 'శ్రేష్టమైన ప్రతియీవియు, సంపూర్ణమైన ప్రతివరమును, పరసంబంధమైనదై జ్యోతిర్మయుడగు తండ్రియొద్ద నుండి వచ్చును. ఆయన యందు యే చంచలత్వమైనను, గమనాగమనముల వలన కలుగు ఏ ఛాయయైనను లేదు'' (యాకోబు 1:17). దేవునియందు యే చంచలత్వమైనను లేదు. ఆయన మానవుని వంటి వాడు కాదు. మానవులైతే కొంతకాలము కొన్ని విషయములలో మంచిగ యుండిన మరికొంత కాలము వారు చెడుగగ ప్రవర్తించుదురు. దేవుని విషయములో అట్లు యెన్నడును జరుగదు. ఆయన యెన్నడును మారనివాడు. ఏ చంచలత్వమైను, గమనాగమనముల వలన కలుగు ఏ ఛాయయైనను లేనటువంటివాడు. రెండువేల సంవత్సరముల క్రిందట యే వాగ్దానములు దేవుని ద్వారా చేయబడెనో, అదే వాగ్దానములు నేటికిని మనకున్నవి. ఒక మనుష్యుడు ఎండలో నిలువబడుట ద్వారా తన నీడను ప్రదర్శించగలడు; కొంచెము ప్రక్కకు తిరుగుట ద్వారా దానిని మార్చ గలడు. దేవుడు తాను చేసిన వాగ్దానముల విషయములో గాని, వాటిని నెరవేర్చుటకు ఆయన నియమించిన షరతుల విషయములోగాని యెట్టి మార్పును చేయ లేదు. "ఎన్నటికిని వాడబారని గులాబీ పూవులు గల దేశము'' అనే పాటవలె దేవుని యొక్క వాగ్దానములున్నవి. అవి ఎన్నటికిని మారవు.

పేతురు ఈ విధంగా చెప్పుచున్నాడు. మృతులలో నుండి యేసుక్రీస్తు తిరిగి లేచుట వలన జీవముతో కూడిన నిరీక్షణ మనకు కలుగునట్లు, అనగా అక్షయ

వైనదియు, నిర్మలవైనదియు, వాడబారనిదియునైన స్వాస్థ్యము మనకు కలుగునట్లు, ఆయన తన విశేష కనికరము చొప్పున మనలను మరల జన్మింపజేసెను (1 పేతురు 1:4). ఇది రెండు విషయములను మనకు తెలియపరచుచున్నది. మొదటిది దేవుని దృష్టిలో సమస్త కార్యములు సిద్ధపరచబడినవి. దేవునియందు విశ్వాసముగలవారికి అనగా ఆయన ఆజ్ఞలను విధేయతతో గైకొనువారికి ఆయన అనుగ్రహించు స్వాస్థ్యము నిశ్చయమైనది. రెండవదిగ ఆయన మనకొరకు సిద్ధపరచిన స్వాస్థ్యము యింకను మన కనుగ్రహింపబడలేదు. మనము యిదివరకే ఆ స్వాస్థ్యమును పొందియుండిన్నట్లయిన దేవుడు మనకొరకు ఎందుకు స్వాస్థ్యమును సిద్ధపరచవలసి వచ్చును ? ఆ సాస్థ్యమును యింకను మనము పొందలేదని పౌలు తెలియపరచుచున్నాడు (ఫిలిప్పీ 3:10-13).

**సిద్ధపరచబడినది**

మన స్వాస్థ్యము సిద్ధపరచబడియున్నదని పేతురు చెప్పుచున్నాడు గదా (1 పేతురు 1:4). మనస్వాస్థ్యమును దేవుడు కాపాడుచున్నాడు. ఈ భూమి మీద మనము నమ్మకముతో, విశ్వాసముతో, విధేయతతో ఆయన ఆజ్ఞలను, కట్టడలను గైకొనుచు మన పనులను విజయవంతముగ నిర్వర్తించి ముగించినచో మనకొరకు సిద్ధపరచబడిన, కాపు చేయబడుచుండిన ఆ స్వాస్థ్యమును మనము పొందగలము.

స్వాస్థ్యమును పొందుటలో యెట్టి సందేహమును లేదు. పరలోకమందు మీ కొరకు స్వాస్థ్యము సిద్ధపరచబడియున్నదని పేతురు చెప్పుచున్నారు. "మీకొరకు"అని చెప్పుటలో దేవుడు తన వ్రేలిని నీవైపు చూపించుచూ నా బిడ్డా! ఆ స్వాస్థ్యము నీదే, నీ కొరకే అని చెప్పుచున్నట్లున్నది.

ఎవరైతే మారుమనస్సు పొంది తమ విశ్వాసమును ఒప్పుకొని పాపక్షమాపణ నిమిత్తము యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొంది, విశ్వాసముతో ఆయనను అంగీకరించి, సేవించెదరో అట్టి వారందరి కొరకు పరలోకములో ఆయన స్వాస్థ్యము సిద్ధపరచియుంచారు. మరణము వరకు నమ్మకముగా యుండుము. నేను నీకు జీవకిరీటమిచ్చెదను (ప్రకటన 2:10). మరణము వరకు విధేయతతో, విశ్వాసముతో ఆయనను వెంబడించేవారికి ఆ స్వాస్థ్యము అనుగ్రహింపబడును. తండ్రియైన దేవుని నుండి ఆ స్వాస్థ్యమును పొందేవారి వరుసలో నీ వుంటివా ? దానిని పొందుటకు దేవుడు తగిన యేర్పాట్లన్నియు చేసియున్నాడు. ఆయన ఆజ్ఞలను గైకొనుటద్వారా నీవు ఆ స్వాస్థ్యమును సంపాదించుకొన ప్రయత్నించుము.

**- జాన్ హెన్సన్**

# మానవ జాతికి దేవుని ఆత్మీయాశీర్వాదములు

## God's Spiritual Blessings to Mankind


*- Don L. Norwood*

**దా.కీర్తన 23**

బైబిలులో 23వ దావీదు కీర్తన దేవునికిని ఆయన బిడ్డలకును మధ్యనున్న సంబంధమును చక్కగా వివరించుచున్నది. దానిని జాగ్రత్తగా చదువుదము :

**యెహోవా నా కాపరి నాకు లేమి కలుగదు** : క్రైస్తవునికి క్రీస్తు ప్రభువైయున్నాడు (రోమా 10:8-10; అపొకా. 2:36). ఆయన క్రైస్తవుని ఆత్మ యొక్క ప్రధాన కాపరియైయున్నాడు. (1 పేతురు 2:25). నాకు లేమి కలుగదు అనే మాటలలో ఆయన ఆత్మీయ బిడ్డలకు ఆత్మీయముగాను, భౌతికముగాను కూడ ఏలోటు యుండదు అను భావమున్నది (మత్త 6:24-33; 1 తిమో 6:6-12).

**పచ్చిక గల చోట్లను ఆయన నన్ను పరుండ జేయుచున్నాడు** : గొర్రెల కాపరికి, గొర్రెలకు సంబంధించిన మాటలను వినియోగించుటలో, యేసుక్రీస్తును మనం వెంబడిస్తు ఆన చిత్తమును జరిగించిన యెడల మన ఆత్మలకు విశ్రాంతి, నెమ్మది దొరకును అని తెలియజేయుచున్నాడు. ఈ లోకంలో అంతా శ్రమయే. నిజమైన విశ్రాంతి దేవుని యొద్ద లభించును.



**శాంతికరమైన జలముల యొద్దకు నన్ను నడిపించుచున్నాడు** : దీనిని బట్టి దేవుడు మనలను క్షేమంగా భద్రముగా ఈ లోకమునుండి వరలోకమునకు నడిపించునని తెలియనగును (ఫిలిప్పీ 4:4; గలతీ 5:22-23).

**తన నామమును బట్టి నీతిమార్గములో నన్ను నడిపించుచున్నాడు** : ఒకడు క్రొత్తగా జన్మించిన తరువాత (బాప్తిస్మము పొందిన తరువాత) అతడు క్రీస్తు యొక్క బోధను నేర్చుకోవాలి. దానిని బట్టి నడుచుకోవాలి. మరణ పర్యంతము నమ్మకముగా యుండాలి (మత్త 28:18-20; 2 పేతురు 1:1-4; 2 తిమో 3:16-17).

**గాఢాంధకారపు లోయలో నేను సంచరించినను ఏ అపాయమునకు భయపడను. నీవు నాకు తోడైయుందువు. నీ దుడ్డు కర్రయు నీ దండమును నన్ను ఆదరించును** : భౌతిక మరణం అందరికి సంభవిస్తాది (హెబ్రీ 9:27; రోమా 5:12). నమ్మకమైన క్రైస్తవుడు దేవుని వాగ్దానములను బట్టి మరణాన్ని ప్రశాంత నిశ్చయతతో ఎదుర్కొంటాడు (1 థెస్స 4:13-18; ప్రక 14:13). కాపరి యొక్క దుడ్డుకర్ర, దండములు తప్పిపోవుచున్న గొర్రెలను సరియైన మార్గములో నడిపించుటకుపయోగపడును. మరణము యొక్క భావాన్ని గ్రహించుకొని దానికొరకు సిద్ధపడుటకు ఈ మాటలు అలంకార రీతిగ చెప్పబడినవి.

**నా శత్రువులు యెదుట నీవు నాకు భోజనము సిద్ధపరచుదువు** : సిద్ధపరచబడిన భోజనపు బల్ల ప్రభువు తన ప్రజలతో కలిగి యుండు ఆత్మీయ సహవాసము సూచించుచున్నది (1 కొరింథీ 11:23-30; యోహాను 6:48-58; 1 కొరింథీ 10:16-17). వారి యొక్క ప్రతి అవుసరమును తీర్చుటకు ఆయన సమర్ధుడు.

**నూనెతో నా తల అంటియున్నావు** : యిది దేవుని కృపాకటాక్షములకు గురుతు. మనం ఆత్మీయముగా, శారీరకముగా బలహీనులమైయున్నప్పుడు ఆయన మనలను గూర్చి చింతించుచున్నాడు (యాకోబు 5:13-15; లూకా 10:34; యెష 1:6).

**నా గిన్నె నిండి పొర్లుచున్నది** : దేవుని బిడ్డకు కావలసినంత కంటే సమృద్ధియైన ఆశీర్వాదములు లభించును (యోహాను 10:10).

**నేను బ్రదుకు దినములన్నియు కృపాక్షేమములే నా వెంట వచ్చును** : "భక్తిహీనులకు అనేక వేదనలు కలుగుచున్నవి. యెహోవా యందు నమ్మిక యుంచు వారిని కృప ఆవరించుచున్నది" (కీర్తన 32:10).

**చిరకాలము యెహోవా మందిరములో నేను నివాసము చేసెదను** : ఈ లోకంలో జీవించుచుండగా, క్రైస్తవుడు దేవుని ఆత్మీయ కుటుంబ సభ్యుడు (1 తిమో 3:15; 1 పేతురు 2:5, 9, 10). పరలోకములో క్రైస్తవుని కొరకొక నిత్య నివాసము కనిపెట్టుచుయుంటాది (యోహా 14:26; 1 పేతురు 1:4-5).

**- డాన్ నార్వుడ్**

# అయ్యో పాపం, మోషే!

## Poor Moses !

*- Dalton Key*

మోషే, లక్షలాది ప్రజలకు సాహస వీరుడు, తన ప్రజలను ఐగుప్తు బానిసత్వము నుండి విడిపించుటకు దేవునిచే ఏర్పాటు చేయబడిన నాయకుడు. ధర్మశాస్త్రమునను గ్రహించినవాడు; అయినను అతడు తిరస్కారమును, వేదనలను సహించినవాడు. ఐగుప్తు దేశములో అతని శ్రమలారంభమాయెను. అతడు బ్రదికిన 120 సంవత్సరములు అవి అతని వెంబడించెను.

ఫరో యొద్దనుండి ఇశ్రాయేలీయులను అతడు గొప్ప విజయవంతముగా విడిపించెను; గాని అమాలేకీయులు వారిని ఎదుర్కొనిరి. త్వరలోనే ఏదోమీయులు, మోయాబీయులు, అమ్మోనీయులు, అమోరీయులు, మిద్యానీయులు అందరు ఏకమై కానాను పోవు ఇశ్రాయేలీయులను యుద్ధములో ఎదుర్కొనమొదలిడిరి.

అతని యొక్క స్వంత ప్రజలే అతనికేమీ సహాయకులు కారు. దేవునిచే ఏర్పాటు చేసికొనబడిన ఈ జనాంగము అద్భుతము వెంబడి మరొక అద్భుతమును అనుభవించినను, ఇంకా సణుగుల రొంపులో కంపు కొడుతూనే యుండిరి. వారు దేవునికిని, ఆయన సేవకుడగు మోషేకును వ్యతిరేకముగా సణుగుకొనిరి. ఐగుప్తును వదలక ముందే వారి సణుగులు మొదలిడెను. కానాను, కనుదృష్టికి సమీపముగా నున్నంతవరకు వారు సణుగుచునే యుండిరి. అంతేకాదు, దాతాను కోరహు, అబీరాము అనువారు అతని పడద్రోయ ప్రయత్నించిరి. పాప అరణ్యమగు మారా, రెఫీదీము, తాబోరు, కహారోతు, మెరీబా, కాదేషులలో ఇశ్రాయేలీయులు మోషేకును దేవునికిని వ్యతిరేకముగా సణుగుట గాని మోషేకు పడద్రోయాలని గాని ప్రయత్నించుట మనం చూడగలము. ఒక సందర్భములో ప్రజలందరు మోషేను రాళ్లురువ్వి చంపుటకు సిద్ధపడ్డారు కూడాను!

అంతేకాదు, అతడేర్పరచుకొనిన నాయకులు నమ్మదగినవారు కారు. సహాయకులుగా యుండుటకంటే వారే అభ్యంతర కారకులు. సీనాయి కొండపై మోషే దేవుని నుండి ధర్మశాస్త్రము నందుకొనుచుండగా, కొండ దిగువను అహరోను ఒక బంగారు దూడను చేయించాడు ! హజేరోతు దగ్గర అహరోను మిరియాములు దేవుడు మోషేకనుగ్రహించిన అధికారమును

ధిక్కరింప బూనుకొన్నారు. కానాను దేశమును వేగు చూచుటకు పంపబడిన 12 మందిలో పదిమంది కానానులో ప్రవేశించుటకు నిరాకరించునట్లు ప్రజలను రెచ్చగొట్టారు. నిజంగా మోషే ఎదుర్కొనిన శ్రమలెన్నో !

అయినను, ఇంత భయంకర సణుగులు, తిరుగుబాటు, హేళనల నుండి మోషే శ్రేష్ఠుడుగా బయలుపరచబడ్డాడు. "మోషే, భూమి మీద నున్నవారందరిలో మిక్కిలి సాత్వికుడు'' అని పరిశుద్ధాత్మడు అతని గూర్చి సాక్ష్యమిచ్చెను (సంఖ్యా 12:3). అతడు సాత్వికుడే గాని బలహీనుడు కాదు. ప్రతికూల సమయంలో అతడు సాత్వికముతో స్థిరముగా నిలబడెను. అతని జీవితం అనేక శతాబ్దముల తర్వాత పౌలు వ్రాసిన మాటలు యదార్ధతను నిరూపించు చున్నది. "శ్రమ ఓర్పును, ఓర్పు పరీక్షను, పరీక్ష నిరీక్షణను కలుగజేయునని యెరిగి శ్రమల యందు అతిశయపడుదము'' (రోమా 5:3-4).

నీవు ఎన్నడైనా నీశ్రమలను గూర్చి సణుగుకొనుచున్నప్పుడు, అయ్యోపాపం, మోషేను గుర్తు చేసుకో ! అతని శ్రమలవలన అతడు శ్రేష్టుడయ్యాడు, బలిష్టుడయ్యాడు. అదే నీకు సంభవింపవచ్చు !!

- డాల్టన్ కీ



# ఏహూదు, ఇశ్రాయేలు రెండవ న్యాయాధిపతి

## Ehud, Israel's Second Judge

*- Charles Box*



ఏహూదు ఎడమచేతిపనివాడు, బెన్యామీనీయుడు. అతడు మోయాబు రాజైన ఎగ్లోను చేతినుండి ఇశ్రాయేలీయులను విడిపించగా ఇశ్రాయేలులో ఎనుబది సంవత్సరములు నెమ్మదియుండెను (న్యాయాధిపతులు 3:12-30).

న్యాయాధిపతులలో ప్రతివాని కథనము ఇశ్రాయేలీయులు చేసిన పాపము చుట్టుకనబడును. ఇశ్రాయేలీ యులు పాపము చేయగా వారిని శ్రమపెట్టు టకు దేవుడు ఒక నిరంకుశుని చేతికి వారి నప్పగించేవాడు. "ఇశ్రాయేలీయులు మరల యెహోవా దృష్టికి దోషులైరి గనుక వారు యెహోవా దృష్టికి దోషులైనందున యెహోవా ఇశ్రాయేలీయులతో యుద్ధము చేయుటకు మోయాబు రాజైన ఎగ్లోనును బలపరచెను. అతడు అమ్మోరీయులను, అమాలేకీయులను సమకూర్చుకొనిపోయి ఇశ్రాయేలీయులను ఓడగొట్టి ఖర్జూర చెట్ల పట్టణమును స్వాధీనపరచుకొనెను. ఇశ్రాయేలీయులు పదునెనిమిది సంవత్సరములు మోయాబు రాజునకు దాసులైరి" (న్యాయా 3:12-14). ఇశ్రాయేలీయులకు దేవుడిచ్చిన తీర్పు వారు మారు మనస్సు పొందునట్లు అనుగ్రహించ

బడెను. వారి నుండి మనం నేర్చుకొనదగిన పాఠములు :

1. దేవుడు తన ప్రజల పాపములను శిక్షించును (3:12-14).

2. ఒకడు దేవుని శక్తిని బట్టి సంపాదించుకొనిన దానిని తన స్వంత పాపముల వలన కోల్పోవును (13వ)

3. ఇశ్రాయేలీయులు ముందు ఎనిమిది సంవత్సరములు కూషన్రిషాతాయీమునకు దాసులుగా నుండిరి (3:8). ఈ రెండవసారి వారు 18 సంవత్సరములు దాసులుగానుండిరి (14వ). గుణపాఠము నేర్చుకొనకపోతే చెల్లించవలసిన మూల్యము మరి ఎక్కువగును.

4. ఇశ్రాయేలీయులు దేవునికి మొర్రపెట్టగా ఏహూదను రక్షకుని దేవుడు వారికొరకు నియమించెను (15వ). ప్రార్ధనలలో శక్తియున్నది. ఆయన కృపా బాహుళ్యమును బట్టి దేవుడు తన ప్రజలకు సహాయం చేయును.

5. ఆ కాలమందు ఇశ్రాయేలు గోత్రములన్నిటిలో బలహీనమైనది బెన్యామీను గోత్రము. ఏహూదు బెన్యామీను గోత్రీకుడు, ఎడమ చేతి వాటము గలవాడు. గాని బలహీనతలలో దేవుడు బలమునను గ్రహించ సమర్ధుడు (1 కొరింధీ 12:24)

6. "నీతో చెప్పవలసిన దేవుని మాట ఒకటి యున్నదని" చెప్పి ఏహూదు ఎగ్లోనును అంతమొందించెను. బైబిలు దేవుని వర్తమానమును మనకందించు చున్నది. దానితో అపవాదిని మనం అంతమొదించగలము.

7. ఇశ్రాయేలీయుల శత్రువులపై సంపూర్ణ విజయము పొందులాగున ఏహూదు వారిని నడిపించెను (27-29వ). దేవుని చిత్తమునకు మనం పరిపూర్ణ విధేయత చూపితే ఆయన హర్షించును.

8. ఇశ్రాయేలీయులు అతని వెంబడించాలని ఏహూదు వారిని హెచ్చరించెను (28 వ). మంచి నాయకత్వానికి బదులు ఇంకోటి లేదు.

9. తదుపరి ఇశ్రాయేలీయులు 80 సంవత్సరముల మట్టుకు నెమ్మది పొందిరి (30వ). దేవునికి లోబడు వారు నిత్య విశ్రాంతి ననుభవిస్తారు.


ఏ హూదును మిగతా న్యాయాధిపతులును దేవునికి నమ్మకమైన పరిచర్య చేయాలని మనకు బోధిస్తుయున్నారు. సువార్తకు లోబడి నమ్మకముగా యుండుము (అపో.కా. 2:36-41; 1 కొరి 15:58). నీవు మరణ పర్యంతము నమ్మకముగా యుండాలని దేవుడు కోరుచున్నారు!

- చార్ల్స్ బాక్స్

# పేతురు యొక్క బలహీనతలు

## (Peter's Imperfections)

*- O.P. Baird*



మనందరివలె పేతురు కూడ మానవుడే. అతనికి కూడ బలహీనతలున్నాయి. గాని యేసుక్రీస్తు దేవుని కుమారుడని అతడు బలంగా నమ్మాడు. అందువలన యేసు అతని బలహీనతలను మెరుగుపరచి బలపర్చారు. గనుక మనము కూడ పేతురు వలె యుండి దేవుని వాక్యమును పాటిస్తే క్రీస్తు మనకు తప్పక సహాయము చేయును. పేతురు యొక్క బలహీనతలనుండి మనం కొన్ని పాఠాలను నేర్చుకోవచ్చును.

### పేతురు యేసును గద్దించుట

ఒక సందర్భములో పేతురు నిజంగా యేసును గద్దించాడు. ఆ సందర్భము మత్తయి 16:21-23లో యున్నది. యేసు యెరూషలేమునకు వెళ్లి పెద్దల చేతను ప్రధాన యాజకుల చేతను శాస్త్రుల చేతను అనేక హింసలు పొంది చంపబడి, మూడవ దినమున లేచునని తెలియజేయు మొదలుపెట్టగా "పేతురు ఆయన చేయి పట్టుకొని ప్రభువా, అది నీకు దూరమగును గాక, అది నీకెన్నడును కలుగదని ఆయనను గద్దింపసాగెను". అయితే ఆయన పేతురు వైపు తిరిగి సాతానా నా వెనుకకు పొమ్ము; నీవు నాకు అభ్యంతరకారణమైయున్నావు; నీవు మనుష్యుల సంగతులనే తలంచుచున్నావు గాని దేవుని సంగతులను తలంపక యున్నావని పేతురుతో చెప్పెను".

అరణ్యములో యేసును శోధిస్తు, వానికి యేసు మ్రొక్కితే ఈలోక రాజ్యములన్నీ ఆయనకిస్తానని అపవాది చెప్పాడు.

యేసుయొక్క కర్తవ్యము నుండి అపవాది ఆయనను పేతురు ద్వారా మళ్లించ యత్నించుచున్నాడని ఆయన గ్రహించారు. ఆ సమయంలో యేసు ఇశ్రాయేలు దేశమునకు రాజవుతారని పేతురు, మిగతా శిష్యులు తలంచారు. ఏది శ్రేష్టమో యేసుకంటే పేతురుకే ఎక్కువ తెలుసని అతడనుకొన్నాడు. గాని ఇంతకుముందు అతడు చేసిన ఒప్పుకోలులోని విశ్వాసము ఈ మాటలలో మనకు కన్పించదు.

దేవుడు తన గ్రంథములో బయలు పరచిన సూత్రములు, బోధలు తెలిసికొన కుండా తమయొక్క ఆలోచనలే రైటు అని ప్రజలు చాల సులువుగా అనుకొంటారు. ఈ లోకస్థుల వలె మనం ఆలోచించ కూడదు గాని క్రీస్తు యొక్క మనస్సు కలిగియుండాలి. "ఆత్మానుసారమైన మనస్సు జీవమును సమాధానమునై యున్నది. ఏలయనగా శరీరానుసారమైన మనస్సు దేవునికి విరోధమైయున్నది" (రోమా 8:6-7).

## రూపాంతరము యొద్ద పేతురు

పేతురు యాకోబు యోహానులను యేసు ఒక కొండ మీదికి తీసికొని వెళ్లెను. ప్రార్థించుచుండగా అక్కడ ఆయన రూపాంతము పొందెను. ఆయన ముఖము సూర్యునివలె ప్రకాశించెను. ఇదిగో మోషేయు ఏలియాయు వారికి కనబడి ఆయనతో మాటలాడు చుండిరి (మత్త 17:1-3). ఆయనకు త్వరలో సంభవింప బోవు మరణమును గూర్చి వారు మాట లాడుచుండిరి. ఆయన శత్రువులు గాక ఆయన నెరవేర్చబోవు నిర్ణయమును గూర్చి వారు మాటలాడుచుండిరి (లూకా 9:31). ఆయన ప్రజలను తమ పాపముల నుండి రక్షించుటకు వచ్చెను గనుక ఆయన మరణమును గూర్చి అట్లు చెప్పబడెను. ఆయన తన్ను తాను బలిగా అర్పించుకొనెనే గాని కాలము పూర్తయ్యేవరకు ఆయన శత్రువులు ఆయనను చంపలేదు. మరొక సందర్భములో ఆయన ఇట్లు చెప్పెను : "నేను మరల దాని తీసికొనునట్లు నా ప్రాణము పెట్టుచున్నాను; ఇందువలననే నా తండ్రి నన్ను ప్రేమించుచున్నాడు. ఎవడును నా ప్రాణము తీసికొనడు; నా అంతట నేనే దాని పెట్టుచున్నాను; దాని పెట్టుటకు నాకు అధికారము కలదు, దాని తిరిగి తీసికొనుటకును నాకు అధికారము కలదు; నా తండ్రి వలన ఈ ఆజ్ఞ పొందితిననెను" (యోహాను 10:17-18).

యేసు రూపాంతరము పొంది మోషే ఏలియాలతో మాట్లాడుట ఆ శిష్యులు చూచిరి. "అప్పుడు పేతురు - ప్రభువా మన మిక్కడ ఉండుట మంచిది; నీకిష్టమైతే ఇక్కడ నీకు ఒకటియు మోషేకు ఒకటియు ఏలియాకు ఒకటియు మూడు పర్ణశాలలు కట్టుదునని యేసుతో చెప్పెను. అతడు



ఇంకను మాటలాడుచుండగా ఇదిగో ప్రకాశమానమైన యొక మేఘము వారిని కమ్ముకొనెను; ఇదిగో ఈయన నా ప్రియ కుమారుడు, ఈయన యందు నేనానందించుచున్నాను. ఈయన మాట వినుడని యొక శబ్దము ఆ మేఘములో నుండి పుట్టెను" (మత్త 17:4-5). మేఘము తొలగిపోయినప్పుడు యేసు తప్ప మరి ఎవరును వారికి కనబడలేదు (8వ).

ఆ కొండపై ఆ ముగ్గురు శిష్యులు చూచిన దానిని బట్టి మోషే ఏలియాలు క్రీస్తు వైపు మార్గమును సూచించుచున్నారని తెలిసికొనగలము. ఇప్పుడు మనుష్యులు మోషే ఏలియాలను (పాతనిబంధనను) గాక, యేసుక్రీస్తు మాటలను వినవలెను. యేసు యొక్క మాటలు క్రొత్త నిబంధనలో మనకీయబడెను. ఈ సత్యమును హెబ్రీ పత్రిక ఈలాగు చెప్పుచున్నది. "పూర్వ కాలమందు నానా సమయములలోను, నానా విధములుగాను ప్రవక్తల ద్వారా మన పితులతో మాటలాడిన దేవుడు ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను. ఆయన ఆ కుమారుని సమస్తమునకు వారసునిగా నియమించెను. ఆయన ద్వారా ప్రపంచము లను నిర్మించెను" (హెబ్రీ 1:1,2). మోషే ఏలియాలను గూర్చి పేతురు పలికినప్పుడు అతనికి ఈ సత్యము గ్రహింపు కాలేదు. గాని ప్రభువా నీకిష్టమయితే అని పలికి పేతురు యేసు చిత్తమునకు తన్ను తాను అప్పగించుకొనిన సంగతి గమనించుము.

- ఓ.పి. బైర్డ్

# లోతు యొక్క పతనము

## Lot's Fall

*Kelton*



లోతు యొక్క పతనమును బైబిలు స్పష్టముగ సూచించుచున్నది. లోతు తన కన్నులెత్తి యోర్దాను ప్రాంతమంతటిని చూచెను (ఆది కా. 13:10). అతని కొరకు యోర్దాను ప్రాంతమంతటిని యేర్పరచు కొనెను (11వ) ఆత్మీయ సహవాసములో

అబ్రహామునుండి వేరైపోయెను (11వ). ఆ మైదానమందున్న పట్టణముల ప్రదేశము లలో అతడు కాపురముండెను (12వ). సొదొమ దగ్గర తన గుడారము వేసికొనెను (12వ) సొదొమలో అతడు నివసించెను (ఆదికా. 14:12). సొదొమ గవిని యొద్ద అతడు కూర్చుండియుండెను. (19:1). ఇది లోతు యొక్క ప్రాముఖ్యతను తెలుపుచున్నది.

లోతు సొదొమ పెద్దలలో ఒకడుగా ఎంచబడెను. అతని కుమార్తెలు ఆ దేశస్థులైన సొదొమీయులను వివాహమాడిరి. ప్రారంభములో అతడు ఒక పెద్ద మనుష్యునివలె ఎంచబడి చివరకు ఆ దుర్మార్గమైన పట్టణమునకు అధిపతిగా ఆయెను. లోతు నీతిగల వ్యక్తి అని బైబిలు చెప్పుచున్నది. "దుర్మార్గుల కామవికార యుక్తమైన నడవడిచేత బహు బాధపడిన నీతిమంతుడగు లోతును తప్పించెను. ఆ నీతిమంతుడు వారి మధ్యను కాపురముండి తాను చూచిన వాటిని బట్టియు వినినవాటిని బట్టియు, వారి అక్రమమైన క్రియల విషయములో దినదినము నీతిగల తన మనస్సును నొప్పించుకొనుచు వచ్చెను" (2 పేతురు 2:7-8). కాని అతడు యిహలోక సంబంధమన దురాశలకు లోనయ్యెను.

పాపము యేవిధముగ ఒక్కొక్క మెట్టు క్రిందికి దిగజారిపోవునట్లు చేయగలదో కీర్తనల గ్రంధకర్త చక్కగ తెలియజేయుచున్నాడు. "దుష్టుల ఆలోచన చొప్పున నడువక, పాపుల మార్గమున నిలువక, అపహాసకులు కూర్చుండు చోటును కూర్చుండక" (కీర్తనలు 1:1). ఇచ్చట నడువక, నిలువక, కూర్చుండకయును ఈ మూడు అంశములను గమనించుదము. మొదటిగా అది దుష్టుల ఆలోచన, తరువాత అది పాపుల మార్గము, ఆఖరిగ అది అపహాసకులు కూర్చుండు స్థలము. ఇది పతనమునకు లేక నాశనమునకు మార్గము. ఈ కీర్తన గ్రంధకర్త ఈ మార్గము గుండా వెళ్ళనివాడు ధన్యుడని చెప్పుచున్నాడు. నాశనమునకు పోవు మార్గమునుండి తప్పించబడిన క్రైస్తవుడు యెహోవా కట్టడల యందు ఆనందించును. ఆ కట్టడలను గూర్చి దివారాత్రము ధ్యానించుచుండును. అతడు నీటి కాలువ యోరను నాటబడిన చెట్టువలె యుండి ఆకు వాడక తన కాలమందు ఫలమిచ్చు చుండును. అతడు చేయునదంతయు సఫలమగును (2-3వ). కీర్తనలు 1:1 లోతు యొక్క పతనమునకు గల మార్గమును సూచించుచున్నది. 2, 3 వాక్యములు క్రైస్తవులమైన మనము ఏర్పరచుకొనవలసిన మార్గమును తెలియబరచుచున్నది. నీవు ఏ మార్గమును ఎంచుకొనుచున్నావు ?

- టామ్ కెల్టన్

# దేవుని మౌనము

## The Silence of God

*- A.W. Dicus*

"ఇట్టి పనులు నీవు చేసినను నేను మౌనినై యుంటిని" కీర్తన 50:4

దేవుని వాక్యమును గూర్చి ఆయన ఆజ్ఞలను గూర్చి అనేక గ్రంధములు లిఖించ బడ్డాయి. అసంఖ్యాకమైన ప్రసంగములు చేయబడ్డాయి. అయితే గందరగోళముతో నిండిన నేటి క్రైస్తవ యుగంలో దేవుని మౌనమును గూర్చి అందరు మౌనము వహించారు !

దేవుడు మాట్లాడితే అధికారముతోను శక్తితోను మాట్లాడును. ఆయన వాక్కును బట్టి నేడున్న సంగతులన్నియు ఉనికి కలిగియున్నాయి. గ్రహాలు వాటి చక్ర వలయాలలో తిరుగులాడుచున్నాయి. మానవుడు జీవించు ఆత్మ అయ్యాడు. మండుచున్న పొద సందర్భములోను, ఎర్రసముద్రము పాయలుగా చేయబడి నప్పుడును, కొట్టబడిన బండలోనుండి నీళ్లు పొంగిపారినప్పుడును యెహోషువా యుద్ధ సమయంలో సూర్యుడు స్థంభించినప్పుడును ప్రకృతి సూత్రాలు స్థంభింపచేయబడ్డాయి. దేవుడు పలుకగా ఆవిర్భవించిన ప్రకృతి సూత్రాలు మరల ఆయన మాటకే స్థంభించుట ఆశ్చర్యము. ఆయన వాక్కు యొక్క శక్తి అట్టిది. దానివలననే జీవముద్భవించెను. దానివలననే జీవము అంతమగును. అదే వేగముతో మృతులు తిరిగి లేతురని, రెప్పపాటులో దేవుని వాక్ శబ్దముతో నిత్యత్వము ఆవిర్భవింపబడునని మనకు నిశ్చయత ఈయబడింది. అయితే మానవులు దేవునికిని ఆయన ప్రత్యక్షతకును భయపడుదురుగాని ఆయన ఆజ్ఞలకు కాదు. దేవుడు మాట్లాడితే మానవుడు భయకంపితుడవవలసినదే. దేవుడు ఆజ్ఞల కొరకు ఇశ్రాయేలీయులు కనిపెడుతు, ఆయన ప్రత్యక్షతకు భయపడి అవి పరోక్షముగా మోషే ద్వారా అందజేయబడాలని కోరారు (నిర్గమ 20:19). "అందుకు మోషే, భయపడకుడి; దేవుడు మిమ్మును పరీక్షించుటకును, మీరు పాపము చేయకుండునట్లు ఆయన భయము మీకు కలుగుటకును దేవుడు వేంచేసెనని ప్రజలతో చెప్పెను".

ఆయన ప్రత్యక్షతలమధ్య ఏర్పడిన కాలవ్యవధిలో మానవులు తిరుగుబాటు దార్లు, జగడగొండ్లు, కృతఘ్నులు,

నిర్లక్ష్యవంతులగుదురుగాని ఆయన సన్నిధిలో యున్నప్పుడు కాదు.

దేవుడు మౌనియైయున్న కాలములో మానవులు దేవుని మాటలను ఆజ్ఞలను ప్రశ్నించడం, అవిధేయచూపడం జరుగును గాని ఆయన నేరుగా పలుకుచున్నప్పుడు కాదు. దేవుడు కృపగల దేవుడు గనుక మానవుడు మారు మనస్సు పొందునట్లు ఆయన మౌనియైయున్నాడు.

కీర్తనకారుడు తీర్పరివలె దేవుని చిత్రీకరించుచున్నాడు. "ఆయన తన ప్రజలకు న్యాయము తీర్చుటకై బల్యర్పణ చేత నాతో నిబంధన చేసికొనిన నా భక్తులను నా యొద్దకు సమకూర్చుడని మీది ఆకాశమును భూమిని పిలుచు చున్నాడు. దేవుడు తానే న్యాయకర్తయైయున్నాడు. ఆకాశము ఆయన నీతిని తెలియు జేయుచున్నది" (కీర్తన 50:4-6).

మరల 1, 2, 3 వచనాలలో "దేవాది దేవుడైన యెహోవా ఆజ్ఞ ఇచ్చుచున్నాడు. తూర్పు దిక్కు మొదలుకొని పడమటి దిక్కువరకు భూ నివాసులను రమ్మని ఆయన పిలుచుచున్నాడు. పరిపూర్ణ సౌందర్యము గల సీయోనులోనుండి దేవుడు ప్రకాశించుచున్నాడు. మన దేవుడు వేంచేయుచున్నాడు. ఆయన మౌనముగా నుండడు. ఆయన ముందర అగ్ని మండుచున్నది" అని వ్రాసాడు.

ఈ రీతిగా ప్రవక్త ఒక న్యాయ స్థానమును సమకూర్చాడు. న్యాయాధిపతిని పరిచయడం చేసాడు, సాక్షులను సమర్పిం చాడు, జవాబుదారులెవరో తెలియజేసాడు. న్యాయాధిపతిని ఆయన సింహాసనము మీద కూర్చుండబెట్టి దోషాన్ని ఆరోపించాడు. అప్పుడు దీర్ఘకాల మౌనము విరమించ బడ్డాది. ఆ మౌనమే ఇప్పుడు విధేయులైన ప్రతి వారి హృదయంలో చొచ్చుకొని యున్నది. ఆ మౌనమే అవిధేయులైన దుర్మార్గుల హృదయాలను కంపింపజేయు చున్నది. ఇద్కెడ జరుగును ? "సీయోను లో". ముద్దాయిలెవరు ? "హెబెలు యొక్క అర్పణ మొదలుకొని ఆయనతో నిబంధన చేసికొనినవారు". నేనొక్కడనే ఆరాధన మూర్తిని. పరిపూర్ణ విధేయతను కోరు "నేను దేవుడను, నీ దేవుడను !". "నేను నీ మీద సాక్ష్యము పలికెదను". నీవు మాట్లాడ నక్కరలేదు, తిరిగి వాదించనవుసరం లేదు.

దేవుడు మాట్లాడక మౌనముగాయున్న దీర్ఘకాలవ్యవధిలో మానవులు తమ విశ్వాస జ్వాలలు ఆరిపోవునట్లు చేసుకొన్నారు. తమ మతములు భ్రష్టుపట్టినట్లు చేసికొన్నారు. వారు పైకి భక్తి గలవారై యుండి దాని శక్తిని ఆశ్రయించలేకపోయారు. అట్టి కాలములలో మానవులు దేవుని మరిచారు. గొప్ప వేదాంత పరిజ్ఞానమును బట్టి మానవుడు బైబిలును పరిశోధించాడు. దానిని గ్రహించుకొని దేవుని ఆజ్ఞలను బోధింపయత్నించాడు.

గాని దేవుడు మౌనియై యున్న కాలమును గూర్చి ఆలోచించడం మరచిపోవడం విచారం. దేవుని మౌనముపై మానవుని ఆత్మ యొక్క నిత్యగమ్యం ఆధారపడియున్నది.

**1. దేవుడు మౌనముగా యుండుటలో ఆయన అనంత జ్ఞానము ఆయన దైవత్వము నిశ్చయముగా వ్యక్తమగుచున్నది**

దేవుడు పలుకగా ప్రపంచములు కలిగెను. ప్రకృతి సూత్రములు అమలులోనికి వచ్చెను. భౌతిక సంగతులు సృష్టింపబడెను. అటు తరువాత ప్రకృతిలో దేవుని స్వరము నిశ్శబ్ధమాయెను. ఆనాటి నుండి నేటివరకు ప్రకృతి సూత్రములు మార్పు లేకుండా స్థిరపరచబడెను. మానవుడు వాటిని కాదన్నాడు, వ్యతిరేకించాడు, ఎదురాడాడు, వాటిని ప్రక్కకు నెట్టేయాలని ప్రయత్నించాడు. అయినను దేవుడు మౌనముగానే యున్నారు.

ప్రగాఢముగాయున్న ఈ మౌనమే నిర్దేవులను, నాస్తికులను, ఆస్తికులను, వేదాంతులను కలవరపెట్టుచున్నది. దేవుడు వారికి బిగ్గరగా జవాబీయువరకు కలవరపడుచుయుంటారు. వారు అద్భుతరీతిగా యున్న ఋజువు కొరకు కేకలువేస్తారు. దానిని పొందలేక మతసంబంధ మూఢ నమ్మకాలతో తమ అనుచరులను మోసగింతురు. వారి క్రియలే మోసముతో కూడిన మర్మములు. వారు అవతార మూర్తులని చెప్పుకొంటారు. మరణమైన తరువాత కూడ తిరిగి దర్శనమిస్తానని చెబుతారు, అయినను దేవుడు మౌనముగానే యున్నారు. దేవుడెందుకు మాట్లాడాలి? ఆయన అధికారముతో మాట్లాడారు. గొప్ప జ్ఞానులమని తలంచుకొనేవారు ఆయన అధికారము నిజంకాదని ఎన్నడు నిరూపించలేదు. దుర్భేద్యమైన ఈ మౌనము వలన విజ్ఞానవంతులైన విజ్ఞానశాస్త్రజ్ఞులు "Matter can not be created nor destroyed" (పదార్ధాన్ని సృజింపలేము, నాశనం చేయలేము) అని ఒప్పుకొన్నారు. "ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి. అంతరిక్షము ఆయన చేతి పనిని ప్రచురపరచుచున్నది''. ఇదంతా దేవుని మాటవలననే కలిగియున్నది (కీర్తన 19:1). Also Read Job 12:7-9

దైవత్వాన్ని నిరూపించుటకొరకు ఆయన శక్తిని పదేపదే ఎందుకు దేవుడు ప్రదర్శించుకోవాలి ? "తన క్రియలలో దేనినిగూర్చియు ఆయన ప్రత్యుత్తరమియ్యడు . దేవుడు నరుల శక్తికి మించినవాడు... దేవుడు ఒక్కమారే పలుకును రెండు మారులు పలుకును. అయితే మనుష్యులు అది కనిపెట్టరు'' (యోబు 33:13-14). దేవుని శక్తి నిరూపింపబడనవసరం లేదు. దేవుని శక్తిని కాదని ఇంతవరకు శాస్త్రజ్ఞులు నిరూపించలేదు. మానవుడు దాన్ని నిరూపించగలిగే వరకు దేవుని మౌనము

ఆయన అనంత జ్ఞానమునకు సూచనయై యున్నది. జ్ఞానులు క్లుప్తముగనే మాట్లాడుదురు. యదార్థమైన విజ్ఞాన శాస్త్రము పదేపదే నిరూపింపబడనక్కరలేదు.

ఏదేని ఒక సిద్ధాంతము పదేపదే వివరించబడుచున్నట్లయితే అది నిరూపించ బడదగిన సత్యము కాదని యర్థము. బైబిలు దోష రహితము కానిదని చెప్పే సిద్ధాంత ములు అట్టివే. నిజమైన విజ్ఞాన శాస్త్రము అట్టి 'జిమ్మిక్కులు' చేయదు. మానవులు దేవుని మాటలు వాస్తవము కాదని నిరూపించలేరు కనుక దేవుడు మౌనియై యుండుట సమంజసమే.

**2. దేవుని మౌనము వలన బైబిలు యదార్థమని ఋజువగుచున్నది :**

"పూర్వకాలమందు నానా సమయ ములలోను నానా విధములుగాను ప్రవక్తల ద్వారా మన పితరులతో మాటలాడిన దేవుడు ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను" (హెబ్రీ 1:1). రూపాంతర పర్వతముపై "ఈయన నా ప్రియకుమారుడు, ఈయన మాటవినుడి" యని దేవుడు మాట్లాడెను (మత్తయి 17:5). తరువాత దేవుని స్వరము నిశ్శబ్దమయ్యింది.

క్రీస్తువారు ఆరోహణుడు కాకముందు దేవుని ఆజ్ఞలు ప్రకటించెను. పరిశుద్ధాత్ముడు వచ్చి వారిని సర్వసత్యములోనికి నడిపించు నని చెప్పెను. అటు తరువాత క్రీస్తు స్వరము నిశ్శబ్ధమాయెను.

వాగ్దానము చేయుబడిన రీతిగా పరిశుద్ధాత్ముడు వచ్చెను. ఆయాత్మ వారికి వాక్ శక్తిననుగ్రహించి దేవుని ఆజ్ఞలను వారికి బయలుపరచెను. పిదప పరిశుద్ధాత్ముడు మౌనము వహించెను.

క్రొత్త నిబంధనలో పరిశుద్ధాత్ముని ద్వారా బయలుపరచబడిన క్రీస్తు ఆజ్ఞలు మనకున్నాయి. దేవుడు మరల కుమారుని ద్వారా గాని, పరిశుద్ధాత్ముని ద్వారా గాని లేకనేరుగా ఆయనే మనకు ఆయన ఆజ్ఞలు బయలుపరచాలని కోరుకోవడం దేవుని జ్ఞానాన్ని శంకించడమే అవుతాది. అట్టి బయల్పాటు ఒకవేళ ఇయ్యబడితే, అంతకు ముందే ఇయ్యబడిన బయల్పాటుపై సంశ యాన్ని అది ఆహ్వానిస్తాది. మరికొందరేమో ప్రభువే వారిని నేరుగా నడిపించుచున్నాడని చెబుతారు. మరికొందరు దేవుడు తన వాక్యాన్ని నేరుగా తమ హృదయంలోనే వుంచి మంచి చెడుగుల విషయమై నడిపించుచున్నాడని చెబుతారు. అట్టి భావాలన్నీ విశ్వాసరహితమైనవే.

దేవుడే నేరుగా నాకు బయలుపరిచారు అనుకోవడం క్రొత్త నిబంధనను నిరాక రించుటేయగును. దేవుడిప్పుడు మౌనియై యున్నాడు. ఎందువలన ? ఆయన ఇప్పటికే మాట్లాడియున్నాడు ! అధికారముతో

ఆయన మాటలాడినందున దానిని పదేపదే వల్లించనక్కర్లేదు. పదేపదే వల్లించుట వలన ఆయన మాటలు మరింత స్పష్టము కాజాలవు. ఇంతకు ముందే ఇయ్యబడినది పరిపూర్ణమైనది గనుక మరల వల్లించుట వలన మానవుని తరుణాలు విస్తరించవు (కొలస్స 2:9; 2 తిమో 3:17). లిఖంపబడిన ఆజ్ఞల నుండి తప్పించుకొనడానికే దేవుడు మాతో నేరుగా మాట్లాడారని కొందరు చెబుతారు.

దుర్భేద్యమైన దేవుని మౌనము మానవుని కలవరపెట్టుచున్నది. ఆయన మౌనము వలన మానవుడు అజాగ్రత్త వరుడును, ఉదాసీనుడైయున్నాడు. కీర్తనకారుడు ఈ పరిస్థితిని ముందుగనే గ్రహించి ఇట్లు వ్రాసాడు. "భక్తి హీనులతో దేవుడు ఇట్లు సెలవిచ్చుచున్నాడు. నా కట్టడలను వివరించుటకు నీకేమి పని ? నా నిబంధన నీ నోట వచించెదవేల ? దిద్దుబాటు నీకు అసహ్యము కదా ? నీవు నా మాటలను వెనుకకు త్రోసివేసెదవు". "ఇట్టి పనులు నీవు చేసినను నేను మౌనియై యుంటిని. అందుకు నేను కేవలము నీ వంటివాడననుకొంటివి. అయితే నీ కన్నుల యెదుట ఈ సంగతులను నేను వరుసగా ఉంచి నిన్ను గద్దించెదను. దేవుని మరచు వారలారా, దీని యోచించుకొనుడి. లేనియెడల నేను మిమ్మును చీల్చివేయుదును. తప్పించువాడెవడును లేకపోవును" (కీర్తన 50:16-22). దేవుడు ఒకప్పుడు మాట్లాడారు. ఇప్పుడు మౌనియైయున్నారు. దేవుడు ముందుగానే హెచ్చరించారు. మానవుడు ఆయన మాటలను వక్రీకరించి, ఇష్టము వచ్చినట్లు ప్రవర్తించినను ఆయన మౌనముగా యుంటానని ముందే చెప్పారు.

'దేవా నాతో మాట్లాడుము' అని మానవులు అడుగుచున్నపుడు ఆయన తన వాగ్దానమును భంగపర్చాలని అడుగుట లేదా? ఒకవేళ ఆయన మాట్లాడితే ఏమి చెప్పునో యని ధ్యానించుట మంచిది కాదా? ఆయన చెప్పినదానికి భిన్నముగా చేస్తే ''మంచి పని చేసావు'' అని ఆయన చెప్పునా? మానవుడు తన చేష్టలను వాక్యపు వెలుగులో పరీక్షించుకుంటే, ఆయన మాట్లాడుకుంటేనే మేలని యోచించడా ?

### 3. దేవుని మౌనము ఆయన అనంత కృపాకనికరములకు నిదర్శనము :

ఆయన కృపాకనికరములు గలవాడు. నిత్యము కోపించువాడు కాదు. సర్వజ్ఞాని. ఆయనకు కనబడని సృష్టము ఏదియులేదు, అయినను ఆయన మౌనియహాయుండి మానవులపై తన దీవెనలను కుమ్మరించుచునేయున్నాడు. "నరుని మార్గము యెహోవా యెరుగును. వాని నడతలన్నిటిని ఆయన గుర్తించును'' (సామె 5:21). భక్తి హీనుల తిరుగుబాటును ఆయన సహిస్తూ

వారికి కలుగవలసిన శిక్షను దినముల తరబడి, సంవత్సరముల తరబడి వాయిదా వేస్తున్నారు. దేవుడు మౌనముగా యుండి మన యెడల దీర్ఘశాంతము వహించి యున్నారు. మానవుల మారుమనస్సు కొరకు కనిపెడుచు ఆయన తన దైవిక కృపను ప్రదర్శించుచున్నారు మన ప్రస్తుత జీవితం శిక్షణ కాలం, సవరించుకొనడానికి ఇయ్య బడిన సమయం. దేవుడు తన చిత్తాన్ని మార్చుకొనుటకు గాక, మానవుడు తన జీవితాన్ని మార్చుకొను నిమిత్తం ఆయన మౌనియైయున్న కాలం యిది. మానవులు తీర్పును గూర్చి ఎందుకు భయపడ్తారు ? వారి శిక్షణ కాలం దానితో అంతమగునని వారెరుగుదురు గాని తీర్పుకు ముందు దేవుని మౌనమును గూర్చి వారు ఎందుకు భయపడరు ? ఏలయనగా "దుష్క్రియకు తగిన శిక్ష శీఘ్రముగా కలుగకపోవుట చూచి మనుష్యులు భయము విడిచి హృదయ పూర్వకముగా దుష్క్రియలు చేయుదురు" (ప్రసంగి 8:11).

దేవుడు ఎంతకాలము వరకు ఈలాగు మౌనముగా యుంటారో మానవులకు గాని, దూతలకు గాని తెలియదు. గాని ఎవరు ఊహించని విధంగా అకస్మాత్తుగా ఆ మౌనము అంతమగును. అప్పుడు దేవుని నోటనుండి వచ్చిన నిబంధనను భంగము చేసిన వారిని గూర్చి, క్రొత్త నిబంధనను కాదనుచు దేవుని వాక్యాన్ని తారుమారు చేసిన వారిని గూర్చి అప్పుడు ఆయన ఏమి చెప్పును ? అట్టివారిని గూర్చి యెహెజ్కేలు ద్వారా ఆయన ఇట్లు చెప్పుచున్నారు. "వారు వ్యర్థమైన దర్శనములు చూచి, అబద్ధపు సోదె చూచి యెహోవా తమ్మును పంపక పోయినను తాము చెప్పిన మాట స్థిరమని నమ్మునట్లు ఇదే యెహోవా వాక్కు అని చెప్పుదురు. నేను సెలవియ్యకపోయినను ఇది యెహోవా వాక్కు అని మీరు చెప్పిన యెడల మీరు కనినది వ్యర్థమైన దర్శనము గదా ? మీరు నమ్మదగని సోదెగాండ్రయితిరి గదా ?... మీరు వ్యర్థమైన మాటలు వలుకుచు నిరర్థకమైన దర్శనములు కనుచున్నారు. గనుక నేను మీకు విరోధిని; ఇదే ప్రభువకు యెహోవా వాక్కు. అట్టి ప్రవక్తలకు నేను పగవాడిని, వారు నా జనుల సభలోనికి రారు. వారు నా జనులను మోసపుచ్చుచున్నారు. (యెహెజ్కేలు 13:6-10).

దేవునియొక్క ఈ మౌనమే ఆయన కృపకు నిదర్శనము. చివరకు ఆయన మాట్లాడినప్పుడు ఆయన భక్తిహీనులను గద్దించును, వారిని చీల్చివేయును. తప్పించు వాడెవడను లేకపోవును. ప్రస్తుతానికి మౌనముగా యుండుటకే దేవుడు ఎంచుకొన్నారు. దానిని ఆయన భంగం చేయాలని మనం ఎందుకు కోరుకోవాలి ? ఆయన గతంలో పలికిన దానిని ప్రజలు లెక్కచేయకపోతే ఇప్పుడాయన నేరుగా

వారితో మాట్లాడితే వింటారనే గ్యారంటీ యేమున్నది ? అగ్ని జ్వాలలలో బాధపడు చున్న ధనికుడు తన సోదరుల యొద్దకు నేరుగా ఒక వర్తమానికుని పంపుమని బ్రతిమాలుకోలేదా ? అతనికీయబడిన జవాబు గుర్తున్నదా ? ''మోషేయు ప్రవక్తలును (చెప్పిన మాటలు) వారు వినని యెడల మృతులలోనుండి ఒకడు లేచినను వారునమ్మరని'' అతనికి చెప్పబడెను (లూకా 16:31).

దేవుడు పలికినదేదో పలికారు. దానిలో మార్పుండదు. పిలాతు "నేను వ్రాసినదేదో వ్రాసితినన్నాడు'' (యోహా 19:22). అలాగే దేవుని లేఖనాల్లో వ్రాయబడిందేదో వ్రాయబడింది. మార్పు వుండదు. దేవుని మాటలలో తరచు మార్పు వుంటే అట్టి మాటలలో విశ్వాసముంచుట ఎట్లు ? "ఆయన యందు ఏ చంచలత్వ మైనను గమనాగమనముల ఏ ఛాయ యైనను లేదు'' (యాకో 1:17). అందువలన ఆయన క్రొత్తగా బయలుపరచవలసిన అవుసరం ఏమీ లేదు. మార్పు జెందని దేవుని మౌనమును బట్టి ఆయన యందు మనం ప్రగాఢమైన విశ్వాసం కలిగియుండగలము.

**4. దేవుని మౌనము మార్పుజెందని ఆయన న్యాయసంబంధమైన నిర్ణయాన్ని ప్రకటించుచున్నది :**

ఇశ్రాయేలీయుల రాజైన సౌలు దేవుని హెచ్చరికలను మన్నించలేదు. దుఃఖంలోను బాధలోను యుండి, దేవుని ప్రవక్తనాశ్రయించి ఇట్లు చెప్పాడు : "నేను బహుశ్రమలో నున్నాను; ఫిలిష్తీయులు నా మీదికి యుద్ధమునకు రాగా దేవుడు నన్ను ఎడబాసి ప్రవక్తల ద్వారానైనను స్వప్నముల ద్వారానైనను నాకేమియు సెలవియ్యక యున్నాడని చెప్పెను'' (1 సమూ 28:15). అందుకు సమూయేలు యెహోవా నిన్ను ఎడబాసి నీకు పగవాడు కాగా నన్ను అడుగుట వలన ప్రయోజనమేమి ? యెహోవా తన మాట తన పక్షముగానే నెరవేర్చుచున్నాడని జావాబిచ్చెను.

హేరోదు రాజు బాప్తిస్మమిచ్చు యోహాను మాటలను శ్రద్ధగా ఆలకించే వాడు. అతడనేక గొప్ప కార్యములను చేసియుండవచ్చును గాని తన హృదయాన్ని మాత్రం దేవునికి సమర్పించుకోలేదు. తన కామాతురతను మారుమనస్సు పొంది చల్లార్చుకొనుటకు బదులు, యోహాను యొక్క తల నరకించడానికి ఒప్పుకొన్నాడు. ఆ పరిశుద్ధుని రక్తము అతని చేతుల మీదను, అతని రక్తాపరాధము అతని అంతరాత్మ లోను ఘోషించుచుండెను. అయితే యేసు యొక్క దర్శనము వలన ఆయపరాధ భారము తగ్గించుకోవాలని చూచాడు. గాని యేసు అతనికి యేమీ జవాబీయక మౌనియై యుండెను. అతని ఆతురతను తీర్చడానికి, అతని అంతరంగిక

భయాన్ని పోగొట్టడానికి, అతని మనసును ఉల్లసింపజేయడానికి గాను యేసు యేమీ పలుకలేదు. "అతడు దౌర్జన్యమునొందెను. బాధింపబడినను అతడు నోరు తెరవలేదు. వధకు తేబడు గొఱ్రెపిల్లయు, బొచ్చు కత్తిరించువాని యెదుట గొఱ్రెయు మౌనముగా నుండునట్లు అతడు నోరు తెరువలేదు'' (యెష 53:7). యేసు వహించిన ఈ గంభీర మౌన ముద్రవలన హేరోదు యొక్క హృదయ ఘోష మరింత ఎక్కువాయెను.

జన సమూహము యెదుట క్రీస్తు మౌనియైయుండెను, యూదుల సమాజ మందిరపు పెద్దల యెదుట ఆయన మౌనియై యుండెను, రోమా గవర్నరు యెదుట ఆయన మౌనియై యుండెను. చేతులు కడిగేసుకొని పిలాతు తన నిరపరాధమును ప్రదర్శించుకొన ప్రయత్నించినను, యేసు యొక్క మౌనమును గూర్చి ఆశ్చర్యపడెను. "ఆయన ఒక మాటకైనను ప్రత్యుత్తరమీయలేదు. గనుక అధిపతి మిక్కిలి ఆశ్చర్యపడెను'' (మత్త 27:13).

భూమి మీద మన శిక్షణ కాలము పూర్తి అయ్యిన తరువాత క్రీస్తు రాగా, అవిశ్వాసి గొప్ప రోదన చేస్తూయుండగా, అబద్ధ బోధకులు ప్రభువా ప్రభువా నీ నామమున అనేక గొప్ప కార్యములు చేయలేదా? యని గొల్లుపెడుచుయున్నపుడు, దేవుడు వారి నుండి ఎన్నడో ఎడబాసెనని గ్రహింతురు. దేవుని యొక్క నిత్యమౌనములో యున్న న్యాయాన్ని వారు గ్రహింతురు. వారి దుఃఖానికి వేదన చేకూర్చబడును. నిత్య న్యాయతీర్పుకు గురియై ఏడ్చుచు పండ్లు కొరుకుచుయుందురు.

దేవుడు మాట్లాడేసారు. అదంతా క్రొత్త నిబంధనలో యున్నది. దానిని సరిచేయవలసిన ఆవశ్యకతయేమీ లేదు. ఆయన అందరి కోరికలు నెరవేర్చడానికి పదేపదే పలుకవలసిన పని లేదు. ఆయన మౌనియై యుండుటవలన లేక మౌనియై యున్న కాలములో మానవుడు ప్రవేశపెట్టిన క్రీడ్ పుస్తకాలు, అబద్ధ సిద్ధాంతములు యదార్థము కాజాలవు. సరిగదా ఆయన వ్రాసి యిచ్చిన దానిలో యేమీ మార్పువుండదు. ఆయన చెప్పిన మాటయే అంత్యదినమందు మనకు తీర్పునిచ్చును !!

-ఎ.డబ్ల్యు. డైకస్



# పరలోక సంబంధ పిలుపు

## The Divine Calling

(హెబ్రీ 3:1) - *J.C. Choate*

**పరిచయం :**

అనేక పిలుపులున్నాయి, వృత్తి, బాధ్యత, ఈ లోకం, మరణం మొదలైనవి

అన్నిటికంటే ముఖ్యమైనది పరిశుద్ధ పిలుపు.

దేవుని పిలుపును మనం అంగీక రించవచ్చు లేదా నిరాకరించవచ్చు.

**ఈ అంశమును గూర్చిన అపోహలు :**

దేవుడు వారిని నేరుగా పిలిచారని కొందరు నమ్మేదురు.

కొందరు కలల ద్వారా పిలిచాడంటారు.

దర్శనము ద్వారా తమని పిలిచాడని కొందరంటారు.

మరికొందరు దేవుని స్వరాన్ని విన్నామంటారు.

**అద్భుత రీతిగా పిలువబడ్డామని కొందరు నమ్మేదురు.**

ఇవన్నీ లేఖ విరుద్ధ భావములే.

**బైబిలు ఇట్లు చెప్పుచున్నది :**

దేవుడు మనలను పిలుచుచున్నారు. రోమా 11:29.

క్రీస్తు మనలను పిలుచుచున్నారు. మత్త 11-28-30.

సువార్త ద్వారా పిలుచుచున్నారు. 2 థెస్స 2:14.

వాక్యము పిలుచుచున్నది. 2 తిమో 3:16-17.

**పరలోక పిలుపు యొక్క లక్షణము**

అది పరిశుద్ధ పిలుపు. 2 తిమో 1:9.

పరసంబంధ పిలుపు హెబ్రీ 3:1.

**ఎందుకు పిలువబడుచున్నాము ?**

దేవునియందు విశ్వాసముంచుటకు హెబ్రీ 11:6.

పాపముల విషయమై మారుమనస్సు నొందుటకు. అపొ.కా. 17:30.

క్రీస్తును ఒప్పుకొనుటకు. మత్త 10:32

బాప్తిస్మము పొంది రక్షింపబడుటకు. మార్కు 16:16; అపొ.కా. 2:38

క్రీస్తు సంఘ సభ్యుడగుటకు. ఎఫెసీ 5:23.

క్రైస్తవునిగా నుండుటకు 1 పేతురు 4:16

దేవుని ఆరాధించుటకు. యోహాను 4:24.

దేవునికి నమ్మకముగా యుండుటకు. ప్రక 2:10.

దేవుని పనులు చేయుటకు. ఫిలిప్పీ 2:12.

**పిలుపు యొక్క ప్రయోజనము**

సమాధానముగాయుండుటకు. 1 కొరి 7:15.

స్వతంత్రులుగా యుండుటకు. గలతీ 5:13.

నిరీక్షణ కలిగియుండుటకు . ఎఫెసీ 4:4.

నిత్యజీవము కొరకు 1 తిమో 6:12

**ముగింపు :**

ప్రభువు పిలుపును వింటే చాలదు - దానికి లోబడాలి.

ప్రభువు చిత్తానికి అనుసరించి జీవించాలి.

ఆయన పిలుపునకు లోబడినవారు అమితంగా జీవించబడుదురు.

**- జె.సి. ఛోట్**

# HEAR THE VOICE OF TRUTH ON RADIO SRILANKA

TELUGU : Sunday, Monday, Wednesday & Thursday,
**2:00 p.m. - 2.15 p.m.**

T.V. : Every Saturday 6:30 a.m. on TV-5 Channel.
Every Monday and Tuesday 6:00 a.m. on Subhavartha Channel

Speakers: **Joshua Gootam & Ricky Gootam.**
P.O. Box. 80, **Kakinada-533 001.**

HINDI : Sunday 6:45 p.m. 7.00 p.m. and Thursday, 6:45 p.m. 7.00 p.m.

Speaker: **Sunny David,**
P.O. Box 3815. New Delhi - 110049.

TAMIL : Monday, Tuesday, Wednesday, Thursday and Friday 5:30 p.m. to 5:45 p.m.

Speaker: **P.R. Swamy.**
P.O. Box 8405, Bangalore - 560084.

MALAYALAM : Friday, 3.45 p.m. - 4.00 p.m.

Speaker: **P.K. Varghese,** P.O. Box 5540, Thrivandrum - 695043 (Kerala).

Please write to these addresses for Bible correspondence courses, Magazines, and other Christian literature in your language.

---

All of these Programmes are sponsored by

**Churches of Christ**

# EVANGELIZE !

Give us a watchword for the hour,
A thrilling word, a word of power;
A battle-cry, a flaming breath,
That calls to conquest or to death;
A word to rouse the church from rest,
To heed the Master's high behest;
The call is given : Ye hosts arise,
Our watchword is EVANGELIZE !
The glad evangel now proclaim
Through all the earth in Jesus' name;
This word is ringing through the skies,
EVANGELIZE ! EVANGELIZE !
To dying men, a fallen race,
Make known the gift of gospel grace;
The world that now in darkness lies,
EVANGELIZE ! EVANGELIZE !